Pubilshed from Ananthapuramu

PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




అనంతపురము ANATHAPURAMU

సంపుటి : 04 | సంచిక : 74 | శనివారం | సెప్టెంబర్ 26, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 04 | Issue No : 74 | Saturday | 26 SEPTEMBER 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakinkada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# శభాష్ వేలాయుధం..!

## వేలాయుధానికి ముఖ్యమంత్రి కూడా రుణ పడాలి...

- కుప్పం లో వైసీపీ ఎమ్మెల్సీల ను పాల్గొనేలా చేసినందుకు..
- కేవలం సమాచార డీడీ మాత్రమే వైసిపి వారిని సీఎం పక్కన చేర్చారు...
- ఇతను సమాచార అధికారినేనా అన్న అనుమానం వస్తోంది..
- సమాచార అధికారికే వార్తలు రాయడం రాదా...
- వాహనాల రిపేరు డబ్బులు దోచుకోవడం బాగా తెలుసా...
- రిపేరు పేరుతో ఉద్యోగుల జేబులు కొట్టడం తెలుసుకానీ..
- ముఖ్యమంత్రి కరరేజ్ చేతకాక పోయే..
- అధికార పార్టీలో వైసీపీ వారిని ఈయనే చేర్చాడా..
- సిగ్గుపడాలి ఇలాంటి అధికారులను చూసి.. ‣ ఇది జర్నలిజం నవ్వుల పాలయ్యదే...
- జిల్లా డీడీ అయి ఉండి ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని అపహాస్యం చేస్తారా...
- అశ్లీల వీడియోలు ఫార్వర్డ్ అయినా చర్యలే లేనప్పుడు.
- సత్యసాయి జిల్లాలో వాహనాన్నీ నాశనం చేయగా...
- ముఖ్యమంత్రి ఒక లెక్కనా ... ‣ ఇలాంటి అధికారులను వెనకేసుకొస్తున్న వారెవరో..
- ఆర్జేడీ ఉన్నాడంటే జీతం ఒకచోట...ఉద్యోగం ఒకచోట..
- జోన్ 4 ఆర్జేడీ ఆయనొక అభినవ అంబేద్కర్...
- వార్తలు రాసినందుకు అక్రెడేషన్ కార్డులు ఆపుతారు...
- ముఖ్యమంత్రి సొంత నియోజక వర్గంలో అవమానాలు చేస్తారు...
- వీరితో ప్రజలకు సమాచారం చేరేది... ‣ నవ్వుకుంటున్నారు ఈ నాటకీయ అధికారులను చూసి... ‣ డైరెక్టర్ కస్టం వృదా చేస్తున్నది వీరే... ‣ ఇకనైనా వీరిపై చర్యలు ఉంటాయా.. ఊహూ అంటారా.. ‣ ముఖ్యమంత్రి గారు మీరే ఆలోచించండి..




(రామమోహన్ రెడ్డి)

నవ్విపోదురుగాక నాకేల సిగ్గు అన్న చందంగా సమాచార శాఖ అధికారుల తీరు ఉందంటే పక్కున నవ్వుతోంది నేటి సమాజం. కేవలం తమ స్వార్ధం కోసం జీతాలు ఒక చోట బాధ్యతలు ఇంకొక చేస్తూ తాము అనుకున్నదే జరుగుతుంది అడిగేవారెవరు అన్న రీతిన ఉన్న ఈ సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ లు, రీజినల్ జాయింట్ డైరెక్టర్ లున్నంత వరకు ఆఖరి ముఖ్యమంత్రి పర్యటన ను కూడా అభాసుపాలు అవ్వడం సహజమే అన్న వాస్తవాలు లేకపోలేదు.







సాక్షాత్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన సొంత నియోజవర్గ పరిధిలో దశాబ్దాల తరబడి కృష్ణా జలాల కోసం కళ్ళల్లో ఒత్తులు వేసుకుని ఎదురు చూస్తున్న తరుణంలో అపర భగీరథ ప్రయత్నం లాగా దాదాపు 800 కిలో మీటర్ల పైగా శ్రీశైలం నీటిని కుప్పం కు తరలించి ఆ ప్రాంతం సుభిక్షం చేసేందుకు వెళ్లి వేలాది మంది రైతుల హర్ష ధ్వానాల మధ్య కృష్ణమ్మకు జలహారతి ఇచ్చి పూజలు చేసిన కార్యక్రమం లో వైసీపీ పార్టీకి చెందిన ఎమ్మెల్సీలు సిపాయి సుబ్రమణ్యం,కృష్ణ రాఘవ జయేంద్ర భరత్, పెద్దిరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి అన్నారు ఇక్కడ బహుశా పర్వతరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి కావచ్చు నేమో ఇలా వారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేసినట్లు చిత్తూరు అధికారిక వాట్సప్ గ్రూపులలో ఈ నెల 22వతేదిన మీడియాకు విడుదల చేయడం జరిగింది.కొన్ని పత్రికలలో అదే వార్త కూడా ప్రచురితం అవ్వడం కూడా జరిగింది.

2 పేజీలో..



## 'రిగ్గింగ్' ఎన్నికలను ప్రతిపక్షలు బహిష్కరించాలి

(సిజెపి) అభిజీత్ దీప్కే

న్యూఢిల్లీ : రిగ్గింగ్ ఎన్నికలను బహిష్కరించాలని కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) అభిజీత్ దీప్కే ప్రతిపక్ష్ాలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రక్రియలో రిగ్గింగ్ జరుగుతోందని భావిస్తే, ప్రతిపక్ష పార్టీలు ఎన్నికలలో పాల్గొనడం మానుకోవాలని అన్నారు. ప్రతిపక్ష్ాల భాగస్వామ్యం అటువంటి ఎన్నికలకు చట్టబద్ధతను కల్పించినట్లే అవుతుందని అన్నారు. ఎన్నికల కమిషన్ వివాదంపై శు క్రవారం ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు.

⏭ వివరాలు 2లో..

## దసరా పరోక్ష ఆర్జిత సేవా టికెట్ల బుకింగ్ ప్రారంభం

‣ ఆన్‌లైన్ వెబ్‌సైట్ : https://tms.ap.gov.in ‣ 'మనమిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్: 9552300009 ‣ 11.10.2026 నుండి 20.10.2026 వరకు నూతన పూజా మండపంలో విశేష సేవల లైవ్ ద్వారా ‣ ఇంటి వద్ద నుంచే వర్చువల్ లింక్ ద్వారా భక్తులు వీక్షించే అవకాశం ‣ పోస్టు ద్వారా ప్రసాదాల బట్వాడా




ప్రజాభూమి ప్రతినిధి,ఇంద్రకీలాద్రి : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై ఆశ్వ యుజ శుద్ధ పాడ్యమి (11.10. 2026) నుండి విజయదశమి (20.10.2026) వరకు అత్యంత వైభవంగా జరగనున్న శ్రీ పరాభవ నామ సంవత్సర దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం ప్రవేశపెట్టిన

- మిగతా 2లో..



## మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

‣ పెమ్మసాని

‣ విజయవాడలో తొలిసారి నేషనల్ సరస్ ప్రదర్శన ‣ ఏర్పాట్లను పరిశీలించిన కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : మహిళా సంఘాల ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ సౌకర్యం కల్పించడమే లక్ష్యమని వ్యాఖ్య మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం, వారి ఆర్థిక సాధికారతను

- మిగతా 2లో..

## దీన్‌దయాళ్ ఆలోచనలే వికసిత్ భారత్‌కు దిక్సూచి

- ప్రధాని మోదీ
- దీన్‌దయాళ్ జయంతి సందర్భంగా మోదీ నివాళి
- వ్యక్తి ప్రగతి సమాజ హితంతో ముడిపడి ఉండాలన్నదే దీన్‌దయాళ్ సిద్ధాంతమని వెల్లడి
- అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలనేదే అంత్యోదయ లక్ష్యమని వ్యాఖ్య



⏭ వివరాలు 2లో..



## అంబటి రాంబాబుకు మళ్లీ ఇడి నోటీసులు

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :ఆంధ్రా పాలిటిక్స్‌ను షేక్ చేస్తున్న మద్యం రవాణా కేసు కు సంబంధించి మాజీ మంత్రి అంబటి రాంబాబు కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (జుణ)మరోసారి నోటీసులు జారీ చేసింది. వివాదాస్పదమైన మద్యం రవాణా, ఆర్థిక లావాదేవీల కేసుకు సంబంధించి అంబటి రాంబాబును విచారించాలని ఇడి నోటీసులిచ్చింది.

2 పేజీలో..

## చింతూరు - మారేడుమిల్లి ఘాట్ రోడ్డుకు కొండచరియల ముప్పు

‣ వర్షం వస్తే చాలు.. రహదారిపైకి మట్టి, బండరాళ్లు.. ‣ ఈ ప్రమాదకరమైన ఘాట్ రహదారిలో భారీ వాహనాలకు అనుమతులు సడలించాలి... ‣ టూరిజం పేరుతో చాలామంది వాగుల్లో మృత్యువాత పడుతున్నారు వారికి అడ్డుకట్ట వెయ్యాలి.. ‣ ఏళ్లుగా పునరావృతమవుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం ఎప్పుడు?







ప్రజాభూమి ప్రతినిధి, రంపచోడవరం: ఏజెన్సీ ప్రాంతంలో అత్యంత కీలకమైన చింతూరు-మారేడుమిల్లి ఘాట్ రహదారికి వర్షాకాలంలో కొండచరియలు విరిగిపడే ముప్పు పొంచి ఉంది. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో పలుచోట్ల కొండ ప్రాంతాల్లో మట్టి, చిన్నపాటి రాళు జారిపడుతుండటంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, ప్రయాణికులు ఆందోళనకు గురవుతున్నారు. ఎప్పుడు ఏ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడతాయో తెలియని పరిస్థితి నెలకొనడంతో వాహనదారులు అప్రమత్తంగా ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

- మిగతా 2లో..

# సంపాదకీయం

## పౌర హక్కులకు పట్టం

అరెస్టు అంటే కేవలం ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం కాదు. రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛపై రాజ్యం విధించే అత్యంత తీవ్రమైన పరిమితి. అందుకే, అరెస్టుకు గల కారణాలను సంబంధిత వ్యక్తికి తప్పనిసరిగా తెలియచేయాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగందే! దానికి భిన్నంగా వ్యవహరించడం రాజ్యాంగ ఉల్లంఘనే! అయినప్పటికీ దీనిని పదేపదే ఉల్లంఘించడం, న్యాయస్థానాల చేత మొట్టికాయలు తినడం ప్రభుత్వాలకు అలవాటుగా మారింది. తాజాగా, అరెస్టుకు గల కారణాలను వెంటనే, లిఖితపూర్వకంగా, అరెస్టయిన వ్యక్తికి అర్థమయ్యే భాషలో తెలియజేయడం తప్పనిసరి అంటూ సుప్రీంకోర్టు మరోసారి చెప్పాల్సిరావడం కూడా విచ్చలవిడిగా కొనసాగుతున్న ఈ ఉల్లంఘనల ఫలితమే! తీవ్రమైన నేరారోపణలు ఉన్నాయన్న కారణంతో ఈ రాజ్యాంగ రక్షణలను పక్కన పెట్టలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 22(1)ను ఉల్లంఘించి చేసిన అరెస్టు చట్టబద్ధమైనది కాదని, అలాంటి నిర్బంధం నుంచి విడుదలను బెయిల్‌గా పరిగణించరాదని కూడా తేల్చిచెప్పింది. అక్రమ అరెస్టుకు బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన చర్యలు, ఆ వ్యక్తినే తిరిగి అరెస్టు చేయాలంటే ఉన్నతాధికారి అనుమతి, మేజిస్ట్రేట్ స్వతంత్ర పరిశీలన వంటి చర్యలను తప్పనిసరిగా పాటించాలని నిర్దేశించింది. ఈ తరహా తీర్పు ఇవ్వడం ఇదే మొదటిసారి కాదు. అరెస్టు సమయంలో కారణాలు తెలియజేయడం, వ్యక్తిగత స్వేచ్ఛను కాపాడడం, అక్రమ అరెస్టును రద్దు చేయడం వంటి అంశాలపై గత మూడు దశాబ్దాలుగా సుప్రీంకోర్టు అనేక సార్లు ఇదే విషయాన్ని చెప్పింది. పదేపదే మార్గదర్శకాలు ఇచ్చింది. 1994లో జోగిందర్ కుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ యు.పి లో ప్రతి సందర్భంలోనూ అరెస్టు చేయడం అవసరం కాదని, అరెస్టుకు చట్టపరమైన ఆధారంతో పాటు దాని అవసరాన్ని కూడా పోలీసులు పరిగణించాల్సి ఉంటుందని చెప్పింది.

వ్యక్తిగత స్వేచ్ఛపై పోలీసు అధికారాన్ని నియంత్రించే కీలక తీర్పుగా దీనిని భావిస్తారు. 2024లో ప్రబీర్ పుర్కాయస్థ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఢిల్లీ కేసులో ఉపా వంటి ప్రత్యేక నిబంధనలు ఉన్న చట్టం అమలులోనూ రాజ్యాంగ రక్షణను విస్మరించలేమని పేర్కొంది. 2025 నవంబర్‌లో మిహిర్ రాజేష్ షా వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర కేసులో గతంలో ఇచ్చిన తీర్పులను మరింత విస్తరించి, అరెస్టు కారణాలను వ్యక్తికి అర్థమయ్యే భాషలో లిఖితపూర్వకంగా అందచేయాలని పేర్కొంది. పౌరహక్కులు, వ్యక్తి స్వేచ్ఛ విషయంలో గత తీర్పుల కొనసాగింపుగానే తాజా తీర్పు వెలువడటంతో పాటు, మరో అడుగు ముందుకేసి ఆర్టికల్ 22(1) ఉల్లంఘన కారణంగా విడుదలైన వ్యక్తిని మళ్లీ అరెస్టు చేయాలంటే ఉన్నతాధికారుల పరిశీలనతో పాటు మేజిస్ట్రేట్ అనుమతి పొందాలని నిర్దేశించడం దేశంలో కొంత కాలంగా చోటుచేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో స్వాగతించాల్సిన విషయం! చట్టాల్ని చుట్టాలుగా చేసుకుని, దర్యాప్తు సంస్థలను ఇష్టం వచ్చినట్లుగా దుర్వినియోగం చేస్తున్న ప్రభుత్వాలకు తాజా తీర్పు ఒక చెంప పెట్టు లాంటిది. ఈ తీర్పు ప్రకారం నిర్దేశించిన విధానాన్ని ఉల్లంఘించిన అధికారి తప్పనిసరిగా శాఖాపరమైన విచారణను ఎదుర్కోవాలి. ఆ కేసు దర్యాప్తును మరో అధికారికి అప్పగించాలి. రాజ్యాంగ విరుద్ధమైన అరెస్టు కారణంగా విడుదలైన వ్యక్తి విడుదలను బెయిల్‌గా పరిగణించరాదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఎందుకంటే ఆ వ్యక్తిని నిర్బంధించడమే చట్టవిరుద్ధమైన చర్య! ఈ తేడా ఎంతో ప్రధానమైనది. ఆర్టికల్ 22ను ఉల్లంఘించిన సందర్భాల్లో "తగిన తప్పనిసరి పరిహారం" అందించాలనంటూ హైకోర్టులకు అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశానికి కూడా ఎంతో ప్రాధాన్యత ఉంది. ఎందుకంటే ఒక చర్య చట్టవిరుద్ధమని నిర్ధారించడంతోనే బాధితుడికి న్యాయం జరగదు. తనకు జరిగిన అన్యాయానికి పరిహారం పొందే హక్కు కూడా అతనికి ఉంది!

నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రశ్నించే గొంతులను లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులు, అరెస్టులు పెరుగుతున్న సంగతి తెలిసిందే. మన రాష్ట్రంలోనూ ప్రజా ఉద్యమాలపై, వామపక్ష పార్టీల నేతలపై పెద్ద ఎత్తున నిర్బంధ కాండ అమలవుతోంది. ముందస్తు అరెస్టులు, గృహ నిర్బంధాలు, ఆందోళనల్లో పాల్గొననీయకుండా అడ్డుకోవడం వంటి సంఘటనలు తరచూ జరుగుతున్నాయి. రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుని, అక్రమ కేసులు బనాయించడం సర్వసాధారణ విషయంగా మారింది. పోలీసు యంత్రాంగం బరితెగిస్తున్న తీరుకు విజయవాడలో జరిగిన గాదె సాయికృష్ణ కేసు ఉదంతం ఒక పెద్ద ఉదాహరణ. దేశంలో ఏటా లక్షలాది అరెస్టులు జరుగుతున్నప్పటికీ, అరెస్టు చేసిన వ్యక్తుల్లో ఎంతమందికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 22(1) ప్రకారం కారణాలు సక్రమంగా తెలియచేస్తున్నారన్న దానిపై అధికారిక గణాంకాలు లేవు. మానవ హక్కుల సంఘాల నివేదికలు, పౌరహక్కుల సంస్థల అధ్యయనాలు ఈ తరహా సంఘటనలను వెలుగులోకి తెస్తున్నాయి. తాజా తీర్పు తరువాతైనా ప్రభుత్వ యంత్రాంగపు తీరు మారుతుందని ఆశిద్దాం!

## 'రిగ్గింగ్' ఎన్నికలను ప్రతిపక్షాలు బహిష్కరించాలి

"అవును, ఎన్నికలలో రిగ్గింగ్ జరుగుతోంది. కానీ మీరు రిగ్గింగ్ జరిగిన ఎన్నికలలో పాల్గొనడం కొనసాగించినప్పుడు, మీరు ఈ ఎన్నికలకు చట్టబద్ధతను కల్పించి, అవి స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరుగుతున్నాయనే భ్రమను కొనసాగించడంలో సహాయపడతారు," అని ప్రతిపక్షాలకు సూచించారు. రాజకీయంగా కనుమరుగవుతామనే భయంతోనే పార్టీలు పోటీ చేస్తున్నాయని, రిగ్గింగ్ అంశాన్ని కేవలం ఎంపిక చేసిన సందర్భాలలో మాత్రమే లేవనెత్తుతున్నాయని దీప్కే మండిపడ్డారు. ఫిక్స్ క్రికెట్ మ్యాచ్‌తో పోలుస్తూ, పార్టీలను పోటీలో ఉంచి, దానికి చట్టబద్ధత కల్పించడానికి కొన్ని విజయాలను ప్రతిపక్షాలకు ఇస్తారని అన్నారు. ప్రతిపక్షాలు ఒక దృఢమైన వైఖరిని తీసుకోవాలని, రిగ్గింగ్ జరిగిన ఎన్నికలలో పోటీ చేయకుండా ఎన్నికలను బహిష్కరించాలని అన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) జ్ఞానేష్ కుమార్ 48 గంటల్లోగా రాజీనామా చేయాలని (సిజెపి) డిమాండ్ చేసింది. లేకపోతే దేశవ్యాప్తంగా ఆందోళన చేపడతామని, ఢిల్లీలో 'జంతర్‌మంతర్-2.0' పేరుతో నిరవధిక నిరసనకు దిగుతామని హెచ్చరించింది.

## అంబటి రాంబాబు కు మళ్లీ ఇడి నోటీసులు

**వాస్తవానికి ఆయన ఇడి విచారణకు హాజరుకావాల్సి ఉండగా, తనకు మరో తేదీని కేటాయించాలని అంబటి రాంబాబు అధికారులను కోరారు. ఆయన అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న ఇడి అధికారులు, ఈ నెల 28న విచారణకు విధిగా హాజరుకావాలని స్పష్టం చేస్తూ మరోసారి నోటీసులు జారీ చేశారు.**

## దీన్‌దయాళ్ ఆలోచనలే
# వికసిత్ భారత్‌కు దిక్సూచి

**న్యూఢిల్లీ :** స్వదేశీ భావజాలంతో దేశాభివృద్ధికి ప్రత్యేక దృక్పథాన్ని అందించిన మహనీయుడు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అని ప్రధాని మోదీ కొనియాడారు. ఆయన ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయ స్ఫూర్తే బీజేపీకి, తమ ప్రభుత్వాల నిర్ణయాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. వ్యక్తి ప్రగతి సమాజం నుంచి వేరుగా కాకుండా, సమాజ హితంతో ముడిపడి ఉండాలన్నదే దీన్‌దయాళ్ సిద్ధాంత సారమని చెప్పారు. ప్రకృతిని దెబ్బతీయకుండా సమాజం పురోగమించేలా అభివృద్ధి నమూనా ఉండాలని ఆయన ఆలోచనలు చెబుతాయని వివరించారు. దీన్ దయాళ్ జయంతి సందర్భంగా ఢిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.అభివృద్ధి ఫలాలు సమాజంలోని చివరి వ్యక్తి వరకు చేరడమే అంత్యోదయ లక్ష్యమని మోదీ గుర్తుచేశారు. ఏకాత్మ మానవతావాదాన్ని వివరిస్తూ, వ్యక్తి ఎదుగుదలతో పాటు సమాజం, ప్రకృతి, దేశం మధ్య సమతుల్యత ఉండాలని దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించారని ప్రధాని పేర్కొన్నారు. కేవలం ఆర్థిక వృద్ధే అభివృద్ధి కాదని, అందులో సామాజిక సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ కూడా భాగస్వామ్యం కావాలని ఆయన భావించినట్లు తెలిపారు. పేదల సంక్షేమం, సమాజంలోని అట్టడుగు వర్గాల సాధికారత, పర్యావరణ సమతుల్యతకు ప్రాధాన్యమిస్తూ తమ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని మోదీ వివరించారు. ఈ ఆలోచనల స్ఫూర్తితోనే సమగ్ర, అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యంగా 'వికసిత్ భారత్' నిర్మాణాన్ని ముందుకు తీసుకెళు న్నామని అన్నారు.

# శభాష్ వేలాయుధం...!

అయితే నర్మ గర్భంగా ఓ సత్యం దాగి ఉన్నట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి.అవేమిటంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హంద్రీనీవ జలాలకు పూజలు చేసిన విషయం వాస్తవమే.కానీ ఆయన ఆ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు.

కానీ అత్యుత్సాహంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడినట్లు వార్తలు ఇచ్చి అందులో వైసీపీ ఎమ్మెల్సీలు పాల్గొన్నారని ఇవ్వడం వెనుక ఆ వార్త గత ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అదే హంద్రీ నీవా జలాలకు పూజలు చేసిన సందర్భంగా అప్పట్లో మీడియాకు విడుదల చేసిన సమాచారమే ప్రస్తుతం చిత్తూరు జిల్లా సమాచార శాఖ అధికారి,గతంలో సత్యసాయి జిల్లాలో వాహనాల రిపేరుతో ప్రభుత్వ సొమ్మును కాజేసి,వాహనం రిపేరు పేరుతో కింది స్థాయి ఉద్యోగుల నుంచి అక్రమంగా డబ్బులు గుంజుకుని అటు వాహనం రిపేరు చేయకుండా షెడ్డు పాలు చేసి,ఇటు తీసుకుం డబ్బులు ఇవ్వకుండా ఉన్న తీరు అధికారుల విచారణ జరిపితే బట్టబయలు అయి ఆ అధికారి అవినీతి ఒక పుస్తకం అంతా ఉన్నా ఆ అవినీతి పై గత ఐదు సంవత్సరాలుగా అనేక మార్లు పిర్యాదులు ఇచ్చినా, కోర్టులలో కేసులు వేసినా ఆ జోన్ అధికారుల అండదండలతో విర్రవీగుతున్న వేలాయుధం. చివరికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యక్రమాన్ని కూడా నవ్వుల పాలు చేసేంత పని చేశాడంటే ఆ అధికారిని కనీస విచారణ కూడా చేయకుండా ఉన్నారంటే ఈ సమాచార శాఖ అధికారుల తీరును ఏమని ప్రశ్నించాలి,ఇలాంటి వ్యవస్థలతో ప్రజలకు ఏ విధమైన సంక్షేమ పథకాలు వివరిస్తారో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఓ సారి ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతయినా ఉందని పత్రికా లోకం కోరుకుంటుంది.

ఇక పోతే ఇలాంటి అవినీతి,అశ్రద్ధ , అలక్ష్యం అధికారుల తీరు ఉండడానికి ప్రధానంగా కొన్ని కారణాలు లేకపోలేదు.ఏమిటయ్యా అంటే వేలాయుధం సత్యసాయి జిల్లాలో చేసిన అవినీతి బాగోతం,రోడ్డుపై తిరుగుతున్న సమాచార శాఖ వాహనాన్ని కేవలం తన అవినీతి సంపాదన కోసం నిధులున్నా షెడ్డు పాలు చేసిన విషయం, అక్రిడేషన్ లో అవకవతలు,కింది స్థాయి ఉద్యోగుల నుండి దండుకున్న డబ్బులు ఇలాంటి విషయాలు జోన్ 4 ఆర్జేడీకి బాగా తెలుసు.అయినా ఒక్క మెమో కానీ విచారణ నివేదిక కానీ ఉన్నతాధికారులు దృష్టికి తీసుక వెళ్లలేదు.గతంలో డైరెక్టర్ గా ఉన్న హిమాన్స్ శుక్లా కు అనేక మంది అనేక రకాల పిర్యాదులు ఇచ్చినా నాడు అవినీతి అధికారులు తన కులపొల్లు అయితే చాలు ఏ అవినీతి చేసినా పర్వలేదన్న అడిషనల్ డైరెక్టర్ ఇంచార్జి మేడం స్వర్ణలత పరిపాలనలో తన సామాజిక వర్గాన్ని వెనుకేసుకుని ఈ అవినీతి అధికారిని కాపాడడం జరిగింది. డైరెక్టర్ హిమాన్స్ శుక్లా బదిలీ అయ్యారు కే ఎస్ విశ్వనాథన్ బాధ్యతలు చేపట్టాక మేడం స్వర్ణలత ఆ పిర్యాదును బుట్టదాఖలు చేశారు.ఇక జేడి అర్జేడీలు చూస్తే కేవలం వారి స్వార్థం,వారి అభ్యున్నతి,వారి వారి స్వలాభం తప్ప వారి జోన్ ల పరిధిలో ఏమి జరిగినా వారికేమి పట్టనట్లు ఉంటున్నారనేది జగమెరిగిన సత్యం.

: ఇక కొత్తగా జోన్4 ఆర్జేడీ గా బాధ్యతలు చేపట్టిన వారు ఆయనొక అభినవ అంబేద్కర్ లాంటివారు.ఆయన కు ఆయన సొంత ఊరులో ఉద్యోగం కావాలి.ఆయనకు పై అధికారులు అంటే యెనలేని గౌరవం.ఎవరయ్యా అంటే మేడం స్వర్ణలత.ఆమె చేసిన పనులు మాత్రం ఈయనకు వద్దు.వాస్తవాలు వెలుగులోకి తీసుక వస్తె ఆయన అధికారం ఉందని ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం లేక పోయినా నిజాయితీ గా పత్రికలు ప్రచురిస్తున్న రెగ్యులర్ గా తీస్తున్న ఎవడో ఒక పనికిమాలిన జర్నలిస్ట్ ముసుగులో ఉన్న యర్నలిస్ట్ ను పెద్దగా చేసిన. ఈ పత్రికా ప్రపంచానికి చీడ పురుగు లాంటి వృద్దనారీశ్వరుడు లాంటి బ్రోకర్ల తో చేతులు కలిపి అక్రిడేషన్ కార్డులు ఆపి పైశాచిక ఆనందం పొందడం ఆయన వంతయింది.మరి ఈ అభినవ అంబేద్కర్ నిజాలు రాస్తే అంత నొప్పి ఉంటే. కళ్ళ ముందే ఇన్ని అవినీతి పనులు,ఆఖరికి ముఖ్యమంత్రి పర్యటనను కూడా ఇలా సమాచారం ఇచ్చిన అధికారిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో వారి విజ్ఞతకే వదిలేయాలా అన్న విషయం వారే తెలుసుకోవాలని పత్రికా లోకం ఆలోచన చేస్తుంది.

ఒక చిన్న వార్త కు ఇంతలా చేయాలా అనే ఆరోపణలు చేయచ్చు ఆపై కక్ష్య సాధింపు చర్యలు తీసుకోవచ్చు ఈ అధికారులు. ఏల అంటే ప్రస్తుత డైరెక్టర్ చాలా నిక్కచ్చిగా ముక్కుసూటిగా అవినీతి అంటే సహించక పోగా ఏ చిన్న లోపం ఉన్నా మొహం మీదే అడిగి ఆ సమస్య పరిష్కరించి తీరతా అన్న ధోరణి కలిగిన గొప్ప యువ ఐఏఎస్.అయితే డైరెక్టర్ కార్యాలయం లో ఉన్న కొంతమంది అధికారులు వారి అవినీతి బాగోతం బట్టబయలు చేస్తారని అనుకుని ఒకడుగు ముందుకు వేసి డైరెక్టర్ ను నేరుగా కలిసి వాస్తవాలు తెలియజేయక ముందే సదరు పత్రిక కావచ్చు, సదరు జర్నలిస్టు పై కావచ్చు పలానా వ్యక్తి పలానా పార్టీ , పలానా విధంగా అని నానా విధాలుగా చెప్పే ప్రయత్నం చేయడంలో దిట్ట లు ఉన్నారు.అయితే నేరుగా డైరెక్టర్ ను కలిసి సమస్య ను వివరిస్తే ఆయన వాస్తవ అవాస్తవాలపై విచారణ చేయాలని ఆదేశించినా కూడా ఆయన ఆదేశాలను కూడా పక్కదోవ పట్టిస్తున్న తీరు లేకపోలేదు.అందుకు బోలెడు ఉదాహరణలు , సాక్ష్యాలు కూడా ఉన్నాయి.అయినా వీరందరిని చదివిన డైరెక్టర్ ఒక్కొక్కటిగా చర్యలు చెప్పటి ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తుండడం సంతోషించ దగ్గ విషయంగా చెప్పుకొస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హంద్రీనీవ జలాలకు పూజలు చేసిన కార్యక్రమం లో వైసీపీ నేతలు కూడా ఉన్నారనే అసత్యపు కథనాన్ని వెలువరించడం లో అలసత్వం వహించిన జోన్ 4 అధికారుల పై ,అసలు ఆ కథనం ఎలా వచ్చిందో పూర్తిగా విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పత్రికా లోకం , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అభిమానించే,ఆయనపై ప్రేమాభిమానాలు కలిగిన జర్నలిస్టులు కోరుకుంటున్నారు.

# దసరా పరోక్ష ఆర్జిత సేవా టికెట్ల బుకింగ్ ప్రారంభం.

ప్రత్యేక పరోక్ష (వర్చువల్)
ఆర్జిత సేవా టికెట్లను శుక్రవారం మధ్యాహ్నం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ ), ఈవో వికె శీనా నాయక్, స్థానాచార్య విడుదల చేశారు. దేవస్థానం పూజా మండపంలో శాస్త్రోక్తంగా నిర్వహించే ప్రత్యేక ఖడ్గమాలార్చన, ప్రత్యేక కుంకుమార్చన, ప్రత్యేక చండీయాగం, ప్రత్యేక శ్రీచక్రనవావరణార్చన సేవలను భక్తులు ఇంటి వద్ద నుంచే పరోక్షంగా వీక్షించవచ్చు. భక్తుల పేర్లు, గోత్రాలు అమ్మవారి ముందు చదివి పూజ జరిగేదాన్ని భక్తులు లైవ్ ద్వారా వీక్షించి పూజలో పాల్గొనవచ్చు.
ఈ సేవా టికెట్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దేవాదాయ శాఖ అధికారిక పోర్టల్ https://tms.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా గానీ, లేదా ప్రభుత్వ 'మనమిత్ర' అధికారిక వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ 9552300009 ద్వారా గానీ అత్యంత సులభంగా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చని ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె. శీనానాయక్ తెలిపారు.

**పరోక్ష సేవల రుసుము వివరాలు :**

- **ఒక రోజు పూజా టికెట్ రుసుము:** రూ. 1,500/- కాగా అదే పూజ
- 10 రోజుల పాటు కంటిన్యూగా చేయించుకునే ప్యాకేజీ రుసుము: రూ. 11,116/- (నవరాత్రుల మొత్తం 10 రోజులకు సంబంధిత సేవకు)
- **భక్తులకు పంపే ప్రసాదములు:** ఉత్సవాల అనంతరం భక్తుల చిరునామాకు అమ్మవారి శేష వస్త్రము, రవిక ముక్క, శ్రీచక్ర పీఠం, ల్యామినేషన్ ఫోటో (5ఇ7), కుంకుమభరిణె మరియు రక్షా కంకణములు పోస్టు ద్వారా పంపబడతాయి.

**పరోక్ష సేవ బుకింగ్ చేసుకునే భక్తులకు ముఖ్య సూచనలు:**

- పరోక్ష సేవా టికెట్లు కొనుగోలు చేసిన భక్తులకు దేవస్థానంలో ప్రత్యక్షంగా పూజలో పాల్గొనుటకు గానీ, శ్రీ అమ్మవారి దర్శనానికి గానీ ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఉండదు.
- పూర్తి వివరాల నమోదు: టికెట్ బుక్ చేసుకునే సమయంలో భక్తులు తమ గోత్రనామాలను స్పష్టంగా నమోదు చేయాలి. అలాగే ప్రసాదం పోస్టు ద్వారా చేరడానికి వీలుగా ఇంటి నెంబరు, వీధి, గ్రామం/పట్టణం, మండలం, జిల్లా, పిన్ కోడ్ మరియు మొబైల్ నెంబర్‌తో కూడిన పూర్తి చిరునామాను విధిగా సమర్పించాలి.
- ఆన్‌లైన్ వెబ్ లింక్ (**Virtual Seva**): సేవా టికెట్ పొందిన భక్తులు దేవస్థానం వారు అందించే ఆన్‌లైన్ వెబ్ లింక్ (గాఅశ్రీఱఅవ ఔవపఎ గాఱఅఅ) ద్వారా లైవ్‌లో పూజా క్రతువును వీక్షిస్తూ తమ గృహాల నుండే సంకల్పంలో పాల్గొనవచ్చు.

విదేశాల్లో ఉండేవారు, దూరప్రాంతాల భక్తులు, నేరుగా రాలేనివారు, ఈ సదుపాయాన్ని వినియోగించుకుని **https://tms.ap.gov.in** వెబ్‌సైట్ లేదా 9552300009 మనమిత్ర వాట్సాప్ నెంబర్ ద్వారా పరోక్ష సేవా టికెట్లను బుక్ చేసుకోవాలని దేవస్థానం చైర్మన్, ఈవో విజ్ఞప్తి చేసారు. ఈ పరోక్ష పూజా టిక్కెట్ల విడుదల కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, వైదిక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

పెంపొందించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. విజయవాడలో తొలిసారిగా నిర్వహిస్తున్న 'నేషనల్ సరస్ ప్రదర్శన' ఏర్పాట్లను రాష్ట్ర ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఉన్నతాధికారులతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన మార్కెట్ సౌకర్యాన్ని కల్పించడమే ధ్యేయంగా నేషనల్ సరస్ మేళాను ఢిల్లీ నుంచి విజయవాడకు తీసుకువచ్చామని తెలిపారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే మహిళా పారిశ్రామికవేత్తల కోసం 350కి పైగా స్టాళ్లను సిద్ధం చేస్తున్నామని, ఇందులో ఒక్క ఆంధ్రప్రదేశ్ నుంచే సుమారు



250 స్టాళ్లు ఉండబోతున్నాయని చెప్పారు. ఇతర రాష్ట్రాల విజయగాథలు, అనుభవాలను పంచుకునేలా ఈ మేళాను ఒక ప్రత్యేక 'లెర్నింగ్ సెంటర్'గా మలుస్తున్నామని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు తయారు చేసే నాణ్యమైన ఉత్పత్తులకు గుర్తింపు కల్పించేందుకు 'స్వయం ఏపీ' అనే ప్రతిష్ఠాత్మక బ్రాండ్‌ను ప్రతిపాదించినట్లు వెల్లడించారు. దీని ద్వారా బ్రాండింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్ అంశాల్లో మహిళలకు అవసరమైన పూర్తి సహకారాన్ని అందిస్తామన్నారు. దసరా ఉత్సవాల వేళ విజయవాడకు ఈ ఈవెంట్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని, సందర్శకుల సౌకర్యాలు, భద్రత మరియు పార్కింగ్ ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులతో విస్తృత సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు.

# చింతూరు-మారేడుమిల్లి ఘాట్ రోడ్డుకు కొండచరియల ముప్పు





చింతూరు--మారేడుమిల్లి మార్గం ఏజెన్సీ ప్రాంతానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన రహదారి. మారుమూల గ్రామాల ప్రజలు మండల, డివిజన్ కేంద్రాలకు వెళ్లేందుకు, విద్యార్థులు విద్యాసంస్థలకు చేరుకునేందుకు, అత్యవసర వైద్య సేవల కోసం ఆసుపత్రులకు వెళ్లేందుకు ఈ రహదారిపైనే ఆధారపడుతున్నారు. నిత్యం ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలు, సరుకు రవాణా వాహనాలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటాయి. ఇలాంటి కీలక రహదారిపై కొండచరియలు విరిగిపడటం ప్రయాణికుల భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

ఈ ఘాట్ రోడ్ లో భారీ వాహనాలకు అనుమతులు ఇవ్వటంతో భారీ వాహనాలు కొట్టుకుపోయిన రోడ్లు మధ్యలో ఇరుక్కుపోయి రహదారికి అడ్డంగా నిలిచిపోవడంతో రోజుల తరబడి వాహనాలను ఆగిపోవడం అలాగే ప్రైవేటు ట్రావెల్స్ వాహనాలకు ఈ ఘాట్ రోడ్డు పై అవగాహన లేకపోవడంతో తరచూ ప్రమాదాలకు గురవడం అనేకమంది మృత్యు కోరలోకి వెళ్లిపోవడం జరుగుతుంది పెద్ద వాహనాలకు అనుమతి ఇవ్వకుండా అలాగే కొత్తగా వస్తున్న టూరిజం బస్సులకు అవగాహన కల్పించడం అలాగే ఈ ప్రాంతం తరచూ సినిమా ప్రభావం ఎక్కువ ఉండటంతో ఈ ప్రాంతంలో టూరిజం ఎక్కువగా పెరిగింది దానిపై దృష్టి పెట్టి టూరిజం వారికి అవగాహన కల్పించడం వారి వాహనాలను సరైన సమయంలో తనిఖీలు నిర్వహించి వారి వాహనాలు సరైన సమయంలో ప్రయాణించే విధంగా చూడాలని ఈ వర్షాకాలంలో ఎక్కడ వాగులో నీరు ఉంటే అక్కడ టూరిజం పేరుతో వాగుల్లో దిగుతూ చాలామంది కొట్టుకుపోయిన సందర్భాలు చాలా ఉన్నాయి కావున దీనిపై కూడా అధికారులు దృష్టి సారించాలని

**వర్షం పడితే ఎందుకు కొండచరియలు జారుతున్నాయి?**

ఘాట్ ప్రాంతాల్లో కొండల వాలు ఎక్కువగా ఉండటం, భారీ వర్షాల సమయంలో మట్టి పొరల్లోకి నీరు చొచ్చుకుపోవడం వల్ల నేల బలహీనపడుతుంది. కొండలపై నుంచి వచ్చే వర్షపు నీరు సరైన మార్గంలో వెళ్లకుండా కొన్ని ప్రాంతాల్లో మట్టి పొరలను కోతకు గురిచేస్తుంది. దీంతో రాళ్లు, మట్టి పొరలు తమ స్థిరత్వాన్ని కోల్పోయి కిందికి జారిపడే అవకాశం పెరుగుతుంది. కొన్ని ప్రాంతాల్లో రహదారి నిర్మాణ సమయంలో కొండలను కోయడం, సహజ నీటి ప్రవాహ మార్గాల్లో మార్పులు రావడం కూడా భూభాగ స్థిరత్వంపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అయితే ప్రతి ప్రాంతానికి కారణాలు ఒకేలా ఉండవు. అందువల్ల ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి భూగర్భ, భౌగోళిక నిపుణులతో శాస్త్రీయంగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

**ప్రతి ఏడాది ఇదే సమస్య.. పరిష్కారం మాత్రం ఎక్కడ?**

వర్షాకాలం ప్రారంభమైతే చాలు ఘాట్ రోడ్లపై కొండచరియలు విరిగిపడటం, రహదారిపై మట్టి పేరుకుపోవడం, బండరాళ్లు పడటం వంటి ఘటనలు పునరావృతమవుతున్నాయి. రహదారిపైకి వచ్చిన మట్టిని, రాళ్లను తొలగించి రాకపోకలను పునరుద్ధరించడం తక్షణ చర్యగా అవసరమే. కానీ ప్రతిసారీ ఇదే విధంగా తాత్కాలిక చర్యలతో సమస్యను పరిష్కరించడం కాకుండా ప్రమాదానికి శాశ్వత పరిష్కారం చూపించాల్సిన అవసరం ఉందని ప్రజలు అంటున్నారు.

ఏ ప్రాంతాల్లో తరచూ కొండచరియలు విరిగిపడుతున్నాయో గుర్తించి వాటిని ప్రమాదకర ప్రాంతాలుగా మ్యాపింగ్ చేయడం, కొండల స్థిరత్వంపై సాంకేతిక అధ్యయనం నిర్వహించడం, అవసరమైన చోట్ల రిటైనింగ్ వాల్స్, రాక్‌ఫాల్ ప్రొటెక్షన్ నెట్‌లు, రాక్‌ఫాల్ బారియర్లు ఏర్పాటు చేయడం, వర్షపు నీరు కొండలను కోతకు గురిచేయకుండా తగిన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడం వంటి చర్యలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

**ప్రయాణికుల భద్రతకు ప్రత్యేక చర్యలు అవసరం**

కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు రాత్రివేళల్లో తగిన భద్రతా చర్యలు చేపట్టాలి. భారీ వర్షాలు కురిసే సమయంలో ప్రమాదకర ప్రాంతాలను అధికారులు నిరంతరం పర్యవేక్షించాల్సిన అవసరం ఉంది. అత్యవసర పరిస్థితుల్లో రహదారిని వెంటనే క్లియర్ చేసేందుకు ప్రత్యేక సిబ్బంది, యంత్రాలను అందుబాటులో ఉంచితే రాకపోకలకు అంతరాయం తగ్గే అవకాశం ఉంటుంది.

ముఖ్యంగా భారీ వర్షాలు, తుఫానుల సమయంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉన్నందున వాహనదారులు కూడా అప్రమత్తంగా ఉండాలి. కొండచరియలు విరిగిపడుతున్న సమయంలో ఆ ప్రాంతంలో వాహనాలను ఆపకుండా, అవసరం లేని ప్రయాణాలను తగ్గించడం, అధికారుల సూచనలను పాటించడం ఎంతో ముఖ్యం.

**ఘాట్ రోడ్డు అభివృద్ధిపై సమగ్ర ప్రణాళిక అవసరం**

చింతూరు--మారేడుమిల్లి మార్గాన్ని కేవలం రహదారిగా కాకుండా ఏజెన్సీ ప్రాంత ప్రజలకు కీలక జీవనాడిగా పరిగణించి సమగ్ర భద్రతా ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉంది. రహదారి అభివృద్ధి పనులతో పాటు కొండల సంరక్షణ, వర్షపు నీటి నిర్వహణ, ప్రమాదకర ప్రాంతాల పర్యవేక్షణకు సమగ్ర ప్రణాళిక రూపొందిస్తే భవిష్యత్‌లో ప్రమాదాలను తగ్గించవచ్చని ప్రజలు భావిస్తున్నారు.

ఒకవైపు ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి రహదారులు ఎంతో అవసరం. మరోవైపు అదే రహదారులపై కొండచరియల ముప్పు ప్రయాణికులను వెంటాడటం ఆందోళన కలిగిస్తోంది. ప్రతి వర్షాకాలంలో సమస్య తలెత్తిన తర్వాత స్పందించడం కంటే.. ముందుగానే ప్రమాద ప్రాంతాలను గుర్తించి శాశ్వత రక్షణ చర్యలు చేపట్టాల్సిన సమయం ఆసన్నమైంది.

ప్రజల ప్రాణ భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ.. చింతూరు--మారేడుమిల్లి ఘాట్ రోడ్డులోని ప్రమాదకర ప్రాంతాలపై సమగ్ర సర్వే నిర్వహించి, శాస్త్రీయ పద్ధతిలో శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

# పేదలకు పట్టాభిషేకాన్ని సద్వినియోగం చేసుకోండి



❖ అర్హులు స్వర్ణ గ్రామం, వార్డు కార్యాలయాల్లో పేర్లు నమోదు చేసుకోండి
❖ తహశీల్దార్ కార్యాలయాల్లోనూ పేర్ల నమోదుకు వీలు
❖ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:
జిల్లాలో గతంలో ప్రభుత్వం మంజూరుచేసిన నివేశన స్థల పట్టాలకు అమ్మకపు హక్కుతో కూడిన రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించేందుకు, ప్రభుత్వ పోరంబోకు భూముల్లో గృహ నిర్మాణం చేసుకొని నివసిస్తున్న అర్హులైన ఆక్రమణదారుల ఆక్రమణల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం పేదలకు పట్టాభిషేకం కార్యక్రమాన్ని అమలుచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని శుక్రవారం ఓ ప్రకటనలో సూచించారు. అర్హులైన వారు తమ సమీప స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాలను లేదా సంబంధిత తహశీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించి, తమ పేర్లను నమోదు చేయించుకోవాలన్నారు. గౌరవ ముఖ్యమంత్రి వారిచే ఈ నెల 30వ తేదీన విజయవాడలో జరిగే పేదలకు పట్టాభిషేకం కార్యక్రమంలో అర్హులైన వారం దరూ భాగస్వాములు కావాలని.. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పట్టాలకు రిజిస్ట్రేషన్ సౌకర్యం, ఇతర ప్రయోజనాలు పొందాల్సిందిగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు.



# మంగినపూడి సాగరతీరంలో పర్యా టకుల సందడి

**వాయుగుండం ప్రభావంతో చల్లటి వాతావరణం.. సెలవులతో భారీగా తరలి వచ్చిన ప్రజలు**



మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి:
వాయుగుండం ప్రభావంతో గత మూడు రోజులుగా వాతావరణం చల్లగా, ఆహ్లాదకరంగా మారడంతో మచిలీపట్నం మంగినపూడి సాగరతీరం పర్యాటకులతో సందడిగా మారింది. మరోవైపు పాఠశాలలకు సెలవులు రావడంతో పిల్లలు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో బీచ్‌కు తరలివచ్చారు.సముద్రపు అలలను ఆస్వాదిస్తూ చిన్నారులు, యువత కేరింతలు కొడుతుండగా.. కుటుంబ సభ్యులు సాగరతీరంలో ఆహ్లాదంగా గడిపారు. దీంతో మంగినపూడి బీచ్ పరిసరాలు సందర్శకులతో కళకళలాడాయి. చల్లటి వాతావరణం పర్యాటకులకు మరింత ఉత్సాహాన్ని కలిగించింది.




# ఎంఎస్ఎంఈల అభివృద్ధికి బ్యాంకుల బాసట

❖ సులభతర రుణాలతో సమర్థవంతమైన చేయూత ❖ రుణ దరఖాస్తుల సత్వర పరిశీలన, పరిష్కారానికి బ్యాంకుల చర్యలు ❖ ప్రత్యేక సమన్వయ సమావేశంలో ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ కె.శ్రీధర బాబు

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:
ఎంఎస్ఎంఈ పారిశ్రామికవేత్తలకు రుణ సహకారాన్ని బలోపేతం చేయడంతో పాటు, వారికి అవసరమైన మార్గదర్శకత్వం, చేయూత సేవలను సమర్థవంతంగా అందించేందుకు శుక్రవారం విజయవాడ వన్‌టౌన్‌లోని లీడ్ బ్యాంక్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ కార్యాలయంలో ఎంఎస్ఎంఈ చేయూత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ (ఎస్ఎల్‌బీసీ) కన్వీనర్, యూబీఐ జనరల్ మేనేజర్ కె.శ్రీధర బాబు, కేవీఐసీ స్టేట్ హెడ్ గ్రీప్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఎం.మధు, వివిధ బ్యాంకుల అధికారులు, పరిశ్రమల శాఖ, సంబంధిత శాఖల అధికారులు, ఎంఎస్ఎంఈ పారిశ్రామికవేత్తలు హాజరయ్యారు.సమావేశంలో ఎంఎస్ఎంఈలకు రుణ సదుపాయాలు, ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు, రుణ ప్రతిపాదనల సత్వర పరిశీలన, పారిశ్రామికవేత్తలకు అవసరమైన మార్గదర్శకత్వం అంశాలపై చర్చించారు. అర్హత కలిగి, ఆచరణ సాధ్యమైన ఎంఎస ఎంఈ ప్రాజెక్టులకు నిబంధనలకు అనుగుణంగా, తగిన మూల్యాంకనం అనంతరం ఆర్థిక సహాయం అందించేందుకు బ్యాంకులు సిద్ధంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. పారిశ్రామికవేత్తలు తాము ప్రతిపాదిస్తున్న ప్రాజెక్టుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రాజెక్టు వ్యయం, మార్కెట్ అవకాశాలు, నిర్వహణ అవసరాలు, అంచనా ఆదాయం, వ్యయాలు, రుణాన్ని తిరిగి చెల్లించే సామర్థ్యం తదితర అంశాలపై స్పష్టమైన అవగాహనతో ప్రతిపాదనలు సమర్పిస్తే రుణాల పరిశీలన, మంజూరు ప్రక్రియ సులభతరం అవుతుందని శ్రీధర్‌బాబు తెలిపారు. వ్యాపారం కోసం పొందిన రుణ మొత్తాన్ని, వ్యాపారం ద్వారా వచ్చే ఆదాయాన్ని నిర్దేశిత వ్యాపార అవసరాలకే వినియోగిస్తూ, సంస్థ కార్యకలాపాలను సజావుగా నిర్వహించి, రుణాలను సకాలంలో తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పూర్తి అర్హత కలిగిన రుణ దరఖాస్తులను బ్యాంకులు వీలైనంత త్వరగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. డాక్యుమెంటేషన్, పథకాల అర్హత, ఆచరణ సాధ్యమైన ప్రాజెక్టు ప్రతిపాదనల రూపకల్పన తదితర అంశాల్లో పారిశ్రామికవేత్తలకు బ్యాంకులు, డీఐసీ, కేవీఐసీ అధికారులు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని నిర్ణయించారు. అర్హత కలిగిన ఎంఎస్ఎంఈ రుణ ప్రతిపాదనల పరిష్కారానికి బ్యాంకులు, డీఐసీ, కేవీఐసీ, ఇతర సంబంధిత శాఖల మధ్య నిరంతర సమన్వయం కొనసాగించాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ సమావేశంలో యూబీఐ రీజనల్ హెడ్ ఎంవీ తిలక్, ఏజీఎం (ఎంఎల్‌పీ) వెంకటేశ్వరరావు, ఏపీఐఐసీ జోనల్ హెడ్ రహీమ్, ఏజీఎం శ్యామ్, ఎన్టీఆర్ జిల్లా ఎల్‌డీఎం వెంకట సుబ్బయ్యతో పాటు వివిధ బ్యాంకుల అధికారులు, పరిశ్రమల శాఖ అధికారులు, ఎంఎస్ఎంఈ పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధిలో ప్రజా పరిషత్ పాత్ర ఎంతో కీలకం

## ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజి

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి:
కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన ప్రత్యేక అధికారిగా విధులు చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సతీమణి పృథ్వీ కళ్యాణితో కలిసి హాజరయ్యారు. ఆయన తండ్రి కృష్ణయ్య శెట్టి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా సమగ్ర అభివృద్ధిలో జిల్లా ప్రజా పరిషత్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. రాజ్యాంగబద్ధమైన సంస్థగా ప్రజా పరిషత్‌కు ఉన్న బాధ్యతలను ప్రజా ప్రయోజనాలను ప్రధానంగా దృష్టిలో ఉంచుకుని సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.జిల్లా ప్రజా పరిషత్ పరిధిలో ప్రస్తుతం అమలవుతున్న కార్యక్రమాలు, అందుబాటులో ఉన్న వనరులు, అభివృద్ధి అవసరాలు, ప్రజలకు అందుతున్న సేవలను సమగ్రంగా పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. సంబంధిత అంశాలపై పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించి, జిల్లా అభివృద్ధికి ప్రజా పరిషత్ ద్వారా చేపట్టాల్సిన పనులు, కార్యక్రమాలను గుర్తిస్తామని పేర్కొన్నారు.ప్రజల అవసరాలు, స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ డీకే బాలాజి తెలిపారు. ప్రజా ప్రయోజనమే ప్రధాన లక్ష్యంగా జిల్లా ప్రజా పరిషత్ బాధ్యతలను చిత్తశుద్ధితో, సమర్థవంతంగా నిర్వర్తిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్వో కె శ్రీధర్ రెడ్డి, జెడ్పీ సీఈవో డాక్టర్ జె అరుణ, డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, జిల్లా పరిషత్ ఉద్యోగులు పాల్గొన్నారు.






# ప్రత్యేక అధికారులు గ్రామాల అభివృద్ధికి బాధ్యతగా పని చేయాలి



❖ గ్రామ సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి
❖ అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

ప్రజా భూమి ప్రతినిధి అవనిగడ్డ
ప్రత్యేక అధికారులు గ్రామాల అభివృద్ధికి బాధ్యతగా పని చేయాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. శుక్రవారం మధ్యాహ్నం అవనిగడ్డ రెవిన్యూ భవనంలో నియోజకవర్గ విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల పరిషత్, గ్రామ పంచాయతీ పాలకవర్గముల గడువు ముగియటంతో ప్రత్యేక అధికారులుగా నియమి తులు అయిన అధికారులు గ్రామాల పరిస్థితిని పరిశీలించి ప్రణాళికతో పని చేయాలని సూచించారు. ప్రధానంగా పారిశుధ్యం, త్రాగునీరు, స్ట్రీట్ లైట్లు, డ్రైనేజీ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం చేయా లని సూచించారు. ప్రజల సమస్యలు, గ్రామ అవసరాలు గుర్తించి పరిష్కారం చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే వరకూ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, ప్రజా ఉప యోగ కార్యక్రమాలు బాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులతో చేపట్టే అభివృద్ధి పనులన్నీ నాణ్యతా ప్రమాణాలతో జరిగేలా శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామ సచివాలయాల్లో సిబ్బంది బాధ్యత, క్రమశిక్షణ, సమయపాలనతో పని చేయాలని సూచించారు. ఇటీవల తాను నిర్వ హించిన ఆకస్మిక తనిఖీల్లో గ్రామ కార్యదర్శులు కొందరు హాజరు పట్టిలో సంతకాలు కూడా చేయకపోవటం, కొందరు సిబ్బంది కార్యాలయాల్లో అందు బాటులో ఉండకపోవటం గమనించినట్లు తెలిపారు. రైతు సేవా కేంద్రాల సిబ్బంది తమ కార్యాలయాల్లో రైతులకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ప్రత్యేక అధికారులు ప్రజల ప్రశంసలు అందుకు నేలా పని



చేయాలని సూచించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రత్యేక అధి కారి పెనుమూడి సాయిబాబు నియోజకవర్గంలోని అధికారులతో అంశాలవారీగా చర్చించారు. గ్రామ సచివాలయ సిబ్బంది ఖచ్చితంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. గ్రామ సచివా లయ కార్యాలయాలపై నియమితులు అయిన డిప్యూటీ ఎంపీడీఓలు ఈ అంశంపై ఎందుకు బాధ్యత వహించటం లేదని ప్రశ్నించారు. హాజరు రిజిస్టర్, మూవ్మెంట్ రిజిస్టర్, జాబ్ చార్ట్ సక్రమంగా నిర్వహిస్తు న్నారా అని ప్రశ్నించారు. ఆకస్మిక తనిఖీలో సిబ్బంది నిర్లక్ష్యం బయటపడితే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. 22ఏ పరిష్కారం కోరుతూ రైతులు సమర్పించిన దరఖాస్తుల పరిష్కారం, పింఛ న్ దరఖాస్తుల ప్రక్రియ, చెత్త నుంచి సంపద కేంద్రాల నిర్వహణ తదితర అంశాలను చర్చించారు. సమావేశంలో మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి
పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని మచిలీపట్నంలో సిద్దినేని సత్య సాయి బాబు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన ఏకాత్మ మానవతా వాదం సిద్ధాంతం స్ఫూర్తితో సమాజంలోని చివరి వ్యక్తి అభ్యున్నతికి కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, ఆలోచనలు, సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ దేశానికి అందించిన సేవలను, సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతిపై ఆయన చూపిన దృష్టిని స్మరించుకున్నారు. సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాన అవకాశాలు, గౌరవప్రదమైన జీవనం అందేలా కృషి చేయడమే ఆయన ఆశయాలకు నిజమైన నివాళి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మచిలీపట్నం బీజేపీ సీనియర్ నాయకులు, సీనియర్ న్యాయవాది సిద్దినేని శ్రీ సత్య సాయి బాబు, మచిలీపట్నం 1వ మండల ప్రధాన కార్యదర్శి, సేవా సంకల్ప కమిటీ కో-కన్వీనర్ రాచమళ్ల హరివెంకట సాయి, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ జిల్లాస్థాయి మీటింగ్



మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి
ఇంటర్మీడియట్ కమీషనర్ ఉతర్వులు మేరకు కృష్ణ జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖాధికారి S.సరళకుమారి శుక్రవారం కృష్ణ జిల్లాలోని ఒకేషనల్ కళాశాలల ప్రిన్సిపాల్స్ కు సమీక్షా సమా వేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు అక్టోబర్ 3 వ తేదీ నుండి 47 రోజులు మరియు ప్రధమ సంవత్సరం విద్యార్థులుకు అక్టోబర్ 27 నుండి జాబ్ ట్రయినింగ్ ప్రోగ్రాము ప్రారంభించాలి అని ఆదేశించారు జిల్లాలోని లొకేషన్ కళాశాలలో విద్యార్థులు ఏ ఆర్గనైజేషన్ కి వెళుతున్నారు ఎంతమంది ప్రధమ ద్వితీయ సంవత్సరము విద్యార్థులు వెళుతున్నారు, ఆ ఆర్గనైజేషన్ కి మీరు అడిగిన లెటర్ వారు మీకు ఇచ్చిన పర్మిషన్ లెటర్ ఈ నెల 29వ తేదీ సాయంత్రం 5గంటలలోపు మచిలీపట్టణం డీఈఓ కార్యాలయం లో అందచేయాలి అని ఆమె తెలిపారు.

**కృష్ణా జిల్లా త్రీ మెన్ కమిటీ నియమించిన ఇంటర్మీడియట్ బోర్డు...**


ఇంటర్ విద్యార్థులకు ఆన్లైన్ జాబ్ డ్రైవింగ్ కి సంబంధించి కృష్ణ జిల్లా త్రీ మెన్ కమిటీ నియమించిన ఇంటర్మీడియట్ బోర్డు... మచిలీపట్నం సెప్టెంబర్ 24 ఇంటర్ విద్యార్థులకు ఆన్లైన్ ఉద్యోగాల నిమిత్తం కృష్ణ జిల్లాకు ముగ్గురు అధ్యాపక సభ్యులతో కమిటీని నియమిస్తూ ఇంటర్మీడియట్ బోర్డ్ కృష్ణా జిల్లా శాఖ అధికారి ఎస్.సరళ కుమారి ఆదేశాలు జాయిన్ చేశారు. 2026 సెప్టెంబర్ నుండి డిసెంబర్ వరకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు జాబ్ ట్రైనింగ్ ప్రోగ్రాము నిర్వహించడానికి అనుభవం కలిగిన ముగ్గురు అధ్యాపకులను నియమించారు. మచిలీపట్నం లేడీ యాంప్తుల్ కళాశాలకు చెందిన అధ్యాపకులు లంకిశెట్టి కుసుమ హరినాథ్ బాబు, మొవ్వ ప్రభుత్వ జూనియర్ కళాశాల చెందిన సిహెచ్. ఆనంద లక్ష్మీనారాయణ మచిలీపట్నం లేడీ అంప్తుల్ ప్రభుత్వ కళాశాలకు చెందిన వైఎస్. స్పందనను నియమించారు. నీయామకం వెంటనే అమల్లోకి వస్తుందని ఇంటర్మీడియట్ స్థాయిలో చదువుకున్న విద్యార్థులకు వారికి అందుబాటులో ఉన్న ఉద్యోగాలు చేర్పించడానికి కోఆర్డినేటర్ ప్రోగ్రాములు నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారిణి ఎస్.సరళ కుమారి పేర్కొన్నారు. జిల్లాకు ముగ్గురు అధ్యాపక సభ్యులతో కమిటీని నియమిస్తూ ఇంటర్మీడియట్ బోర్డ్ కృష్ణా జిల్లా శాఖ అధికారి ఎస్.సరళ కుమారి ఆదేశాలు జాయిన్ చేశారు. 2026 సెప్టెంబర్ నుండి డిసెంబర్ వరకు ఇంటర్మీడియట్ విద్యార్థులకుఆన్ జాబ్ ట్రైనింగ్ ప్రోగ్రాము నిర్వహించడానికి అనుభవం కలిగిన ముగ్గురు అధ్యాపకులను నియమించారు. మచిలీపట్నం లేడీ యాంప్తుల్ కళాశాలకు చెందిన అధ్యాపకులు లంకిశెట్టి కుసుమ హరినాథ్ బాబు, మొవ్వ ప్రభుత్వ జూనియర్ కళాశాల చెందిన సిహెచ్. ఆనంద లక్ష్మీనారాయణ మచిలీపట్నం లేడీ అంప్తుల్ ప్రభుత్వ కళాశాలకు చెందిన వైఎస్. స్పందనను నియమించారు. నీయామకం వెంటనే అమల్లోకి వస్తుందని ఇంటర్మీడియట్ స్థాయిలో చదువుకున్న విద్యార్థులకు ఈ ఆన్ ది జాబ్ ట్రైనింగ్ ఎంతో ఉపయోగం అని జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారిణి ఎస్.సరళ కుమారి పేర్కొన్నారు.


# భక్తి పారవశ్యంతో లంబోదరుడి నిమజ్జనోత్సవం

## మంగినపూడి బీచ్‌లో ఘనంగా ముగిసిన 63 అడుగుల విజయ గణపతి ఉత్సవాలు



మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి :
మంగినపూడి బీచ్ సాగరతీరంలో నిర్వహించిన 63 అడుగుల విజయ గణపతి ఉత్సవాలు శుక్రవారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా మహాగణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని వైభవంగా చేపట్టారు.మహాగణపతి నిమజ్జనోత్సవాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు మంగినపూడి సాగరతీరానికి తరలివచ్చారు. గణనాథుని నామస్మరణలు, భక్తుల జయజయధ్వానాలతో సాగరతీరం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించిన అనంతరం గణనాథుడిని ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, సాగరతీర మహాగణపతి ఉత్సవ సేవా సమితి సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు తగిన ఏర్పాట్లు చేపట్టారు.భక్తుల సందడితో మంగినపూడి బీచ్ పరిసర ప్రాంతాలు గణనాథుని నామస్మరణలతో మార్మోగాయి. భక్తులు భక్తిశ్రద్ధలతో మహాగణపతికి వీడ్కోలు పలికారు.





# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి **4**

శనివారం 26 సెప్టెంబరు 2026


## ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం

-ఎమ్మెల్యే బడేటి చంటి



**ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు.**

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నామని జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు.ఏలూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అర్బన్ ఛాలెంజింగ్ ఫండ్ ద్వారా ఏలూరు నియోజకవర్గంలో రహదారుల నిర్మాణాన్ని డిసెంబర్ నాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపారు.కొత్త పెన్షన్లు,ఇళ్ల మంజూరులో పారదర్శకంగా అర్హులను ఎంపిక చేస్తామని చెప్పారు.ఈ సందర్భంగా ఓ మహిళకు తోపుడు బండిని ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు,పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి: అఖిలపక్షాల డిమాండ్



**ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు.**

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని,సర్ ప్రక్రియలో తొలగింపులకు గల కారణాలను బహిర్గతం చేయాలని అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారికి వినతిపత్రం అందజేశారు.సర్ ప్రక్రియలో అవకతవకలు జరిగాయని నాయకులు ఆరోపిస్తూ, తొలగించిన ఓట్లను సమగ్రంగా పరిశీలించి అర్హులైన వారందరి పేర్లను ఓటర్ల జాబితాలో చేర్చాలని కోరారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సీపీఐ, కాంగ్రెస్, సీపీఎం,ఆర్‌పీఐ, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ తదితర పార్టీల నాయకులు పాల్గొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా సర్ లో 44.28 లక్షల నోటీసులు జారీ కాగా, సెప్టెంబర్ 23 నాటికి దాదాపు 44 లక్షల నోటీసులపై విచారణ పూర్తయినట్లు అధికారులు వెల్లడించారు.

## ఘనంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి



**ప్రజాభూమి ప్రతినిధి–బుట్టాయగూడెం**

పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 110 జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక విద్యా రోహిణి హై స్కూల్ ఆవరణలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి పోలవరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండేపాటి రామకృష్ణ పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రవచించిన ఏకాత్మ మానవతావాదం. భారతదేశానికి అత్యంత ఆవశ్యకమని అన్నారు. భారత రాజకీయాలలో అత్యంత కీలకమైన అంశాల పట్ల పరిశోధన చేసిన గొప్ప రాజకీయవేత్తని కొనియాడారు. ఆయన రాజకీయవేత్త గానే కాకుండా ఒక తత్వవేత్తగా, సమాజ సేవకుడిగా కీలకమైన పాత్రను పోషించారని చెప్పారు. గొప్ప రచయితగా, పత్రికా సంపాదకులుగా కూడా వ్యవహరించారని తెలిపారు. ప్రజల్లో జాతీయ భావాలను పెంపొందించడానికి,' రాష్ట్ర ధర్మ 'అనే ఒక మాసపత్రికను' పాంచ జన్య'అనే ఒక వార పత్రికను'స్వదేశీ' అనే ఒక దినపత్రికను ప్రారంభించి భారత ప్రజలను చైతన్యవంతులను చేశారని గుర్తు చేశారు. ఆయన మరణించిన మొగల్ సరాయ్ రైల్వే స్టేషన్ కు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ రైల్వే స్టేషన్గా నామకరణం చేయడం మనందరికీ గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోసూరి నరేష్ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి గూట్ల ధర్మరాజు ఎస్సీమోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలపర్తి నాగేశ్వరరావు కార్యకర్తలు కాకరపర్తి అశోక్, గొడ్డేటి సోమరాజు, భరత్, గొర్సు కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## శంఖవరం బైపాస్‌కు వేగంగా అడుగులు

-తక్షణ సర్వే.. ఎస్టిమేట్‌లు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సత్యప్రభ ఆదేశం



**ప్రజాభూమి ప్రతినిధి–ప్రత్తిపాడు**

శంఖవరం గ్రామంలో బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి అధికారులు రూపొందించిన మూడు ప్రతిపాదనలపై తక్షణమే క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి, అంచనా వ్యయాలను సిద్ధం చేయాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా అధికారులను ఆదేశించారు.శంఖవరం పీహెచ్‌సీ నుంచి గ్రామ చివరి వరకు బైపాస్ రోడ్డు నిర్మాణానికి అధికారులు మూడు మార్గాలను ప్రతిపాదించారు. ఇందులో మొదటిది పీహెచ్‌సీ నుంచి ఎంఆర్‌ఓ కార్యాలయం వరకు, రెండోది పీహెచ్‌సీ నుంచి గ్యాస్ కంపెనీ వరకు, మూడోది పీహెచ్‌సీ నుంచి కొంతంగి--కొత్తూరు జంక్షన్ వరకు ఉన్నాయి.ఈ మూడు ప్రతిపాదనలను పరిశీలించి, సాధ్యాసాధ్యాలపై క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన అంచనా వ్యయాలను త్వరితగతిన సిద్ధం చేయాలని ఎంఆర్‌ఓ, ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులను ఆదేశించారు.బైపాస్ రోడ్డు నిర్మాణంతో శంఖవరం గ్రామంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ప్రజలకు ఇబ్బందులు తగ్గుతాయని ఎమ్మెల్యే సత్యప్రభ పేర్కొన్నారు. ప్రతిపాదిత మార్గాలపై అవసరమైన చర్యలను వేగవంతం చేసి బైపాస్ నిర్మాణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు స్పష్టం చేశారు.

## ప్రపంచ ఫార్మసిస్ట్ డే సందర్భంగా లక్ష్మీపాలెంలో ప్రజలకు సందేశం

### యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్‌పై లిడియా ఫార్మసీ కళాశాల అవగాహన ర్యాలీ.




**ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట**

ప్రపంచ ఫార్మసిస్ట్ డే సందర్భంగా లిడియా ఫార్మసీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం లక్ష్మీపాలెం గ్రామంలో "యాంటీ–మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఏఎమ్ఆర్)" అంశంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని కళాశాల కార్యదర్శి గొల్లపల్లి శ్రీధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఫార్మసీ విద్యార్థులు యాంటీబయాటిక్స్‌ను వైద్యుల సూచనల మేరకే వినియోగించాలని, అనవసరంగా యాంటీబయాటిక్స్ వాడటం వల్ల ఔషధ నిరోధకత పెరిగి భవిష్యత్తులో చికిత్సలు క్లిష్టమయ్యే ప్రమాదం ఉందని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ పి. రాజేశ్వరరావు, ప్రిన్సిపల్ డా. ఎస్. మనోహర్ బాబు మాట్లాడుతూ యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో ఫార్మసీ విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. సమాజ ఆరోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టుల సేవలు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. విద్యార్థులు అవగాహన నినాదాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి, యాంటీబయాటిక్స్ బాధ్యతాయుత వినియోగం, ఔషధ నిరోధకత నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

## వాడపల్లి శ్రీవారి హుండీ ఆదాయం రూ.2.50 కోట్లు

### 37 రోజుల్లో రూ.2.50 కోట్ల కానుకలు.. 84 గ్రాముల బంగారం, 1.617 కిలోల వెండి లభ్యం.



**ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.**



కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో 37 రోజుల హుండీ ఆదాయం రూ.2,50,11,671గా నమోదైంది. గురువారం ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు పర్యవేక్షణలో హుండీ లెక్కింపు నిర్వహించారు. దేవస్థాన అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ప్రధాన ఆలయం, శ్రీ విశ్వేశ్వరస్వామి వారి ఆలయ హుండీల ద్వారా రూ.2,04,24,921 నగదు ఆదాయం లభించింది. అన్నప్రసాదం హుండీల ద్వారా మరో రూ.45,86,750 సమకూరడంతో మొత్తం ఆదాయం రూ.2,50,11,671కు చేరుకుంది. హుండీ లెక్కింపులో భక్తులు సమర్పించిన 84 గ్రాముల బంగారం, 1 కిలో 617 గ్రాముల వెండి లభించాయి. అలాగే 13 దేశాలకు చెందిన 86 విదేశీ కరెన్సీ నోట్లు కూడా గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పి. భవాని, ఎస్. సూర్య కుటుంబరావు, ఎక్స్–ఆఫీషియో సభ్యుడు వి. సుందర శేషావతారం పాల్గొన్నారు. పర్యవేక్షణాధికారులుగా అమలాపురం అసిస్టెంట్ కమిషనర్, జిల్లా దేవదాయ శాఖ అధికారి వి. సత్యనారాయణ, ఎస్‌టీపీటీ శ్రీనివాస్, గ్రూపు దేవాలయాల ఈఓ గ్రేడ్–2 ఎస్. సత్య మహేంద్ర, ఈఓ గ్రేడ్–3 వై. సత్యనారాయణ పాల్గొన్నారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో అర్చకస్వాములు, వేద పండితులు, గ్రామస్థులు, పత్రికా ప్రతినిధులు పి. వెంకన్న, వై. సుబ్బారావు, పోలీసు సిబ్బంది, శ్రీవారి సేవకులు, కోస్టల్ బ్యాంక్ రావులపాలెం, కెనరా బ్యాంక్ రావులపాలెం సిబ్బంది, దేవస్థానం ఉద్యోగులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చింతలపూడిలో చెరువు కట్టకు గండి.

బోయగూడెం, ముత్రాసులు కాలనీల్లోకి చేరిన వరద నీరు.

బిక్కుబిక్కుమంటున్న బాధితులు.



**ప్రజా భూమి ప్రతినిధి–చింతలపూడి.**

చింతలపూడి నగర పంచాయతీ పరిధిలో భారీ వర్షాల కారణంగా స్థానిక చెరువు కట్ట తెగిపో యింది. ఒక్కసారిగా వరద నీరు దిగువకు పోటెత్తడంతో సమీపంలోని బోయగూడెం, ముత్రా సులు కాలనీలోని కొంత మేరకు ముంచెత్తింది. కాలనీల్లోకి వరద నీరు చేరడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## రిజిస్ట్రేషన్ సేవలకు ఇబ్బందుల్లేకుండా 27న ముందస్తు చలానాలు చెల్లించొచ్చు.

జిల్లా రిజిస్టర్ కె.శ్రీనివాసరావు.



**ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు**

జిల్లా వ్యాప్తంగా ఆదివారం బ్యాంకులు పని చేస్తున్నాయని, ముందస్తు చలానాలు చెల్లించి "రిజిస్ట్రేషన్ సేవలకు అంతరాయం కలగకుండా" చూసుకోవాలని జిల్లా రిజిస్ట్రార్ కె.శ్రీనివాసరావు సూచించారు.బ్యాంకుల సమ్మె కారణంగా రిజిస్ట్రేషన్ సేవలకు ఇబ్బందు లేకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకునేవారు ఎటువంటి అపోహలను నమ్మవద్దని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## తుఫాను బాధితులకు కూటమి ప్రభుత్వం అండ.

### గోగుంటలో ముంపు ప్రాంతాలు, పంట పొలాలను పరిశీలించిన దెండులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.





**ప్రజా భూమి ప్రతినిధి–పెదపాడు.**

ఇటీవల సంభవించిన తీవ్ర తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాల వల్ల పెదపాడు మండలం గోగుంట గ్రామంలోని లోతట్టు ప్రాంతాలు, ఎస్సీ, బీసీ కాలనీలు , పరిసర ప్రాంతాల పంట పొలాలు తీవ్రంగా జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ముంపు ప్రాంతాల్లో సాధారణ ప్రజలు, రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకునేందుకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అధికారుల బృందంతో కలిసి గోగుంటలో విస్తృతంగా పర్యటించారు. వర్షపు నీటిలో మునిగిపోయిన నివాస ప్రాంతాలను, పంట చేలను పరిశీలించారు.ఈ సందర్భంగా సహాయక చర్యలపై రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు, ట్రైనీ కలెక్టర్ తో సమీక్షించిన అనంతరం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు:

**తక్షణ పునరావాసం, భోజన వసతి:**

వరద నీరు ఇళ్లలోకి చేరి ఇబ్బందులు పడుతున్న బాధితుల కోసం పునరావాస కేంద్రాన్ని (రిలీఫ్ క్యాంప్) ఏర్పాటు చేశామని తెలిపారు. ముంపు బాధితులు సురక్షితంగా ఇళ్లకు చేరేంతవరకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం టీ, రాత్రి భోజనం ప్రభుత్వ ఖర్చులతోనే సమకూరుస్తున్నట్లు స్పష్టం చేశారు.

**నిత్యావసరాల పంపిణీ:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా వరద ప్రభావిత కుటుంబాలకు అవసరమైన ఉచిత బియ్యం , నిత్యావసర సరుకుల కిట్లను ఈరో జు సాయంత్రానికల్లా అర్హులైన ప్రతి కుటుం బానికి పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు.

**డ్రైనేజీల పూడికతీత ఁ శాశ్వత పరిష్కారం:**

గ్రామాల్లో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం, చేపల చెరువుల ప్రభావం వల్ల వరద నీరు నిలిచిపోయిందని గుర్తించామన్నారు. వెంటనే డ్రెయిన్లలో పూడికతీత పనులు చేపట్టి నీరు సాఫీగా బయటకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించామని, ఈ సమస్యను జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్లి శాశ్వత డ్రైనేజీ పనులకు ప్రణాళికలు రచిస్తామని తెలిపారు.

**రైతులు, పాడి పెంపకందారులకు భరోసా:**

పంట పొలాలు, గడ్డివాములు నీట మునిగి మూగజీవాలకు ఆహార కొరత రాకుండా పాడి రైతుల కోసం ఉచితంగా పశుగ్రాసం (గడ్డి), పశువుల దాణా సరఫరా చేసే బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుందని హామీ ఇచ్చారు.క్షేత్రస్థాయిలో పర్యటించిన ట్రైనీ కలెక్టర్ తో పాటు తహశీల్దార్, ఎంపీడీవో అధికారులతో మాట్లాడి నియోజకవర్గంలో ఎక్కడా ప్రజలకు కష్టం రాకుండా పక్కాగా సహాయక చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే చింతమనేని సూచించారు.

ఈ పర్యటనలో ట్రైనీ కలెక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి, టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పలపాటి రామ్ ప్రసాద్, గోగుంట శ్రీ రామలింగేశ్వర సహకార సంఘ అధ్యక్షులు ఎం వి ఎస్ కుటుంబ శాస్త్రి మండల తహసీల్దార్ ఏ. కృష్ణ జ్యోతి, మండల పార్టీ అధ్యక్షులు మరడని.రవి, పలువురు కూటమి నాయకులుసహా పలువురు కూటమి నాయకులు, రెవెన్యూ సహా వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు..

## శిథిలావస్థకు చేరిన కొవ్వాడ కాజ్‌వే

- ఆరు గ్రామాల ప్రజలు, రైతులకు తప్పని ఇబ్బందులు
- హామీలకే పరిమితమైన అభివృద్ధి పనులు



**ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి**

దశాబ్దాలుగా తాడిపూడి–రాగోలపల్లి గ్రామాల మధ్య ప్రధాన రాకపోకలకు ఆధారంగా ఉన్న కొవ్వాడ కాలువ కాజ్‌వే ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకోవడంతో చుట్టుపక్కల ఆరు గ్రామాల ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మార్గం మీదుగా నిత్యం ప్రజలు, రైతులు రాకపోకలు సాగిస్తుండగా, కాజ్‌వే దెబ్బతినడంతో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిన్న కురిసిన భారీ వర్షాల కారణంగా నీళ్లు రోడ్డు పై ప్రవహించి వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. తద్వారా రైతులు పొలాల్లోకి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది.దీనికి శాశ్వత పరిష్కారం హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.కాజ్‌వే పరిసర ప్రాంతాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పొలాలు నీట మునిగాయి. కాలువలో నీటి ప్రవాహం పెరగడంతో కాజ్‌వే పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు, వ్యవసాయ ఉత్పత్తులను తరలించేందుకు ఇదే ప్రధాన మార్గం కావడంతో రహదారి దుస్థితి తీవ్ర ప్రభావం చూపుతోంది.గతంలో పంటలు నీట మునిగి రైతులు నష్టపోయిన సమయంలో ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తదితర నాయకులు, అధికారులు ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. కాజ్‌వే సమస్యను పరిష్కరించడంతో పాటు రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీలు ఇచ్చారు. అయితే ఆ హామీలు ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఎన్నికల సమయంలో కూడా కొవ్వాడ కాజ్‌వే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, ఎన్నికలు పూర్తయిన తరువాత కూడా సమస్య అలాగే ఉండిపోయిందని స్థానికులు పేర్కొంటున్నారు. సంవత్సరాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నా శాశ్వత పరిష్కారం చూపకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది.

**శాశ్వత పరిష్కారం చూపాలి:**

కాజ్‌వేకు మరమ్మతులు చేయడంతో పాటు భవిష్యత్తులో వరదలు, భారీ వర్షాల సమయంలో రాకపోకలకు అంతరాయం కలగకుండా శాశ్వత ప్రాతిపదికన వంతెన నిర్మించాలని ఆరు గ్రామాల ప్రజలు, రైతులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే కాజ్‌వే పరిస్థితిని పరిశీలించి, నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రజలు, రైతుల రాకపోకలకు అత్యంత కీలకమైన ఈ మార్గాన్ని నిర్లక్ష్యం చేస్తే మరింత ప్రమాదకర పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని, ఇకనైనా ఇచ్చిన హామీలను అమలు చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధం గా ప్రతి ఏటా కాస్త వర్షానికి పంట పొలాలు నేత మునిగిపోతున్నాయని రైతులు వాపోతు న్నారు. శాశ్వత పరిష్కారం చూపి పంటలు పాడవకుండా ఉండేవిధంగా తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా తాడిపూడి సొసైటీ అధ్యక్షులు నామా వెంకట సుబ్బారావు(కొండబాబు) మాట్లాడుతూ గతంలో ఎన్నికల హామీ ఇచ్చిన మాట వాస్తవమేనని దీనిపై మంత్రి మరియు ఎంపీ, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని త్వరగా పరిష్కార మార్గం చూపే విధంగా పనులు చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ప్రజాభూమి



## కాజ్వే ఘటనపై ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పరిశీలన



ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయిగూడెం

మండలంలోని కోట రామచంద్రపురం కాజ్వే పై వరద ప్రవాహానికి గురై మృతి చెందిన పూనెం భాస్కర్ మృతదేహాన్ని శుక్రవారం జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిలో పోల వరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సందర్శిం చారు. మృతదేహానికి పోస్టుమార్టం సంబంధిత ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. అనంతరం ఘటన జరిగిన ప్రదేశాన్ని ఎమ్మెల్యే పరిశీలిం చి, భవిష్యత్తులో ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి కే.ఆర్. పురం కాజ్వే ఎత్తును పెం చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు. వరదల సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా భద్రతా చర్యలు పటిష్టంగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పూనెం రాజా, మారిశెట్టి అనిల్, కొప్పుల శ్రీకాంత్, సొంటి రామకృష్ణ, నెలటూరి మోహన్, రాయి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యప్రభ రాజా



ప్రజాభూమి ప్రతినిధి-ప్రత్తిపాడు

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం లోని ప్రత్తిపాడు మండల కేంద్రంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్తిపాడు గ్రామంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీమతి వరుపుల సత్యప్రభ రాజా పాల్గొని విద్యార్థులకు ఆల్బెండజోల్ 400 మి.గ్రా మాత్రలను అందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా నులిపురుగుల నిర్మూలనకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు రైతులు అప్రమత్తంగా ఉండాలి.

వ్యవసాయ శాఖ అధికారి అశోక్.



ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు.

అర్నబ్ తుఫాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కాజులూరు మండలంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని వరి పంట దెబ్బతిన్న తీరుపై మండల వ్యవసాయ అధికారి వి. అశోక్ ప్రాథమిక నివేదికను వెల్లడించారు. మండలంలో సుమారు 1000 ఎకరాల్లో వరి పొలాల్లో వరద నీరు నిలిచిపోయినట్లు వ్యవసాయ శాఖ ప్రాథమికంగా గుర్తించిందని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి వి. అశోక్, గ్రామ వ్యవసాయ సహాయకులతో కలిసి శీల, శ్రీలంక, కాజులూరు, మంజేరు, పల్లిపాలెం తదితర గ్రామాల్లో పర్యటించి పంట పరిస్థితిని పరిశీలించారు. వ్యవసాయ శాఖ జారీ చేసినటువంటి సూచనలను అనుసరించి పొలాల్లో నిలిచిన నీటిని వీలైనంత త్వరగా అంతర్గత కాల్వల ద్వారా బయటకు పంపాలని తెలిపారు. ఎక్కువ నీరు నిలిచిన ప్రాంతాల్లో మోటార్లను ఉపయోగించి తొలగించాలన్నారు. నీరు పూర్తిగా తగ్గిన తరువాత మాగుడు, మానిపండు తెగుళ్ల వ్యాప్తిని నివారించడానికి ఎకరాకు 200 మి.లీ. (ఎం ఎల్) ప్రోపికొనజోల్ మందును పిచికారీ చేయాలని. వర్షాలు తగ్గిన తర్వాత బ్యాక్టీరియా ఎండుఆకు తెగులు కనిపిస్తే, లీటర్ నీటికి 1 గ్రాము ప్లాంటోమైసిన్ తో పాటు 2 గ్రాముల కోసైడ్ కలిపి పిచికారీ చేయాలన్నారు. తక్కువ సమయంలో విస్తృతంగా మందు పిచికారీ చేయడానికి అవసరమైన చోట్ల డ్రోన్లను వినియోగించుకోవాలి. పంటలను కాపాడుకునేందుకు రైతులు అప్రమత్తంగా ఉండాలని, వ్యవసాయ శాఖ అధికారులు అందించే సూచనలను తూచా తప్పకుండా పాటించాలని అశోక్ కోరారు.

# జల్దాం-కత్తిపూడి బైపాస్ రహదారి నిర్మించాలి

- మైనింగ్ భారీ వాహనాల నుంచి 13 గ్రామాల ప్రజలకు విముక్తి కల్పించాలి
- 25 నుంచి 29 వరకు శాంతియుత రిలే నిరాహార దీక్షలు
- శంఖవరం గ్రామ అభివృద్ధి కమిటీ డిమాండ్



ప్రజాభూమి ప్రతినిధి-ప్రత్తిపాడు

రౌతులపూడి మండలం జల్దాం నుంచి శంఖవరం మండలం కత్తిపూడి వరకు బైపాస్ రహదారి నిర్మించి మైనింగ్ భారీ వాహనాల రాకపోకల నుంచి 13 గ్రామాల ప్రజలకు విముక్తి కల్పించాలని డిమాండ్ చేస్తూ శంఖవరంలో శంఖవరం గ్రామ అభివృద్ధి సేవా సంఘం ఆధ్వర్యంలో శాంతియుత రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ నెల 25 నుంచి 29వ తేదీ వరకు దీక్షలు కొనసాగుతాయని సంఘం ప్రతినిధులు తెలిపారు. దీక్షా శిబిరాన్ని బీజేపీ నాయకుడు చిలుకూరి రామ్‌కుమార్ బీజేపీ శ్రేణులతో కలిసి సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు మేకల కృష్ణ, ఉపాధ్యక్షుడు గునపర్తి అపురూప్, బీజేపీ నాయకుడు చిలుకూరి రామ్‌కుమార్ మాట్లాడుతూ మైనింగ్ భారీ వాహనాల రాకపోకలతో 13 గ్రామాల ప్రజలు ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రధాన రహదారిపై భారీ వాహనాల రాకపోకలు పెరగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా విద్యార్థులు, వృద్ధులు, ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని జల్దాం నుంచి కత్తిపూడి వరకు బైపాస్ రహదారి నిర్మాణానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బైపాస్ రహదారి నిర్మిస్తే మైనింగ్ భారీ వాహనాలను గ్రామాల వెలుపల నుంచి మళ్లించే అవకాశం ఉండటంతో 13 గ్రామాల ప్రజలకు ట్రాఫిక్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుందని వారు తెలిపారు.

ఈ నెల 29వ తేదీలోగా బైపాస్ రహదారి నిర్మాణంపై ప్రభుత్వం స్పష్టమైన చర్యలు చేపట్టకపోతే భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# టిడ్కో గృహాలు మంజూరు కాని ఎనిమిది మంది లబ్ధిదారులకు సొమ్ము వాపస్.

### చెక్కులు అందజేసిన మంత్రి సుభాష్.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.

రామచంద్రపురం పట్టణంలోని టిడ్కో గృహ సముదాయంలో వివిధ కారణాల వల్ల గృహాలు మంజూరు కాని లబ్ధిదారులకు వారు గతంలో చెల్లించిన సొమ్మును అధికారులు మంత్రి సుభాష్ చేతుల మీదుగా తిరిగి అందజేశారు. ఒక్కొక్క లబ్ధిదారుడికి రూ.లక్ష చొప్పున మొత్తం ఎనిమిది మందికి చెక్కుల రూపంలో నగదు వాపస్ చేశారు. మంత్రి వాసంశెట్టి సుభాష్, మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్. ఆర్.రాజు, టిడ్కో సిఎల్‌టిసి బిందు, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవల్లి శివ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ టిడ్కో గృహాల విషయంలో వివిధ కారణాల వల్ల కొంతమంది లబ్ధిదారులకు సాంకేతిక కారణాలవల్ల గృహాలు మంజూరు కాలేదన్నారు. అటువంటి లబ్ధిదారులు గతంలో చెల్లించిన సొమ్మును ప్రభుత్వం తిరిగి చెల్లించే చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ రోజు ఎనిమిది మంది లబ్ధిదారులకు చెక్కుల ద్వారా సొమ్మును అందజేశామని, మిగిలిన అర్హులైన లబ్ధిదారుల సొమ్మును కూడా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసే చర్యలు చేపడతామని వెల్లడించారు. ప్రభుత్వం లబ్ధిదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సమస్యలను పరిష్కరిస్తోందని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్-2 ఇన్‌చార్జి కంచుమర్తి బాబురావు, పడాల బాబి, బన్ను, లబ్ధిదారులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను ప్రభావిత పంట పొలాల పరిశీలన

### రైతులకు తక్షణ సాయం అందించేందుకు చర్యలు : ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా



ప్రజాభూమి ప్రతినిధి-ప్రత్తిపాడు

తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా పరిశీలించారు. ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే పంట పొలాల్లోని వరద నీటి ఉద్ధృతిని, పంటలకు జరిగిన నష్టాన్ని స్వయంగా పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను, పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. తుఫాను కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం తరఫున తక్షణ సహాయం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని సమగ్రంగా అంచనా వేయాలని సూచించారు.

నష్టానికి సంబంధించిన వివరాలతో ప్రభుత్వానికి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు అండగా ప్రభుత్వం ఉంటుందని, నష్టపోయిన పంటల వివరాలను అధికారులు సక్రమంగా నమోదు చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ పర్యటనలో రెవెన్యూ డివిజనల్ అధికారి, మండల రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు సిపిఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి

- క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి .
- డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.

ప్రతి ఒక్కరూ సి పి ఆర్ పై అవగాహన కలిగి ఉండాలని వ్యాయామం తప్పనిసరిగా చేయాలని అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ సహకోసాధికారి రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు అలై మంజుల ఆధ్వర్యంలో ఉచిత సిపిఆర్ అవగాహన సదస్సు మరియు ఉచిత మధుమేహ పరీక్షలు నిర్వహించడం జరిగింది .ఈ సిపిఆర్ అనేది కార్డియో పలమనరి రెసిస్టేషన్ అని అంటారు అయితే ముఖ్యంగా ఏదైనా ఎక్కడైనా రోగి స్పృహ కోల్పోయినప్పుడు ఊపిరి ఆడకపోయినప్పుడు అటువంటి పరిస్థితుల్లో మనం ఈ చాతి పై భాగంలో అదుము తూ ఒక 20 నిమిషాలు 25 నిమిషాల పాటు ఈ ప్రక్రియ కొనసాగిస్తూ మధ్య మధ్యలో నోటితో ఊపిరిని అందించే ప్రక్రియను ఈ సి పి ఆర్ అంటారు అలాగే వెంటనే ఈ ప్రక్రియ మొదలుపెట్టే ముందే మనం 108కి ఎమర్జెన్సీ అంబులెన్స్ సర్వీసెస్ కి ఫోన్ చేసి చెప్పాల్సి ఉంటుంది ఈ విధంగా చేయడం వల్ల పదిమందిలో కనీసం ఒకటే రెండు ప్రాణాలైనా మనం కాపాడు కలిగిన వారు అవుతాము అంచేత ప్రతి ఒక్కరు ఈ సిపిఆర్ పై అవగాహన కలిగి ఉంటే మనం ఎక్కడైనా బయటకు వెళ్ళినప్పుడు. ప్రతి ఒక్కరికి తెలియటం వల్ల ఎందుకంటే ఎక్కడ దారిలో యాక్సిడెంట్లు అయితే మనకు తెలియదు అక్కడ నిష్ణాతుల ఎవరు కూడా ఉండరు కాబట్టి ప్రతి ఒక్కరు అవగాహన ఉంటే ఇది దీని వల్ల మనం తోటి వ్యక్తి ప్రాణాన్ని కాపాడిన వారము అవుతామని ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వరరావు చెప్పారు అలాగే సుమారు 45 మందికి మధుమేహ పరీక్షలు ఉచితంగా చేయడం కూడా జరిగింది కార్యక్రమంలో అధ్యక్షులు మంజుల మరియు వరలక్ష్మి నాగమణి సుమంత్ క్లబ్ కోశాధికారి కొత్త శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ వారధి

### వాడపాలెంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రజాదర్బార్



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి సత్వర పరిష్కారం చూపించడంలో ప్రజాదర్బార్ కార్యక్ర మం వారధిగా నిలుస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం వాడపాలెంలోని ఎమ్మెల్యే కార్యాల యంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ఆయన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మొత్తం 22 వినతులు అందగా, వాటిలో పలు సమస్యలను సంబంధి త అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి పరిష్కరించారు. మిగిలిన వినతులను కూడా నిర్లక్ష్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా ప్రజాదర్బార్ ద్వారా నేరుగా సమస్యలు తెలియజేసే అవకాశం కల్పిస్తున్నామని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. ప్రతి అర్జీకి ప్రాధాన్యం ఇచ్చి పరిష్కారం జరిగే వరకు అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆయన సూచించారు.

## అక్టోబర్ 1 మధ్యాహ్నం నుండి పింఛన్ల పంపిణీ

-జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి.



ప్రజాభూమి బ్యూరో-ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లాలో అక్టోబర్ నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ అక్టోబర్ 1వ తేదీ మధ్యాహ్నం నుండి ప్రారంభం కానుంది. జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మునిసిపల్ కమిష నర్లు, ఎంపీడీఓలతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. జాతీయ బ్యాంకు ఉద్యోగులు ఈ నెల 28 నుండి 30 వరకు సమ్మెలో ఉంటున్నం దున, అక్టోబర్ 1వ తేదీ ఉదయం బ్యాంకుల నుండి నగదు ఉపసంహరించి, అదే రోజు మధ్యా హ్నం నుండి పంపిణీ చేస్తారు. అక్టోబర్ 1వ తేదీన పింఛను తీసుకోలేని వారికి అక్టోబర్ 3వ తేదీన అందజేస్తారు. సచివాలయ, ఇతర ప్రభుత్వ సిబ్బంది ద్వారా లబ్ధిదారుల ఇళ్ల వద్దనే పింఛన్ల ను పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పింఛనుదారులు ముందస్తుగా ఇళ్ల వద్ద అందుబాటులో ఉండాలని కలెక్టర్ కోరారు. ఈ సమీక్షా సమావేశంలో డీఆర్డీఏ పీడీ టి.విజయలక్ష్మి, డీపీఓ మల్లికార్జునరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రాజ్యాధికారం సాధించాలి

-ఐక్యవేదిక ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలంతా ఐక్యంగా ఉండి రాజ్యాధికారం సాధించే దిశగా ముందుకు సాగాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం ఏలూరులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో సీనియర్ దళిత బహుజన నాయకుడు నేతల రమేష్ బాబు అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలిజా, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ రిటైర్డ్ డీఐజీ లంక వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్వతంత్రంగా పోటీ చేసి రాజకీయ ప్రాతినిధ్యం సాధించాలని కోరారు. ఏలూరు నగర మేయర్ పదవిని బీసీ లేదా ఎస్సీ వర్గాలకు కేటాయించాలని, అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసేవారిపై, ఆయన విగ్రహాలను అవమానపరిచే వారిపై చర్యలు తీసుకునేలా చట్టాలు చేయాలని డిమాండ్ చేశారు. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. అక్టోబర్ 3న ఏలూరు ఫైర్‌స్టేషన్ సెంటర్‌లోని డీసీఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నూకపెయ్యి సుధీర్, పల్లెం ప్రసాద్, కాపుదాసి రవి, ఉక్కుసూరి గోపాలకృష్ణ, లక్కోజి గోపి, సిహెచ్ బాబ్జి, పీఎస్ఆర్ విటల్, పాము సామ్యూల్, ఇనపనూరి జగదీష్, చిలకపాటి డింపుల్, గొల్ల కిరణ్, చింతా మహాలక్ష్మడు, కొల్లేరు సంఘ నాయకుడు కేవీఆర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. వివిధ కుల సంఘాలకు చెందిన సుమారు 100 మంది నాయకులు సమావేశానికి హాజరయ్యారు.

## బిజెపి శ్రేణులు అంగన్వాడీ కేంద్రాలు పరిశీలన.



ప్రజా భూమి ప్రతినిధి-రామచంద్రపురం.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి అధ్యక్షులు అడబాల సత్యనారాయణ పిలుపు మేరకు, సేవా సంకల్ప మహోత్సవం, మాన్యశ్రీ నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు నెలరోజుల కార్యక్రమంలో భాగంగా, జిల్లాలో ఉన్న అన్ని అంగన్వాడీ సెంటర్ల వివరాలు తెలుసుకుని కేంద్రానికి పంపనున్నారు, ఈ కార్యక్రమ జిల్లా కన్వీనర్ తలాటం అమ్మాజీ సహకన్వీనర్ సలాది శేఖర్ తొలుత బిజెపి పార్టీ సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా వారి చిత్రపటమునకీ పూలమాలతో నివాళులు అర్పించారు, తదుపరి రామచంద్రపురం నియోజవర్గంలో అంగనవాడి ఉత్సవం ప్రారంభించారు అంగన్వాడి సెంటర్స్, అద్దంపల్లి, భీమక్రోసుపాలెం, వట్రపూడి మరియు బాలాంతరం వెళ్లి అంగన్వాడీ టీచర్స్, ఆయాలను సత్కరించారు అక్కడ పిల్లలకి ఇచ్చే ఆహార గురించి వివరంగా తెలుసుకుని ఇంకా మెరుగైన సేవలు ఎలా అందాలి పిల్లలు పెరగాలంటే ఇంకా ఏం చేయాలో వివరాలు తీసుకొని రిపోర్టు తయారుచేసి జిల్లా పార్టీకి మరియు ప్రభుత్వానికి పంపవలసి ఉందన్నారు అందుకు అంగన్వాడి ఆయాలు మరియు టీచర్స్ సరి అయిన రిపోర్టు అందజేయాలని కోరారు ఈ కార్యక్రమం పదిరోజులు పాటు జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుందని తెలియజేసారు.

## రామచంద్రపురంలో వందేమాతరం గీతాలాపన.




ప్రజా భూమి ప్రతినిధి-రామచంద్రపురం

వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంపూర్ణ గీతాలాపన కార్యక్రమం రామచంద్రపురం పట్టణంలో నిర్వహించారు మేరకు శుక్రవారం విద్యా భారతి న్యూఢిల్లీ వారు అఖిల భారత స్థాయిలో 11 గంటలకు స్థానిక విజ్ఞాన భారతి పాఠశాల ప్రధాన ఆచార్య వి వెంకన్న బాబు పర్యవేక్షణలో లయన్స్ కల్యాణ మండపం నందు సుమారు 236 మంది పాల్గొని వందేమాతర గీతాలాపన చేసారు. కార్యక్రమానికి అధికారిగా బి .వీరభద్ర రాజు , అధ్యక్షులుగా టీ రాఘవ రాజు , సాక్షిగా పి వి ఎస్ ప్రసాద్ , సంయోజకలుగా సీతా దేవి వ్యవహరించినారు. విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

శనివారం 26 సెప్టెంబరు 2026


## స్పెషల్ ఆఫీసర్ గా సిడిపిఓ చల్లా లలితమ్మ బాధ్యతల స్వీకరణ..



ప్రజా భూమి శింగనమల

శింగనమల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా సిడిపిఓ చల్లా లలితమ్మ బాధ్యతలను స్వీకరించారు. గురువారంతో మండల పరిషత్ పాలకవర్గ పదవీకాలం ముగిసింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సింగనమల మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా సిడిపివో చల్లా లలితమ్మ బాధ్యతలను స్వీకరించారు . ఎంపీడీవో భాస్కర్, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ అభివృద్ధి అధికారులు, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు

## మర్యాదపూర్వకంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ని కలిసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



ప్రజా భూమి శింగనమల

అనంతపురం ఆర్అండ్బీ గెస్ట్ హౌస్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శింగనమల నియోజకవర్గానికి సంబంధించిన బీసీ సంక్షేమ అంశాలపై మంత్రి సవిత తో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ చర్చించారు. ముఖ్యంగా నార్పల మండలంలో ఎంజేబీ పాఠశాల (ఎం జె పి) నూతన పాఠశాల మంజూరు, బీసీ కమ్యూనిటీ హాళ్ల ఏర్పాటు, బీసీ సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధి, అవసరమైన సౌకర్యాల కల్పన తదితర అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలోని బీసీ విద్యార్థులు, యువత, ప్రజలకు మరింత మెరుగైన విద్యా, సంక్షేమ సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కోరారు.

## జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ బాధ్యతల స్వీకరణ..



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ బాధ్యతలను స్వీకరించారు. గురువారంతో జిల్లా పరిషత్ పాలకవర్గ పదవీకాలం ముగిసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అనంతపురము జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ బాధ్యతలను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నాం..ఎమ్మెల్యే అమిలినేని


### సంక్షేమానికి నాంది పలికింది టీడీపీ పార్టీనే స్థానిక సంస్థల జిల్లా ఇంచార్జ్ ఏరాసు ప్రతాప్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

సంక్షేమ పథకాలను ఏఒక్కరికో లేదా ఏదో ఒక పార్టీకి మాత్రమే కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొనగ, రెండు రూపాయలకు కిలో బియ్యం అందించి పేదలను ఆనాడు ఆదుకున్నది అన్న ఎన్టీఆర్ అయితే ఆ సంక్షేమం ఎక్కడా ఆగకుండా నేడు వికలాంగులకు ట్రై స్కూటీలు అందించిన నాయకుడు చంద్రబాబు నాయుడుని మాజీ మంత్రి, అనంతపురం జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జ్ ఏరాసు ప్రతాప్ రెడ్డి పేర్కొనగ, విభిన్న ప్రతిభా వంతులు కూడా సామాన్యులతో పాటు తమ పనులు తాము చేసుకునేలా వారికి కూటమి ప్రభుత్వం ట్రై స్కూటీలో అందించారని జిల్లా టీడీపీ అధ్యక్షులు పూల నాగరాజు పేర్కొన్నారు. నేడు ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభా వంతులు వయోవృద్ధుల సహాయ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలోని కమిటీ పారదర్శకంగా అర్హులైన వారిని ఎంపిక చేయగా నేడు ప్రజావేదిక నందు పది మంది విభిన్న ప్రతిభా వంతులకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, మాజీ మంత్రి స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా ఇంచార్జ్ ఏరాసు ప్రతాప్ రెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూల నాగరాజు, విభిన్న ప్రతిభా వంతులు, వయో వృద్ధుల సహాయ సంస్థ అధికారులు, టీడీపీ నాయకుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడుపుతున్నారని, ఎక్కడా కూడా అర్హులకు అన్యాయం జరగకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, మా కళ్యాణదుర్గం ప్రాంతంలో ఎంతో మంది వైసీపీ కార్యకర్తలకు ముఖ్యమంత్రి సహాయనిధి అందించడమే కాకుండా నేడు పంపిణీ చేసిన ట్రై స్కూటీలలో కూడా ఇద్దరు వైసీపీ కార్యకర్తలకు అందించామని మాకు పార్టీలు ముఖ్యం కాదని కేవలం అర్హత ఉన్న వారికి అందించి వారికి అండగా ఉండాలనే లక్ష్యం మాదని అన్నారు. అంతే కాకుండా ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించిన ఈ ప్రాంత ప్రజలకు ఋణపడి ఉంటానని అన్నారు.

## నార్పలను కరువు మండలంగా ప్రకటించాలి



ప్రజా భూమి నార్పల

తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నార్పల మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించి రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం సచివాలయ అధికారి శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. జిల్లా రైతుసంఘం అధ్యక్షుడు డి. చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ.. పంటలు ఎండిపోతుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వ్యవసాయ పనులు లేక కూలీలు వలసలు వెళ్తున్నారని తెలిపారు. వెంటనే కరువు సహాయక చర్యలు చేపట్టి పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, ఉపాధి హామీ పనులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గంగాధర్, రైతుసంఘం మండల కార్యదర్శి లలితమ్మ, రామాంజి, రైతులు భయన్న, వెంకటరాముడు, సంజీవరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ చైర్పర్సన్‌గా ఐదేళ్ల పదవీ కాలం విజయవంతం బోయ గిరిజమ్మ





ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం జిల్లా పరిషత్ చైర్పర్సన్గా ఐదు సంవత్సరాల పదవీ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఆత్మీయ వీడ్కోలు సభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లాలోని జడ్పీటీసీ సభ్యులందరినీ శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. అదే విధంగా విజయవంతమైన ఐదేళ్ల పాలన పూర్తి చేసుకున్నందుకు గాను జిల్లాలోని జడ్పీటీసీలు, జడ్పీ సీఈఓ, డిప్యూటీ సీఈఓలు, పరిపాలనా సిబ్బంది అంతా కలిసి చైర్పర్సన్ బోయ గిరిజమ్మని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ బోయ గిరిజమ్మ గారు మాట్లాడుతూ, తనకు ఈ ఉన్నతమైన అవకాశాన్ని కల్పించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, తన గెలుపునకు సహకరించిన ఆత్మకూరు మండల ప్రజానీకానికి, సహచర జడ్పీటీసీలకు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఐదేళ్ల పాలనలో సిబ్బంది సమస్యల పరిష్కారానికి, జిల్లా సమగ్రాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చినట్లు ఆమె పేర్కొన్నారు. ఉద్యోగులకుకారుణ్య నియామకాలు, పదోన్నతులు జిల్లా పరిషత్ చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేశామని ఆమె తెలిపారు. కారుణ్య నియామకాలు మొత్తం 180 మందికి ఉద్యోగాలు కల్పించి ఆయా కుటుంబాలకు అండగా నిలిచారు (జూనియర్ అసిస్టెంట్లు - 67, టైపిస్టులు -- 43, ఆఫీస్ సబార్డినేట్లు -- 70) (ప్రతీశీఏశీఱశీఱం): 301 ఉద్యోగులకు గౌరవప్రదంగా ప్రమోషన్లు కల్పించారు (గూా నుండి ఫీఱూా -- 32, సీనియర్ అసిస్టెంట్ నుండి ఊఎ.ఫీఱూా - 48, సీనియర్ అసిస్టెంట్ నుండిూూా - 42, జూనియర్ అసిస్టెంట్ నుండి సీనియర్ అసిస్టెంట్ --112, రికార్డ్/ల్యాబ్ అసిస్టెంట్ నుండి జూనియర్ అసిస్టెంట్ --12, ఆఫీస్ సబార్డినేట్ నుండి డ్రైవర్ - 2, ఆఫీస్ సబార్డినేట్ నుండి రికార్డ్/ల్యాబ్ అసిస్టెంట్ -- 53). రూ. 129.53 కోట్ల జిల్లా పరిషత్ నిధులతో అభివృద్ధి పనులు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల సమగ్ర ప్రగతి కోసం సాధారణ నిధులు (రూ. 24.12 కోట్లు), 15వ ఆర్థిక సంఘం నిధులు (రూ. 105.41 కోట్లు) కలిపి మొత్తం రూ. 129.53 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు వెల్లడించారు. రోడ్ల నిర్మాణం, మరమ్మతులు: రూ.39.19 కోట్లు తాగునీటి సౌకర్యాలు రూ. 64.64 కోట్లు సీసీ డ్రైన్లు: రూ. 11.18 కోట్ల కల్వర్టుల నిర్మాణం: రూ. 5.79 కోట్లు అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి: రూ. 59 లక్షలు ఇతర అభివృద్ధి పనులు: రూ. 7.58 కోట్లు పదవి అనేది ప్రజలకు సేవ చేయడానికి దక్కిన బాధ్యతమాత్రమేనని, పదవీ కాలం ముగిసినప్పటికీ భవిష్యత్తులోనూ ఎల్లప్పుడూ ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి, జిల్లా అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని బోయ గిరిజమ్మ స్పష్టం చేశారు. జిల్లా ప్రథమ పౌరురాలిగా సేవ చేసే భాగ్యం దక్కినందుకు గర్విస్తున్నానని, సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు, జిల్లా ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## పోలీసుల సేవలు సమాజానికి ఎంతో ఆదర్శం

### త్వరలో 2,050 ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టులు భర్తీ-బిసి వెల్ఫేర్, చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ

### సమాజంలో శాంతిభద్రతలను కాపాడుతూ ప్రజలకు రక్షణ కల్పించడం పోలీసుల సేవలు మరువలేనివి సింగనమల ఎమ్మెల్యే బండారు






ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం


పోలీసులు శాంతిభద్రతలు కాపాడుతూ ప్రజలకు నిరంతరం రక్షణ కల్పించడం వారి సేవలు సమాజానికి ఎంతో ఆదర్శమని బిసి వెల్ఫేర్ మరియు చేనేత జౌళి శాఖ మంత్రి, సవితమ్మ పేర్కొన్నారు. శుక్రవారం బుక్కరాయసముద్రం మండలం, జంతులూరు లోని 14వ బెటాలియన్ నందు ఌఙ్ఞా, ఎస్ సి టి పి సి, 2025-26 బ్యాచ్ పాసింగ్ అవుట్ పెరేడ్ కార్యక్రమానికి బిసి వెల్ఫేర్ మరియు చేనేత జౌళి శాఖ మంత్రి, సవితమ్మ ముఖ్యఅతిథిగా, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను 14వ బెటాలియన్ కమాండెంట్ ప్రభు కుమార్ పుష్పగుచ్చాలు అందించి వేదికపైకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం అత్యంత కష్టతరమైనదని, పగలు-రాత్రి, ఎండ-వాన తేడా లేకుండా విధులు నిర్వర్తించడం పోలీసుల నిత్యజీవితంలో భాగమన్నారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడుతూ ప్రజలకు రక్షణ కల్పించడమే కాకుండా, తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కుటుంబ బాధ్యతలను సమన్వయపరచడం ఎంతో సవాలుగా ఉంటుందని పేర్కొన్నారు. సమాజం ప్రశాంతంగా నిద్రపోతుందంటే అక్కడ పోలీస్ వ్యవస్థ బలంగా ఉన్నట్లు అర్థమన్నారు. కష్టం వచ్చినా భయం వచ్చిన పండగలు వచ్చిన ప్రజలు పోలీసుల కోసం చూస్తారని పక్కన పోలీసు ఉంటే ప్రశాంతంగా గుండెల మీద చెయ్యి వేసుకుని కాలం గడుపుతామన్నారు. ఇది పోలీసులపై ప్రజలకు ఉన్న నమ్మకమన్నారు. ఏ ఉద్యోగానికైనా ఒక టైం ఉంటుంది కానీ పోలీసులు ఎప్పుడూ 24 గంటలు ఉద్యోగంలోనే ఉంటారన్నారు. అనుబంధాలు సంతోషాలు ఆనందాలు అన్ని వదులుకొని సమాజం కోసం పోలీసులు రేయింబవళ్లు పనిచేస్తుంటారని అందుకే పోలీసులు అన్నా... ఖాకీ దుస్తులు అన్నా నాకు ఎంతో గౌరవం అన్నారు. సరిహద్దుల్లో ఉన్న సైనికుడు దేశ అంతర్గత శత్రువులతో నిరంతరం తలబడేది పోలీసు ఒక్కడే అన్నారు. ప్రస్తుతం 187 మంది పోలీసు శిక్షణను విజయవంతంగా పూర్తి చేసి ఋఖ్ఱంఱఅర్ర ాఞ్ ఋఖ్ఱ్ఱీఱవ లో పాల్గొనడం జరిగిందని మీరు మీ తల్లిదండ్రులు ఈ సమాజం గర్వపడేలా బాధ్యతలు నిర్వర్తించాలన్నారు. ట్రైనీ కానిస్టేబుల్ లకు ఇచ్చే స్టైఫండ్ పెంచడం జరిగిందని గతంలో రూ.4,500 ఇస్తే కూటమి ప్రభుత్వం స్టైఫండ్ ను ఏకంగా రూ.12,000 లకు పెంచడం జరిగిందన్నారు. పోలీసుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం భద్రతకు అధిక ప్రాధాన్యం కల్పిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6,100 పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. త్వరలో 2,050 ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేయనున్నామన్నారు. కానిస్టేబుల్ నుంచి డిజిపి స్థాయి అధికారి వరకు రూ.20 లక్షల నుంచి రూ.45 లక్షల వరకు బీమా కవరేజ్ ఇస్తున్నామన్నారు. పోలీసులకు టీఏ, డీఏ, మెడికల్ రీయంబర్స్మెంట్ బకాయిలు చెల్లిస్తున్నామని ఈ నెలలోనే రెండు డిఏ లు కూడా చెల్లించడం జరిగిందన్నారు. 70, 75 ఏళ్లు నిండిన రిటైర్డ్ ఉద్యోగులు కుటుంబ పెన్షనర్లకు క్వాంటం పెన్షన్ ను పునరుద్ధరించామన్నారు. 14వ బెటాలియన్ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సమక్షంలో ఈ కార్యక్రమం జరగడం ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. కూటమి ప్రభుత్వం పోలీసుల గౌరవం పెంచేలా చర్యలు తీసుకుని వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం సింగనమల ఎమ్మెల్యే శ్రావణి మాట్లాడుతూ తొమ్మిది నెలల కఠినమైన ఇండక్షన్ శిక్షణ విజయవంతంగా పూర్తి చేసి ప్రజలకు సేవ చేయడానికి పోలీస్ శాఖలోకి అధికారికంగా అడుగుపెడుతున్న ట్రైనీ పోలీసులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. పోలీస్ యూనిఫామ్ కేవలం ఒక ఉద్యోగానికి గుర్తింపు కాదని అది బాధ్యతకు, క్రమశిక్షణకు ధైర్యానికి ప్రజాసేవకు ప్రతీక అన్నారు. యూనిఫామ్ ధరించిన ప్రతి ఒక్కరూ సమాజంలో శాంతి భద్రతలను కాపాడటంతో పాటు సామాన్య ప్రజల్లో భద్రతాభావాన్ని కల్పించాల్సిన బాధ్యతను కలిగి ఉంటారన్నారు. ప్రజలతో పోలీసుల సంబంధం కేవలం చట్టం అమలుతో మాత్రమే పరిమితం కాకూడదని ప్రజల సమస్యలను ఓపికగా వినడం బాధితులకు భరోసా కల్పించడం మహిళలు పిల్లలు వృద్ధులు, బలహీనవర్గాలకు రక్షణ కల్పించడం కూడా పోలీసుల బాధ్యతలో భాగమన్నారు. ఈ రోజుల్లో మహిళలు, బాలలపై, సైబర్ నేరాలు, డ్రగ్స్ ట్రాఫిక్ సమస్యలు వంటి అనేక కొత్త సవాళ్లు పోలీస్ వ్యవస్థ ముందున్నాయని మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా మీరు నిరంతరం మీ నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. చట్టం ముందు అందరూ సమానంగా ఎలాంటి ఒత్తిడిలకు ప్రలోభాలకు లోను కాకుండా రాజ్యాంగం చట్టం పోలీస్ శాఖ నియమ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలన్నారు. మీ తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు శిక్షణ ఇచ్చిన అధికారులు ఈరోజు మీపై ఎంతో గర్వపడుతున్నారు. మీ విజయానికి వారి త్యాగం మీ కృషి మీ శిక్షకుల మార్గదర్శకత్వం కారణం ఈ సందర్భంగా మీ తల్లిదండ్రులకు శిక్షణ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎస్ సి టి పి సి-2026 బ్యాచ్ లో శిక్షణ పూర్తి చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముందు ముఖ్య అతిథులు పోలీసుల గౌరవ వందనం స్వీకరించి పెరేడ్ ను పరిశీలించారు. అనంతరం వివిధ విభాగాలలో ప్రతిభ కనపరిచిన పోలీసులకు మొమెంటోలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ కేశవరెడ్డి, డీఎస్పీ వెంకటశివారెడ్డి, ట్రైనింగ్ ఇన్‌చార్జ్ అసిస్టెంట్ కమాండెంట్ మహబూబ్ బాషా, ట్రైనింగ్ ఆర్ఐలు నాగేంద్ర, రాము, ట్రైనింగ్ ఆర్ఎస్ఐలు, ఇన్‌స్పెక్టర్లు, ఇతర అధికారులు, వీఐపీలు, పోలీసు అధికారులు మరియు సిబ్బంది, శిక్షణార్థుల కుటుంబ సభ్యులు, అసోసియేషన్ ప్రెసిడెంట్ తలారి పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులు అందరూ తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం




పాఠశాల విద్యార్థులు అందరూ తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం జిల్లా గుంతకల్లు మండలం నాగసముద్రం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ ఆరోగ్య సమస్యలు మరియు రక్తహీనత నుంచి పిల్లలను కాపాడేందుకు ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలను వేసుకోవాలని సూచించారు. విరేచనాలు వంటి ఆరోగ్య సమస్యల వల్ల పిల్లలు తరచూ బడికి దూరమవుతుంటారని, సరైన పోషకాహారం శరీరానికి అందించి, మంచి ఎత్తు, బరువు మరియు బలం పెరగాలంటే ఈ మాత్రలు వేసుకోవడం అత్యంత అవసరం అన్నారు. ఉపాధ్యాయులు మరియు ఆరోగ్య సిబ్బంది సమక్షంలో ప్రతి విద్యార్థికి వ్యక్తిగతంగా మాత్రలు అందించి, వారు వేసుకునేలా (మింగేలా) చూస్తారని, ఎవరూ కూడా మాత్రలను పక్కన పడేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటారని, ఈ మాత్రల వల్ల ఎటువంటి ఇబ్బంది ఉండదని, ఇవి సురక్షితమైనవన్నారు. పిల్లలు చదువుతో పాటు క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ వంటి క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలని, పాఠశాలలో అందించే మధ్యాహ్న భోజనాన్ని బాగా తిని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్, డివిజనల్ డెవలప్మెంట్ అధికారి జి.ఎన్.ఎస్.రెడ్డి, ఇంచార్జి తహసీల్దార్ పుణ్యవతి, ఎంపీడిఓ దేవదాసు, ఆర్బికే పిఓ డాక్టర్ విష్ణుమూర్తి, మెడికల్ ఆఫీసర్ నవీన్ కుమార్, ఎంఈఓ, పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## 12వ పీఆర్సీ కమిషన్‌ను వెంటనే నియమించాలి పెండింగ్‌లో ఉన్న డీఏ, పీఆర్సీ బకాయిలను చెల్లించాలి:

### -ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటసుబ్బయ్య




ప్రజా భూమి నార్పల

సెప్టెంబర్ 25: 12వ పీఆర్సీ కమిషన్‌ను వెంటనే నియమించడంతో పాటు ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలు, పాత పీఆర్సీ బకాయిలను తక్షణమే చెల్లించాలని ఏపీటీఎఫ్ 1938 రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. వెంకటసుబ్బయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నార్పల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏపీటీఎఫ్ 1938 మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ.. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. 2018 నుంచి 2025 వరకు పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలతో పాటు పాత పీఆర్సీ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు.

## స్త్రీశక్తికి అనుగుణంగా 4 వేల కొత్త బస్సులు ఇవ్వాలి

ప్రజాభూమి ప్రతినిధి,పుట్టపర్తి: స్త్రీశక్తి పథకంతో పెరిగిన ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా రాష్ట్రంలో తక్షణమే 4 వేల కొత్త ఆర్టీసీ బస్సులు సమకూర్చాలని ఏపీ పీటీడీ (ఆర్టీసీ) ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పుట్టపర్తిలోని అబ్దుల్ కలాం ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన శ్రీ సత్యసాయి జిల్లా ఇ.యు. జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. బస్సులతో పాటు డ్రైవర్లు, కండక్టర్లు, ఇతర సిబ్బందిని పెంచాలని, ఆర్టీసీలో ఖాళీగా ఉన్న సుమారు 15 వేల పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీయే కొనుగోలు చేసి సిబ్బందితో నడపాలని డిమాండ్ చేశారు. యూనియన్ పట్ల ఆకర్షితులై ఇతర యూనియన్ లకు చెందిన హిందూపురం, పుట్టపర్తి, కదిరి, మడకశిర డిపోలకు చెందిన మొత్తం 20 మంది ఎంప్లాయిస్ యూనియన్‌లో చేరారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి సి. నబీరసూల్, కడప జోన్ జోనల్ కార్యదర్శి ఎన్. రాజశేఖర్, జోనల్ అధ్యక్షుడు పి.ఎస్. ఖాన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.బి. నాగార్జునరెడ్డి, జిల్లా అధ్యక్షుడు జి.వై.పి.రావు, జిల్లా కార్యదర్శి కుంచపు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. సుమారు 300 మంది ప్రతినిధులు హాజరయ్యారు.



# ప్రతి అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ ఉత్సవాలు

### - లబ్ధిదారులకు సేవలపై అవగాహన కల్పించిన సీడీపీవో సునీత





ప్రజాభూమి, వేంపల్లె

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 7 వరకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఐసీడీఎస్ వేంపల్లె ప్రాజెక్టు సీడీపీవో వి.సునీత తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం స్థానిక పట్టణంలోని గాండ్ల వీధి, బక్కన్నగారిపల్లి గ్రామంలో 1, 2 అంగన్వాడీ కేంద్రాల్లో ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పౌష్టికాహారం, ప్రీస్కూల్ విద్య, పిల్లల ఎదుగుదల పర్యవేక్షణ తదితర సేవలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సీడీపీవో సూచించారు. పిల్లల బరువు, ఎత్తు కొలతలు, పోషణ, ఆరోగ్యం, యోగా, ప్రీస్కూల్ కార్యక్రమాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి మాతృ వందన యోజన కింద మొదటిసారి గర్భవతులకు రూ.5 వేలు, రెండోసారి ఆడపిల్లకు జన్మనిచ్చిన మహిళలకు రూ.6 వేలు ఆర్థిక సహాయం అందుతుందని సీడీపీవో వి.సునీత తెలిపారు. అర్హులైన వారు ఈ పథకంలో నమోదు చేసుకోవాలని సూచించారు. మిషన్ వాత్సల్య స్పాన్సర్‌షిప్ పథకం ద్వారా తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల చదువు కోసం నెలకు రూ.4 వేల చొప్పున ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు. కార్యక్రమంలో లబ్ధిదారులు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పొందుతున్న సేవలపై తమ అనుభవాలను పంచుకున్నారు. ప్రీస్కూల్ పిల్లలకు రైమ్స్, ఆటల ద్వారా కార్యక్రమాలు నిర్వహించి చురుకుగా పాల్గొన్న పిల్లలకు బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మ, బీజేపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతు సుమన్, బీజేపీ మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, సునీల్, సౌభాగ్యలక్ష్మి, మాజీ ఎంపీటీసీ మణిగోపాల్ రెడ్డి తదితరులు బహుమతులు అందజేశారు. ఉత్తమ సేవలు అందిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులను వారు సత్కరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఆయా, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, మహిళలు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిచెన్‌లో రుచికరమైన, పరిశుభ్రమైన భోజనం అందించాలి- డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి

### - 18 పాఠశాలల్లో 1,958 మంది విద్యార్థులకు భోజనం



ప్రజాభూమి, వేంపల్లె

మండలంలోని డొక్కా సీతమ్మ స్మార్ట్ కిచెన్ ద్వారా విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందించాలని డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్, పులివెందుల నియోజకవర్గ ప్రత్యేక అధికారి రాజ్యలక్ష్మి సూచించారు. శుక్రవారం ఆమె స్మార్ట్ కిచెన్‌ను పరిశీలించి భోజన తయారీ, నాణ్యత, పరిశుభ్రతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు. వేంపల్లె మండలంలోని 18 పాఠశాలలకు చెందిన 1,958 మంది విద్యార్థులకు స్మార్ట్ కిచెన్ ద్వారా భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తున్నారని అభినందించారు. విద్యార్థులకు నిర్ణీత సమయానికి భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భోజనం తయారీలో పరిశుభ్రతతో పాటు నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ శ్రీనివాసులు, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటేశ్వరరావు, మండల సమాఖ్య కార్యదర్శి షబ్రూన్, స్మార్ట్ కిచెన్ మేనేజర్ కవిత, డిస్పాచ్ మేనేజర్ కమల, సీసీ రెడ్డయ్య, అకౌంటెంట్ వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలకు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ




ప్రజాభూమి,పులివెందుల


పులివెందుల పట్టణంలోనిప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల పులివెందుల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ అండ్ టు ఆధ్వర్యంలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా స్థానిక కళాశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ యు శ్రీనీత,శ్రీనివాసులు రెడ్డి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవిద్యార్థులకు నులిపురుగుల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కో వడం, పరిశుభ్రమైన ఆహారం,తాగునీటి ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. అనంతరం ఆరోగ్య సిబ్బంది సూచనల మేరకు విద్యార్థుల కు నులిపురుగుల నివారణ మాత్రలను అందించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. శ్రీనివాసులు మాట్లాడుతూ, విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యలో మెరుగైన ఫలితాలు సాధించగలరని తెలిపారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు.కార్యక్రమాన్ని విజయవం తంగా నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# పోటీ పరీక్షల అభ్యర్థులకు శుభవార్త - గ్రంథాలయాలకు కొత్త పుస్తకాలు

### పులివెందులలో ఆన్ డిమాండ్ పుస్తకాలను ప్రారంభించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ దాసరి భానుప్రకాష్

ప్రజాభూమి, పులివెందుల:

జిల్లాలోని అన్ని శాఖా గ్రంథాలయాలకు పాఠకులు, నిరుద్యోగ యువత కోరిన విధంగా పోటీ పరీక్షల పుస్తకాలను కొనుగోలు చేసి అందజేస్తు న్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దాసరి భాను ప్రకాష్ తెలిపారు. శుక్రవారం పులివెందుల శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఆన్ డిమాండ్ కింద కొనుగోలు చేసిన పోటీ పరీక్షల పుస్తకాలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన పుస్తకాలను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంత విద్యార్థులు వేల రూపాయలు వెచ్చించి పుస్తకాలు కొనే అవసరం లేకుండా గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు.రాబోయే రోజుల్లో మరిన్ని అధునాతన స్టడీ మెటీరియల్స్, దిన, మాస పత్రికలను జిల్లాలోని అన్ని గ్రంథాలయాలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు.ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎస్. అమీరుద్దీన్, సీనియర్ అసిస్టెంట్ పి. రాజకుమార్, గ్రేడ్-2 లైబ్రేరియన్ ఎ. కృష్ణ కిషోర్ రెడ్డి, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.



# అంత్యోదయ స్ఫూర్తితోనే వికసిత భారత్ నిర్మాణం

### - సమాజంలోని చిట్టచివరి వ్యక్తికి సంక్షేమ పథకాలు అందించడమే అంత్యోదయ లక్ష్యం

### - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్



ప్రజాభూమి, వేంపల్లె

జనసంఘ్ వ్యవస్థాపకుడు, బీజేపీ సిద్ధాంతకర్త పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ అందించిన అంత్యోదయ స్ఫూర్తితోనే వికసిత భారత్ నిర్మాణం సాధ్యమవుతుందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరి ప్రసాద్ అన్నారు. దీనదయాల్ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక పట్టణంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ ఏకాత్మ మానవతావాద సిద్ధాంతాలను ప్రతిపాదించి దేశానికి ఎనలేని సేవలు చేసిన మహనీయుడు దీనదయాల్ ఉపాధ్యాయ అని కొనియాడారు. సమాజంలోని చిట్టచివరి వ్యక్తికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే అంత్యోదయ లక్ష్యమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ అంత్యోదయ స్ఫూర్తితో సుపరిపాలన అందిస్తున్నారని తెలిపారు. సబ్ కా సాత్.. సబ్ కా వికాస్.. సబ్ కా విశ్వాస్.. సబ్ కా ప్రయాస్ స్ఫూర్తితో జీఎస్టీలో సంస్కరణలు చేపట్టి అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు లక్ష్మిరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, మండల అధ్యక్షుడు రంగారెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రవియాదవ్, మునగల చంద్ర, ముద్ది శివకృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చౌడేశ్వరి దేవికి విశేష పూజలు - ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణం బ్రాహ్మణపల్లి రోడ్డు సమీపంలోని చౌడమ్మ వీధిలో కొలువైన శ్రీశ్రీశ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానంలో శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు.అమ్మవారికి ప్రీతికరమైన శుక్రవారం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ స్వామి ఆధ్వర్యంలో సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, కుంకుమార్చన, మహా మంగళ హారతి నిర్వహించారు. అనంతరం అమ్మవారు విశేష అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 10.30 గంటలకు సామూహిక కుంకుమార్చన పూజలు జరిగాయి.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహ కులు రాజేంద్రప్రసాద్, అర్చకులు ప్రవీణ్ స్వామి మాట్లాడుతూ శుక్రవారం, మంగళవారం, పౌర్ణమి, అమావాస్య రోజుల్లో 108 ప్రదక్షిణలు చేసి అమ్మవారిని వేడుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకమని తెలిపారు. పూజలు చేయించుకోవాలనుకునే భక్తులు ఆలయ అర్చకులను సంప్రదించాలని కోరారు.

# సమాజ సేవకు ప్రోత్సహించడమే ఎన్ఎస్ఎస్ ఉద్దేశం - ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ఎన్ఎస్ఎస్ డే



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్-1 మరియు యూనిట్-2 ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డాక్టర్ బి. శ్రీనివాసులు అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్




కమిషనర్ తనూజ హాజరై విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు. ఎన్ఎస్ఎస్ యొక్క ప్రధాన లక్ష్యం "నేను కాదు, నీవు" అనే సేవా భావాన్ని విద్యార్థుల్లో పెంపొందించడమేనని అన్నారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు పాఠ్యపుస్తక జ్ఞానంతో పాటు సమాజం పట్ల బాధ్యత, సేవాభావం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, మానవతా విలువలను నేర్పిస్తుందని తెలిపారు. సమాజంలోని సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారంలో విద్యార్థులు భాగస్వాములు కావడమే ఎన్ఎస్ఎస్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పరిశుభ్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, రక్తదానం, మొక్కల పెంపకం, అక్షరా స్యత, మహిళా సాధికారత వంటి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించారు.వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ యు. శ్రీనిత మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన చుట్టూ ఉన్న సమాజాన్ని మెరుగుపరచడానికి ఒక చిన్న అడుగు వేయాలని, ఒక మొక్క నాటడం, అవగాహన కల్పించడం వంటి చిన్న చర్యలే పెద్ద సామాజిక మార్పుకు దారితీస్తాయని అన్నారు.

# పోరుమామిళ్లలో అంగన్‌వాడీ టీచర్లకు ఘన సన్మానం

### ఘనంగా అంగన్వాడీ ఉత్సవం





ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని పోరుమామిళ్ల మండలం రామాయపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సీడీపీఓ లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాగేంద్ర ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లను ఘనంగా సన్మానించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ఎదుగుదలతో పాటు విద్యాభివృద్ధికి అంగన్‌వాడీ టీచర్లు అందిస్తున్న సేవలు ఎంతో కీలకమని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందించడం, చిన్నారుల ఎదుగుదలను పర్యవేక్షించడం, విద్యకు పునాది వేయడం వంటి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మన సుబ్బరాయుడు హాజరయ్యారు. కార్యక్రమంలో బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నారిశెట్టి సుప్రజ, జిల్లా అధికార ప్రతినిధి నారోజు రమణ చారి, బద్వేల్ టౌన్ అధ్యక్షుడు దరిశెట్టి వెంకటసుబ్బయ్య రాయల్, అంగన్‌వాడీ సమన్వయకర్త మనోహర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు చెన్నయ్య, బ్రహ్మయ్య, తమ్మిశెట్టి రమణ, కార్యదర్శి మోహన్ రెడ్డి, జనసేన నాయకుడు రమణయ్య, నాగిరి, ఇమ్రాన్ షేక్, ఓబీసీ మోర్చా నాయకుడు శ్రీను, యువ నాయకుడు భరత్, మహిళా నాయకురాలు ధనలక్ష్మి, వెంకటేష్, రామాయణపు సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. సూపర్ వైజర్ లు మాధవి, చంద్రకళ, హరిప్రియ, రత్నకుమారి తదితరులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. అంగన్‌వాడీ సిబ్బంది సేవలను గుర్తించి సన్మానించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.



# తిరుమలేశుడి ఆలయ రహదారిపై ముళ్లపొదలు తొలగించాలి



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని బ్రాహ్మణపల్లి, మొహిద్దిన్ సాహెబ్ పల్లె, ముమ్మడి గుంటపల్లె గ్రామాలకు చెందిన భక్తులు వెళ్లే అతి పురాతన తిరుమలేశుడి ఆలయ రహదారి ముళ్లపొదలు, పిచ్చిమొక్కలతో పూర్తిగా కప్పుకుపోయిందని చిన్న సుబ్బారెడ్డి తెలిపారు. శుక్రవారం సిద్ధవటంలో మండల అభివృద్ధి అధికారి ఫణి రాజకుమారికి వినతిపత్రం సమర్పించారు. శాఖరాజుపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 175లో కొండ ప్రాంతంలో ఉన్న తిరుమలేశుడి ఆలయానికి వెళ్లే రహదారి ప్రస్తుతం కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో భక్తులు స్వామివారి దర్శనానికి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అధికారులు స్పందించి రహదారిని శుభ్రం చేసి, ముళ్లపొదలు, పిచ్చిమొక్కలను తొలగించాలని కోరారు.

# రైతులకు ఉచితంగా మొక్కల పంపిణీ



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని కడప--చెన్నై జాతీయ రహదారి సమీపంలోని రాజీవ్ స్మృతి వనంలో రైతులకు వివిధ రకాల మొక్కలను పంపిణీ చేస్తున్నట్లు కడప ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. రైతులు తమ పంట పొలాల్లో మొక్కలు పెంచేందుకు ఆసక్తి ఉంటే పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు సమర్పించి అవసరమైన మొక్కలను పొందవచ్చన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, విద్యాసంస్థలకు కూడా మొక్కలు అందిస్తున్నట్లు తెలిపారు. నర్సరీలో శ్రీగంధం, ఎర్రచందనం, జామ, ఉసిరి, వేప, వెదురు, ఎలిమినార్, గుల్‌మొహర్, నిద్రగన్నేరు తదితర రకాల లక్షకు పైగా మొక్కలను పెంచుతున్నట్లు వివరించారు. పి.కొత్తపల్లి, బొగ్గిడివారిపల్లె గ్రామాలకు చెందిన రైతులు శివారెడ్డి, చిన్నంశెట్టి రామకృష్ణుడు తమ పొలాల్లో సాగు చేసేందుకు 500కు పైగా ఎర్రచందనం మొక్కలను తీసుకెళ్లినట్లు తెలిపారు. మొక్కల పెంపకం ద్వారా రైతులకు భవిష్యత్తులో అదనపు ఆదాయం లభించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎన్జీవో గంగయ్య, రైతులు పాల్గొన్నారు.

# బిన్-బ్యాగ్‌పై అవగాహన

### - చెత్త నిర్వహణ, పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన

### - ఎంపీడీవో కె. శివారెడ్డి



ప్రజాభూమి, చక్రాయపేట

మండలంలోని చిలేకాంపల్లి, సురభి గ్రామ పంచాయతీల్లో శుక్రవారం బిన్-బ్యాగ్, స్వచ్ఛ రథంపై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో కె. శివారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో శోభారాణి, పంచాయతీ కార్యదర్శి బి. విజయ్‌కుమార్ నాయక్ పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో చెత్త నిర్వహణ, పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించడమే కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. ఇళ్లలో పేరుకుపోయే వ్యర్థాలను తడి, పొడి చెత్తగా వేరు చేసి క్లాప్ మిత్రలకు అందించాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపీడీవో శివారెడ్డి కోరారు. స్వచ్ఛ రథ సేవలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శిల్పారామంలో కోలాటాల సందడి - ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ప్రదర్శన

ప్రజాభూమి, పులివెందుల

ప్రపంచ పర్యాటక దినోత్సవం-2026 ను పురస్కరించుకుని పులివెందుల శిల్పారామంలో ఈ నెల 27న ప్రత్యేక కోలాట ప్రదర్శన నిర్వహించనున్నట్లు సాంస్కృతిక కార్యక్రమాల ఇన్‌చార్జి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విశ్వనాథ్ రెడ్డి, శిల్పారామం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.నంది అవార్డు గ్రహీత శ్రీ సత్యసాయి కోలాట బృందం ఆధ్వర్యంలో మాస్టర్ ఆర్. సువర్ణ నేతృత్వంలో సుమారు 40 మంది కళాకారులు ఈ సంప్రదాయ కోలాట ప్రదర్శన ఇవ్వనున్నట్లు వారు పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ జానపద కళలు, సంస్కృతి, సంప్రదాయాలను పర్యాటకులకు పరిచయం చేయడంతో పాటు, మరుగున పడుతున్న సంప్రదాయ కళారూపాలను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని తెలిపారు.శిల్పారామాన్ని సందర్శించే పర్యాటకులకు రాష్ట్ర సాంస్కృతిక వైభవాన్ని ప్రత్యక్షంగా ఆస్వాదించే అవకాశం కల్పించేందు కు ఈ ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. స్థానిక ప్రజలు, పర్యాటకులు, కళాభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# రోటరీ పురంలో వెలిగిన వీధిలైట్లు - చీకటికి చెక్ పెట్టిన మున్సిపల్ కమిషనర్



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధి రోటరీ పురంలో కొంతకాలంగా వీధిలైట్లు వెలగక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయా న్ని టీడీపీ నాయకులు మహమ్మద్ రఫీ, ఇనయతుల్లా మున్సిపల్ కమిషనర్ తనూజ దృష్టికి తీసుకెళ్లారు.స్పందించిన కమిషనర్ రోటరీ పురంలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని వెంటనే వీధిలైట్లు ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆదేశాల మేరకు శుక్రవారం మున్సిపల్ సిబ్బంది వీధిలైట్లను ఏర్పాటు చేశారు.ఈ సంద ర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్నారని, కమిషనర్ వార్డుల్లో పర్యటించి సమస్యలు పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు.

# బిలియన్ లైఫ్ కేర్ తొలి ఉత్పత్తిని ఎంపీ అవినాష్ రెడ్డికి అందజేసిన శశికాంత్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

బిలియన్ లైఫ్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో తయారైన తొలి ఉత్పత్తిని కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డికి వైఎస్సార్‌సీపీ కడప జిల్లా ఉపాధ్యక్షులు డి.వి. శశికాంత్ రెడ్డి శుక్రవారం అందజేశారు.ఎంపీ నివాస ప్రాంగణంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి ప్రొడక్ట్ ను అందించారు. ఈ సందర్భంగా కంపెనీ కార్యకలాపాలు, ఉత్పత్తుల తయారీ ప్రక్రియ, సంస్థ భవిష్యత్ ప్రణాళికలకు సంబంధించిన వివరాలను శశికాంత్ రెడ్డి ఎంపీకి వివరించారు. కంపెనీకి సంబంధించిన పలు అంశాలపై ఎంపీ అవినాష్ రెడ్డి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇప్పటివరకు గూడూరు నియోజకవర్గంలో 8.19 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ -ఎమ్మెల్యే సునీల్ కుమార్ వెల్లడి

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
ముఖ్యమంత్రి సహాయనిధి 29వ విడత 122 చెక్కులను లబ్ధిదారులకు క్యాంప్ కార్యాలయం నందు పంపిణీ చేస్తూ గూడూరు నియోజకవర్గంలో రెండేళ్లలో 1232 మందికి 8 కోట్ల 19 లక్షల 87 వేల 322 రూపాయలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వంది- డాక్టర్ పాశం సునీల్ కుమార్ గారు. అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేసుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 58 లక్షల 4 వేల 837 రూపాయలు- 122 చెక్కులను పంపిణీ చేసిన గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు మరియు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశం సునీల్ కుమార్.





గూడూరు పట్టణం లబ్ధిదారుల వివరాలు....
కూరపాటి వెంకట సుబ్బారెడ్డి ,పెల్లెటి వారి వీడి,90153
కోసూరు పురుషోత్తం మరణం జ/శీ కోసూరు సంపూర్ణ ,గమల్ల పెలం,136473
పమజ్జీ శ్రీలక్ష్మి ,అశోక్ నగర్,25920
ఉకంటి లక్ష్మణ రావు ,నరసింగరావు పేట,53584, పలవారి సరోజ ,జనకిరామ్ పేట,121329, పర్వతారెడ్డి వెంకట రమణా రెడ్డి ,ధుర్జటి నగర్,122313, అలకుంట గోవిందమ్మ ,జెఎన్ఆర్ కాలనీ,30000
కడియాల వెంకటేశ్వర్లు ,తూర్పు వీధి,24761
కామంపతి జయమ్మ ,మాలవ్య నగర్,84124
లేబూరు వెంకట రమణమ్మ ,గాంధీ నగర్,28920, బండారు నీలవతి ,చవటపాలెం,25920, గుధి మనేమ్మ , అరుంధతి పాలెం,28920
తుపిలి యష్మిత్ చైల్డ్ జ/శీ తుపిలి జీవిత, ఈవిఆర్ పల్లి,42515, కొచ్చెర్ల ఉదయ లక్ష్మి ,రాజా వీధి,60000,పురిని రవీంద్ర ,పిఎస్ఆర్ పార్క్,50000,మట్టింపతి ప్రతాప్ ,నలజాలమ్మ వీధి,20524,రసపుత్ర జ్యోతి బాయి ,ఐసిఎస్ రోడ్డు,125000,దోనిపర్తి చెంగయ్య ,పిఎస్ఆర్ పార్క్,92843,వనువులేటి సుధాకర్ ,రాణిపేట,32787,రాపూరు రత్నం ,ఇందిరమ్మ కాలనీ,25166,
గద్దం ప్రియ ,రాజా వీధి,17000,
గూడూరు రూరల్ మండలం లబ్దిదారుల వివరాలు..., షేక్ రియాజ్ , దివిపాలెం గ్రామం,52324, ఉడా.సంపూర్ణమ్మ, మెకనూరు గ్రామం,28920, షేక్ రియాజ్ , అయ్యవారి పాలెం గ్రామం,49811, కోసూరు కమలమ్మ , మెకనూరు గ్రామం,25920, తిరునమల్లి వెంకటేశ్వర్లు , పోటుపాలెం గ్రామం,20000
వెంపులూరు సుప్రియ , పోటుపాలెం గ్రామం,61572, కోవురు బీబమ్మ , విందురు గ్రామం,33941, కోవూరు సంధ్యమ్మ , విందురు గ్రామం,25437, దాసినేని సీనయ్య , పగడలపల్లి గ్రామం,60180
బిట్రగుంట సుబ్బరత్నమ్మ , కొండగుంట గ్రామం,28920
పెద్దిబోయిన మునీర్ , వేదిచెర్ల గ్రామం,20000
మంగళపురి ప్రభాకర్ , వేదిచెర్ల గ్రామం,15000
ఉగ్గుముడి అనురాధ , చెన్నూరు గ్రామం,56441, అల్లం సునీత , నాయుడుపాలెం గ్రామం,28920
గజ్జల హైమవతి , కందలి గ్రామం,23920
బుజ్జ అలేఖ్య , గొల్లపల్లె గ్రామం,23920
బినబోయిన జ్యోతి , సంతదాను వల్లి గ్రామం,35028, షేక్ ఆశిక్ , విందురు గ్రామం,31500, ఆత్మకూరు మల్లింకొండయ్య , చెన్నూరు గ్రామం,154902, పాండి వీర స్వామి చెన్నూరు గ్రామం,107753,కుంచాల వెంకటమ్మ , వెంకనూరు గ్రామం,28400,పెరికాల వెంకటేశ్వర్లు , మంగళపూరు గ్రామం,32100
ఈంద్ర రామనమ్మ, నెర్నూరు గ్రామం,28400
మొగిలి వెంకట రమణమ్మ , కందాలి గ్రామం,25920కటకం ఈశ్వరయ్య , కొమ్మనెటూరు గ్రామం,73300
చిల్లకూరు మండలం లబ్ధిదారుల వివరాలు....
కొండేటి సురేష్ , చిల్లకూరు గ్రామం,37100
సచల వరగయ్య , చిల్లకూరు గ్రామం,101777
బోలిగిలి కిషోర్ , తీపనూరు గ్రామం,33941
నన్నం అనిత , తిక్కవరం గ్రామం,100000
యానమాల రమణయ్య , చెడిమల గ్రామం,25005, యల్లసిరి మస్థానమ్మ ,యెరురు గ్రామం,23920, గోవిందు మస్థానమ్మ గారు, ముత్యాలపాడు గ్రామం,23000, బొమిడి రాకేష్, రామరెడ్డి పాలెం గ్రామం,26218
పోలుకురు వేణు మురళి , వల్లిపెడు గ్రామం,50190, చల్లా మస్తానయ్య , తోనుమల గ్రామం,37292, వెంపులూరి రామదేవి, చిల్లకూరు గ్రామం,23920, చెరెడ్డి సుబ్బరాఘవ రెడ్డి , పరిచెరల్ వారి పాలెం విలేజ్,52284
షేక్ జమీర్ బాషా , పరిచెరల్ వారి పాలెం విలేజ్,30787, షేక్ కరిమున్నిస , పరిచెర్ల వారి పాలెం విలేజ్,30400, శ్రీపతి పద్మావతి , తీపనూరు గ్రామం,29525, సుకథోటి ప్రభాకర్ , చింతవరం గ్రామం,69411, నెల్లిపూడి రామయ్య , మోమిడి గ్రామం,71664
కోట మండలం మండలం లబ్ధిదారుల వివరాలు.... కోసన శేషమ్మ , తిమ్మనాయుడు పాలెం గ్రామం,41084, ఉదయగిరి మాధవి, జరుగుమల్లి గ్రామం,30400
కావలి విమల , తిమ్మనాయుడు పాలెం గ్రామం,28920, సతుకుమతి ఆది శేషారెడ్డి , పుచలపల్లి గ్రామం,105558
కోమరి కృష్ణవేణి , యమదిన్నెపాలెం గ్రామం,28920, షేక్ హసీనా , కోట గ్రామం,30400, కట్టా కోటేశ్వర రావు , లక్ష్మణ కండ్రిగా గ్రామం,30000
డంపాల జాన్సీ రాణి , వాంజివాక గ్రామం,28920, టి వింధ్య , కోట గ్రామం,129887, డంపాల కృష్ణమ్మ , కోట గ్రామం,28400, డంపాల కోటమ్మ , కోట గ్రామం,33941, యకసిరి సుభాసిని, చెందోడు గ్రామం,28000, షేక్ ఖుర్షీద్ , చంద్ర శేఖరపురం గ్రామం,18609
యనతి రంగమ్మ , కొత్తపాలెం గ్రామం,30028
బిక్కి మమత, కొత్తపాలెం గ్రామం,28920
కలతురు మహిత, కొత్తపాలెం గ్రామం,28920
దాన భాగ్యమ్మ, కొత్తపాలెం గ్రామం,28920
రాయపాటి నాగురయ్య,కొత్తపాలెం గ్రామం,11200, మరుబోయిన ప్రసాద్ , నెల్లూరు పల్లి కొత్తపాలెం గ్రామం,56870
కొండాపురం వెంకట జితేంద్ర బాబి , నెల్లూరు పల్లి కొత్తపాలెం గ్రామం,20688,కల్పన స్వప్న , నెల్లూరు పల్లి కొత్తపాలెం గ్రామం,28920
నున్న వరలక్ష్మి , జరుగుమల్లి గ్రామం,22000
మల్లపు విజయ లక్ష్మి , వెంకన్న పాలెం గ్రామం,24100, అదేపుడి వసంత, వెంకన్న పాలెం గ్రామం,28920, కోకుర్ల గౌరి , వెంకన్న పాలెం గ్రామం,23920, రోయ్యాల నవీన్ , కార్లపూడి గ్రామం,25000
వాకాడు మండలం లబ్ధిదారుల వివరాలు...
షేక్ జిలోకా బీ , తిరుమూరు గ్రామం,28920
దార శిరీష , కొండూరు గ్రామం,28920
పూనమాలి సుబ్రహ్మణ్యం , నెల్లిపూడి గ్రామం,37205, బట్ట యల్లమ్మ , బుడిదలవాగు గ్రామం,30400
కొండూరు రత్నమ్మ , కొండపురం గ్రామం,23920, నెల్లూరు నాగయ్య , వాకాడు గ్రామం,60495, షేక్ షకీలా , వాకాడు గ్రామం,30786, రౌతు చంద్రయ్య , వాలమేడు గ్రామం,42227, యల్లడి బాబు , మదవపురం గ్రామం,109058, దుడ్డి విజయమ్మ , ముట్టెంబక గ్రామం,35000, పాండి కోటయ్య , ముట్టెంబక గ్రామం,38258
గురుస్వామి చిమలమర్రి , రవిగుంటపాలెం గ్రామం,45000, యరమతి అనుష్ కుమార్ , తిరుమూరు గ్రామం,71900,రుద్రకోట రాజమ్మ, సిద్ధిగుంట పాలెం గ్రామం, 28920,ఇంగిలాల వుయ్యలయ్య , నెల్లిపూడి గ్రామం,112072
చిట్టమూరు మండలం లబ్ధిదారుల వివరాలు.... ఎగ సుప్రజ , చిట్టమూరు గ్రామం,25920,అంపల్లి శ్రీమహాలక్ష్మి , యల్లాసిరి గ్రామం,28400,పురిని సునీత , తిమ్మారెడ్డి వాగు గ్రామం,30400
మన్నెమల సుభాషిణి, మన్నెమల గ్రామం,30400, నెల్లూరు నాగమణి ,గుణపాడు గ్రామం,33603, షేక్ కధర్ బాషా , యాకాసిరి గ్రామం,92737, కలతూరు పరంధామ రెడ్డి , మెట్టు గ్రామం,40180
పకాల ధనుంజయ , మోలకలపూడి గ్రామం, 42641, బురగ శ్రీ హర్ష , మోలకలపూడి గ్రామం,60000, నల్లమక రాజేశ్వరి ,గుణపాడు గ్రామం,35786, పంత్రాంగం అరునమ్మ, మల్లం గ్రామం,28920
యెగుమాదిరి సుమతి , మల్లం గ్రామం,28920
చిరమణ రాఘవయ్య , జంగలవల్లి గ్రామం,95837, శ్రీరామ్ మస్తానమ్మ మరణం జ/శీ శ్రీరామ్ నాగరాజు , కలగుర్తిపాడు గ్రామం,122292
షేక్ శైల భాను , కోగిలి గ్రామం,32255
పుచ్చలవల్లి రవీంద్రారెడ్డి , మెట్టు గ్రామం,50000, గంద్రోతు వెంకట సూర్య చంద్రరావు , కొట్టవల్లె లియాగ్రామ్ గ్రామం,154228, ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యే ని సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా సునీల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ ఉత్సవం



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
అంగన్వాడీ ఉత్సవం ఐసిడిఎస్ గూడూరు ప్రాజెక్ట్ పరిధిలోని తిలక్ నగర్ అంగన్వాడి కేంద్రం నందు అంగన్వాడీ ఉత్సవం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ఉదయం తల్లులకు పిల్లలకు అంగన్వాడీ కార్యకర్త జి రాదామని స్వాగతం పలికి ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సిహెచ్ సంపూర్ణమ్మ హాజరై గర్భిణీలకు బాలింతలకు పిల్లలకు అందించే సేవలు వివరాలు తెలిపారు మరియు పోషణ ప్రదర్శన నిర్వహించినారు పోషకాహార పదార్థాలు సమానాలు స్థానిక ఆహార పదార్థాలు ప్రదర్శించారు ప్రభుత్వ పథకాలు అవగాహన పోషణ ట్రాకర్ ఇతర పథకాలపై అవగాహన కల్పించారు ఆరోగ్యశాఖ సిబ్బంది ఏఎన్ఎం ఆశా వర్కర్ అవగాహన కల్పించి ముఖాముఖి లబ్ధిదారులతో నిర్వహించారు అంగన్వాడీ సేవలు మీకోసంఅనే నినాదంతో రంగ రంగ వైభవంగా ముగింపు జరిగినది రెండవ రోజు పోషణ ఆరోగ్యం మరియు బాలల కార్యక్రమాలు మూడవరోజు ఈ సి సి ఈ మరియు పిల్లల ప్రతిభ ముగింపు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు అంగన్వాడీ కార్యకర్త జి రాదామని తెలిపారు పై కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ మస్తానయ్య హెల్త్ అసిస్టెంట్ నూర్ ఏఎన్ఎం సునీత కుమారి ఆశ లీలావతి మహిళా పోలీస్ ఎం విజయలక్ష్మి మరియు గర్భవతులు బాలింతలు టి హెచ్ ఆర్ పిల్లల తల్లులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

**-దేశాభివృద్ధికి దీనదయాళ్ ఉపాధ్యాయ సేవలు చిరస్మరణీయం**

**-బీజేపీ పట్టణ అధ్యక్షుడు కే. దయాకర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు బాలకృష్ణ నాయుడు**



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
గూడూరు పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను గూడూరు అర్బన్ బీజేపీ అధ్యక్షుడు కే. దయాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా దీనదయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గూడూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు కే. దయాకర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు బాలకృష్ణ నాయుడు మాట్లాడుతూ, దీనదయాళ్ ఉపాధ్యాయ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. దీనదయాళ్ ఉపాధ్యాయ భారతీయ జనసంఘ్ అభివృద్ధికి విశేష కృషి చేశారని, ఆయన ప్రవచించిన అంత్యోదయ, ఏకాత్మ మానవతావాద సిద్ధాంతాలు సమాజంలోని చివరి వ్యక్తి అభ్యున్నతికి మార్గదర్శకంగా నిలిచాయని పేర్కొన్నారు. సమాజంలోని పేదలు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని పిలుపునిచ్చారు. దీనదయాళ్ ఉపాధ్యాయ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, దేశాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శులు బాలకృష్ణ గౌడ్,ఎం రవీంద్ర,ఉపాధ్యక్షులు ఐ. సురేష్ బాబు,గుమ్మడి శ్రీనివాసులు,కోశాధికారి నిరంజన్,ఓబీసీ మోర్చా అధ్యక్షులు కటికాల సురేష్, సి హెచ్ మస్తాన్ ,మహిళా మోర్చా అధ్యక్షులు బాలమణి,ఎస్సీ మోర్చా అధ్యక్షులు మధుసూదన్,మహిళా నాయకులు గుంజి భవాని, ఉమ తదితరులు పాల్గొనారు.

## దర్గా నాలుగు రోడ్ల కూడలిలో ప్రమాదకరంగా కాలువ

**-సేఫ్టీ ఏర్పాట్లు లేకపోవడంతో విద్యార్థులు, చిన్నారుల్లో ఆందోళన**



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
గూడూరు పట్టణంలోని దర్గా నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న కాలువ ప్రమాదకరంగా మారింది. నాలుగు రోడ్లు కలిసే ప్రధాన కూడలి కావడంతో నిత్యం వాహనాల రాకపోకలు అధికంగా ఉంటాయి. దీనికి తోడు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో ఈ మార్గాన్ని వినియోగిస్తున్నారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే చిన్నారులు ఇదే కూడలి వద్ద బస్సులు ఎక్కడం, దిగడం చేస్తుండటంతో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. బస్సుల కోసం వేచి ఉండే సమయంలో కాలువకు సమీపంలోనే విద్యార్థులు, చిన్నారులు నిలబడాల్సి వస్తుండటంతో ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలువకు సరైన రక్షణ గోడలు, బారికేడ్లు, హెచ్చరిక సూచికలు వంటి భద్రతా ఏర్పాట్లు లేకపోవడం ప్రమాదాన్ని మరింత పెంచుతోంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో కాలువ సరిహద్దులు స్పష్టంగా కనిపించకపోవడంతో వాహనదారులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని ప్రజలు చెబుతున్నారు. నాలుగు రోడ్ల కూడలి కావడంతో వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉండటం, అదే సమయంలో విద్యార్థులు బస్సులు ఎక్కేందుకు, దిగేందుకు ఇక్కడికి రావడం వల్ల చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారితీసే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించకుండా ముందుగానే అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కాలువకు ఇరువైపులా రక్షణ బారికేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు, అవసరమైన చోట రక్షణ గోడ నిర్మించి, బస్సులు ఎక్కే--దిగే ప్రాంతంలో విద్యార్థుల భద్రతకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే కాలువను పరిశీలించి, విద్యార్థులు మరియు వాహనదారుల భద్రతకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

## ఎంఎస్ ఎం ఈ పార్కుకు అనువైన స్థలం ఇదే

**- ఏపీఐఐసీ డిప్యూటీ కలెక్టర్ విజయ భాస్కర్ రెడ్డి**



ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రాపురం
మండలంలోని అనుపల్లి పంచాయతీ, ఉప్పలివంక సమీపంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఎంఎస్ఎం ఈ పార్కుకు అనువైన స్థలమని ఏపీఐఐసీ డిప్యూటీ కలెక్టర్ విజయ్ భాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అనుపల్లెలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పారిశ్రామిక వాడ స్థలాలను ఆయన పరిశీలించారు. అనుపల్లి పంచాయతీలో 473 ఎకరాలలో ఎం ఎస్ ఎం ఈ పార్క్ ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రెవెన్యూ అధికారులు ఎం ఎస్ ఎం ఈ పార్కు ఏర్పాటుకు పరిశ్రమల శాఖకు భూములు అప్పజెప్పిన వెంటనే అభివృద్ధి చేసి భారీ పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేయడం ద్వారా విశాలమైన రహదారులు, మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. భారీ పరిశ్రమలు ఏర్పాటు వల్ల స్థానిక ఉద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు విశాలమైన ప్రభుత్వ భూములు ఉన్నాయన్నారు. ఎం ఎస్ ఎం ఈ పార్క్ ఏర్పాటు స్థలాలలో డీకేటి పట్టాలు ఉండి, అనుభవంలో ఉన్న రైతులకు నష్టపరిహారం, లేదా ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూమిని కేటాయించడం జరుగుతుందన్నారు. పారిశ్రామికాభివృద్ధి కోసం స్థానిక ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఎం ఎస్ ఎం ఈ పార్క్ ఏర్పాటుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సర్వం సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ సర్వేయర్ సతీష్, తహశీల్దార్ యు. మధుసూదన్ రావు, స్వర్ణ గ్రామ సర్వేయర్ శశి కుమార్, స్థానిక టిడిపి నాయకులు గజ్జల మహేష్ రాయల్, బండి రమణారెడ్డి, గుర్రం దేవరాజులురెడ్డి, బండి విజయ్ కుమార్ రెడ్డి,, గుర్రం నరేష్, కె విజయభాస్కర్ రెడ్డి, జోహార్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ విద్యకై విద్యార్థులు ఉద్యమించాలి

**విద్యారంగాన్ని ధ్వంసం చేస్తున్న పాలక వర్గాలు - ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవాలి**

**ఎం.బ్రహ్మం, ప్రముఖ న్యాయవాది, పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు**





ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
కుల, మత అంతరాలు లేని వ్యవస్థకై, శాస్త్రీయ విద్యకై విద్యార్థులు ఉద్యమించాలని, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలని పౌర హక్కుల సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది ఎం.బ్రహ్మం అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నెల్లూరు నగర 17వ మహాసభలను శుక్రవారం నాడు స్థానిక కామ్రేడ్ జార్జిరెడ్డి- కామ్రేడ్ జంపాల హాల్ (కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాల సెమినార్ హాల్)లో నిర్వహించారు. ఈ మహాసభకుశాఖ నాయకులు ఫయాజ్, హర్షవర్ధన్ రెడ్డి, మస్తాన్, యస్వంత్ అధ్యక్షత వహించారు. ఈ మహాసభకు ముఖ్య వక్తగా హాజరైన ఎం. బ్రహ్మం ప్రసంగిస్తూ ప్రపంచ చరిత్రలో, భారత జాతీయోద్యమంలో విద్యార్థులు, యువత తమ జీవితాలను తృణ ప్రాయంగా అర్పించారని అన్నారు. షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్, అల్లూరి, ఆజాద్, కర్తార్ సింగ్ శరభ, ఉద్ధం సింగ్ వంటి విప్లవ వీరుల ఆశయాల వెలుగులో దేశభక్తియుత భావాలను పెంపొందించుకుని మరో స్వాతంత్ర పోరాటానికి విద్యార్థులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎందుకంటే నేడు మన దేశాన్ని సామ్రాజ్య వాద దేశాలకు తాకట్టు పెట్టారని అన్నారు. విద్యా, వైద్య రంగాలను ప్రైవేటికరణ, కార్పొరేటికరణ చేస్తున్నారని విమర్శించారు. అందరికి సమానమైన విద్య లేకుండా పోయిందని, కొనగలిగే స్థోమతను బట్టి విద్య దొరుకుతుందని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తుందని అన్నారు. నేడు మోడీ ప్రభుత్వం హిందుత్వ పాసిజాన్ని అమలు చేస్తుందని దానిలో భాగంగానే విద్యారంగంలోకి పురాణాలు, ఇతి హాసాలు, వేదాల సారంశాన్ని, మనువాద భావాజాలాన్ని తీసుకొచ్చి చరిత్రను, శాస్త్రీయ అంశాలను వక్రీకరిస్తున్నారని అన్నారు. శాస్త్రీయ విద్యకై, అందరికి సమానమైన విద్యకై ఉద్యమించాలని బ్రహ్మం పిలుపునిచ్చారు. ప్రగతిశీల శక్తులపై, మేధావులపై నిర్భందాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. సిపిఐ (ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డీపీ పోలయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి, నిరుద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటికరిస్తే ప్రభుత్వ ఉద్యోగాలు ఎక్కడ ఉంటాయని అన్నారు. బడా కార్పొరేట్, బహుళ జాతి కంపెనీలకు అనుకూలంగా పాలకుల విధానాలు ఉంటున్నాయని, సామాన్య, పేద వర్గాల ప్రజల గురించి మాటే లేదని విమర్శించారు. రైతాంగం, వ్యవసాయ కూలీలు, కౌలు రైతులు, కార్మికులు సంక్షోభంలో కూరుకు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో పేదరికం, ఆకలి చావులు, ఆత్మ హత్యలు పెరిగి పోయాయని అన్నారు. ధనిక, పేద తారతమ్యాలు లేని నూతన సమాజం కోసం విద్యార్థులు పోరాడాలని పోలయ్య అన్నారు. ఈ మహాసభలో శాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి శాఖ షారుక్ మాట్లాడుతూ పి డి ఎస్ యు గత 52 సంవత్సరాలుగా విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలను చేస్తుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కేజీ టు పీజీ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, చంద్రబాబు కూటమి ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాసభ ప్రారంభానికి ముందుశాఖ బిగిపిడికిలి జెండాను షారుక్ ఎగురవేశారు. శాఖ విద్యార్థి ఉద్యమంలో అమరులైన కామ్రేడ్స్ జార్జి రెడ్డి, జంపాల, శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్, రంగవల్లి, చేరాలు వంటి విప్లవ విద్యార్థి నేతలకు సంతాపం తెలియజేశారు.

నెల్లూరు నగర నూతన కార్యవర్గం ఎన్నిక

నెల్లూరు నగర అధ్యక్షులుగా పి. హర్షవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఫయాజ్, ఉపాధ్యక్షులుగా సంతోష్, ఆనంద్, సహాయ కార్యదర్శులుగా యస్వంత్, విష్ణు, కోశాధికారిగా పవన్ రెడ్డి, సభ్యులుగా మస్తాన్, అరుణ్, లతీఫ్ భాషా, హర్ష, అఖిల్ తో సహా 15 మందితో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభలో విద్యా రంగ సమస్యలపై పలు తీర్మానాలను చేయడం జరిగింది.

## సెల్ టవర్ నిర్మాణాన్ని అడ్డుకున్న ప్రజలు



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
గూడూరు పట్టణంలో స్థానిక బాలాజీ నగర్ పరిధిలోని రమణారెడ్డి లేఅవుట్‌లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జియో సంస్థ చేపడుతున్న సెల్ టవర్ నిర్మాణాన్ని స్థానిక ఫ్లాట్ల కొనుగోలుదారులు మరియు నివాసితులు తీవ్రంగా అడ్డుకున్నారు. మేము ఎంతో కష్టపడి, మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చి ఇక్కడ ఫ్లాట్లు కొనుగోలు చేశామని బాధితులు వాపోయారు. సొంతింటి కలను నెరవేర్చుకోవడానికి ఇక్కడ ఇల్లు నిర్మించుకోవాలని భావిస్తుంటే, ఉన్నపలంగా ఈ సెల్ టవర్ నిర్మించడం ఏంటని ప్రశ్నించారు. ఈ టవర్ వల్ల రేడియేషన్ ప్రభావం పడి, ఇక్కడ నివాసముంటున్న వృద్ధులు, చిన్న పిల్లలు అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. "మేమంతా మధ్యతరగతి వాళ్లం సార్.. రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితి. ఎంతో కష్టపడి ఇక్కడ ఫ్లాట్లు కొనుక్కున్నాం. ఇప్పుడు ఇక్కడ సెల్ టవర్ పెడితే రేడియేషన్‌తో పిల్లలు, పెద్దవాళ్లు ఎలా బతుకుతారు? వెంటనే ఈ నిర్మాణాన్ని నిలిపివేయాలి." తమ ఆరోగ్యాన్ని, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ ప్రైవేట్ టవర్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే స్పందించి జియో సెల్ టవర్ పనులను అడ్డుకోవాలని లేకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## టిడిపి ప్రభుత్వంలోని అంగన్వాడీ వర్కర్లకు జీతాలు పెంపు

**-ఎమ్మెల్యే సునీల్ కుమార్ వెల్లడి**



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
అంగన్వాడీ వర్కర్లకు టిడిపి ప్రభుత్వం లోనే జీతాలు పెంచడం జరిగిందని ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయని ప్రభుత్వం వాటిని పరిష్కరిస్తుందని చిన్న బిడ్డలను తమ బిడ్డలుగా అంగనవాడి వర్కర్లు ఎంతో ప్రేమగా చూసుకోవడం సంతోషం కలిగిస్తుందని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో అంగన్వాడి ఉత్సవం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ హాజరయ్యారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు గర్భిణీలకు సామూహిక సీమంతాలు అంగన్వాడీ టీచర్లను సన్మానించారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ అంగన్వాడీలకు ఏదైనా మేలు జరిగిందంటే అది టిడిపి ప్రభుత్వం లోనే అని అన్నారు గత వైసీపీ ప్రభుత్వంలో అంగన్వాడీలకు ఏమి చేయలేదని చిన్నపిల్లలను తల్లిదండ్రుల తర్వాత అంత ప్రేమగా అంగన్వాడీ వర్కర్లు చూసుకుంటారని మీ సమస్యలు ఇంకా కొన్ని ఉన్నాయని ప్రభుత్వం వాటిని పరిష్కరిస్తుందని వెల్లడించారు ఎక్కడైనా అధ్వానంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల వివరాలను తెలియజేస్తే త్వరలో నూతన బిల్డింగ్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు ఈ సమావేశంలో ఐసిడిఎస్ సిడిపిఓ రెహనా బేగం ,నాయకులు బిల్లు చెంచురామయ్య, మట్టం శ్రావణి, లీలావతి,అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## బొమ్మసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "డ్రగ్స్ వద్దు బ్రో" అవగాహన కార్యక్రమం

పజా భూమి ప్రతినిధి చిత్తూరు




చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, డ్రగ్స్ మరియు మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు శుక్రవారం బొమ్మ సముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "డ్రగ్స్ వద్దు బ్రో" అవగాహన కార్యక్రమాన్ని గుడిపాల ఎస్ఐ రామ్మోహన్ ఈగల్ టీంతో కలిసి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల శారీరక మరియు మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడటంతో పాటు, విద్యాభ్యాసం, భవిష్యత్తు మరియు కుటుంబ జీవితంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని వివరించారు. డ్రగ్స్ దుర్వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, గంజాయి వంటి మాదకద్రవ్యాల వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంపై కలిగే ప్రభావాల గురించి విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించడం జరిగింది. మత్తు పదార్థాల వినియోగం వల్ల కుటుంబం మరియు సమాజంపై కలిగే ప్రతికూల ప్రభావాలను విద్యార్థులకు వివరించడం జరిగింది. విద్యార్థులు డ్రగ్స్‌కు ఆకర్షితులు కాకుండా, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునివ్వడం జరిగింది. అలాగే "బ్రేక్ ది సైలెన్స్" కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించడం జరిగింది గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన ఎటువంటి సమాచారం తెలిసినా ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కు సమాచారం అందించాలని, సమాచారం అందించే వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేయడం జరిగింది.ఎన్ డి పి స్ చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, మాదకద్రవ్యాల కేసుల్లో చిక్కుకుంటే వారి విద్య, భవిష్యత్తు మరియు జీవితంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని వివరించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ, తమ స్నేహితులు మరియు పరిచయస్తులు కూడా మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ సెల్ సిబ్బంది, గుడిపాల పోలీస్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేనలో చేరిన శ్రీకాళహస్తి పట్టణ ప్రముఖులు

### జనసేనలో చేరిన సత్రవాడ ప్రవీణ్, మిద్దెల హరీ

ప్రజా భూమి ప్రతినిధి
శ్రీకాళహస్తి టౌన్



జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సమక్షంలో శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన ప్రముఖులు సత్రవాడ ప్రవీణ్, మిద్దెల హరీ జనసేన పార్టీలో చేరారు. పార్టీ సిద్ధాంతాలు, అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంపై విశ్వాసంతో పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ వారికి జనసేన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రజా సమస్యల పరిష్కారం, సమాజ సేవ, యువతకు ప్రాధాన్యత వంటి అంశాలతో ముందుకు సాగుతున్న జనసేనలో తాము భాగస్వాములు కావడం ఆనందంగా ఉందని సత్రవాడ ప్రవీణ్, మిద్దెల హరీ పేర్కొన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలో ప్రజలతో సత్సంబంధాలు కలిగిన వీరి చేరికతో జనసేన పార్టీకి మరింత బలం చేకూరుతుందని పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు. పార్టీలో నూతనంగా చేరిన సత్రవాడ ప్రవీణ్, మిద్దెల హరీలను జనసేన నాయకులు, కార్యకర్తలు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. వారి సేవా దృక్పథం, ప్రజలతో ఉన్న అనుబంధం పార్టీకి మరింత ఉపయోగకరంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జనసేన కుటుంబంలోకి నూతనంగా చేరిన వీరికి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలుకుతూ, ప్రజాసేవలో మరింత చురుగ్గా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## "అంగన్వాడి ఉత్సవం కార్యక్రమం"

ప్రజా భూమి ప్రతినిధి
రామచంద్రపురం






సేవా సంకల్పంలో భాగంగా రామచంద్రాపురం సెక్టార్‌లోని గంగిరెడ్డి పల్లి, పద్మవల్లిపురం అంగన్వాడి కేంద్రాల్లో శుక్రవారం "అంగన్వాడి ఉత్సవం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించి, తల్లులు, పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలు మరియు సేవలపై అవగాహన కల్పించారు. 1000 గోల్డెన్ డేస్, ఐవీఆర్ఎస్ కాల్స్, ఆర్ఎల్ఎం సందేశాలు, పీఎంఎంవైవై, ఏఐ ఈసీడీ స్క్రీనింగ్, పోషణ మాసోత్సవాలు, వైవిధ్య భరితమైన పౌష్టికాహారం, ఈసీఈఈ కార్యక్రమాల గురించి వివరించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా తల్లులు మరియు పిల్లలకు అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిసి సూపర్వైజర్ మనీలా, గంగిరెడ్డిపల్లి అంగన్వాడి కార్యకర్త ఎన్. శ్రావణి, పద్మవల్లిపురం అంగన్వాడి కార్యకర్త దేశమ్మ, తల్లులు మరియు పిల్లలు పాల్గొన్నారు.

## చెందోడు గ్రామ ప్రజలకు టీ.బీ. నిర్ధారణ పరీక్షలు

### ఎం.వి. రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,



కోట మండలం చెందోడు గ్రామంలో శుక్రవారం కోట మండలం చెందోడు గ్రామా నికి చెందిన ఎం.వి. రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో టి బి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. మండలంలోని చెందోడు గ్రామ ప్రజలందరికీ ముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు అందరికీ హ్యాండిల్ ఎక్స్రే ద్వారా టీబి పరీక్షలు నిర్ధారించేందుకు చెస్ట్ ఎక్సరే పరీక్షలు నిర్వహించి వ్యాధిగ్రస్తులను గుర్తించారు. వారికి ముందస్తు నిర్ధారణ పరీక్షలు చేపట్టి టీ.బీ వ్యాధిగ్రస్తులను గుర్తించారు. అనంతరం బీపీ పరీక్షలు చేపట్టారు. తదుపరి టీ బి నిర్ధారణ అయినవారికి గళ్ళ పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ అయితే వారికి టీ.బి కి అవసరమైన మందులు ఆరు నెలల పాటు ఉచితంగా అందజేస్తారు. నిర్ధారణ అయిన వారికి ఎంవి రావు ఫౌండేషన్ చేయూత పథకం కింద వారికి పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలామోహన్ కృష్ణ, కార్యదర్శి ఎం విజయలక్ష్మి,టి బి సూపర్వైజర్ గోవర్ధన్, ఫీల్డ్ కోఆర్డినేటర్ ఏడుకొండలు గ్రామస్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా ఇసుక తరలింపు

### టిప్పర్ స్వాధీనం.. ఇద్దరిపై కేసు నమోదు–ఎస్సై కే ప్రసాద్

ప్రజా భూమి శింగనమల



శింగనమల మండలంలోని జూలకలువ గ్రామంలో అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న టిప్పర్‌ను పోలీసులు గుర్తించారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో టిప్పర్ (AP39 WT 7179)లో ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి టిప్పర్ యజమాని రంగా రెడ్డి, డ్రైవర్ సుబ్బమ్మగారి నాగరాజు కుమారుడు ఉదయ్‌కుమార్ (25)పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇసుక రవాణాకు సంబంధించి అవసరమైన అనుమతులు లేకపోవడంతో టిప్పర్‌ను స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

## న్యాయవాదులకు గౌరవ జాతీయ పురస్కారం

### ఎం వి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు సత్కారాలు


ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,



కోట జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో శుక్రవారం మండల పరిధిలోని చెందోడు గ్రామానికి చెందిన విద్యా ప్రదాత, విశ్రాంత అధ్యాపకులు స్వర్గీయ శ్రీ ముప్పవరపు వెంకటేశ్వరరావు శ్రీమతి ఆదిలక్ష్మి గార్ల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఆధ్వర్యంలో న్యాయవాదులకు జాతీయ గౌరవ పురస్కారాలు నిర్వహించారు. కోట పట్టణానికి చెందిన జూనియర్ సివిల్ జడ్జి ఆవిర్భావం నుంచి న్యాయవాదిగా, కోట బార్ అసోసియేషన్ వ్యవస్థాపకుడిగా ఈ ప్రాంత వాసిగా బిజెపి నేతగా కక్షిదారులకు న్యాయాన్ని అందించే న్యాయవాదిగా పేరు గాంచిన సీనియర్ న్యాయవాది పెల్లేటి గోపాల్ రెడ్డి సేవలను గుర్తు చేసుకుంటూ ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ వారికి శాలువా మెమెంటో షీల్డ్ అందజేసి జాతీయ యంవి రావు ఫౌండేషన్ గౌరవ పురస్కారాన్ని అందజేశారు. వారికి సన్మానించిన అనంతరం సీనియర్ న్యాయవాదులు రామచంద్రయ్య, బాలచంద్ర, వెంకటేశ్వర్లు మధు లతోపాటు మొత్తం 15 మంది న్యాయవాదులకు ఎంవి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ గౌరవ పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ కత్తి మీద స్వాము లాంటిది న్యాయవాది వృత్తి కేసు గెలిచిన ఓడిన చివాట్లు తప్ప సత్కారాలు లేవని అలాంటిది మొట్టమొదటిసారిగా న్యాయవాది సేవలను గుర్తించి గౌరవ ఉపాధ్యాయుడు అధ్యాపకుడు స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు గారి పేరిట ఏర్పాటైన ఎం వి రావు ఫౌండేషన్ వ్యవస్థాపకులు లీలామోహన్ కృష్ణ తమను గౌరవించి సత్కరించడం అభినందనీయమని సీనియర్ న్యాయవాదులు అభినందన వర్షం కురిపించారు. న్యాయవాద వృత్తి గతంలో అన్న సామెతగా బతకలేని బడిపంతులు అన్న సామెత నేడు మా పరిస్థితి గుర్తొస్తుందని వారు అన్నారు. ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలామోహన్ కృష్ణ మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా నేటికి 12002వ కార్యక్రమంగా న్యాయవాదులకు సత్కారం చేయడం తమకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు. కోట కోర్టు ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమం కు ప్రముఖ న్యాయవాదులు అందరూ హాజరయ్యారు. సన్మానాన్ని అందుకున్న ప్రతి ఒక్కరూ ఎమ్ వి రావు ఫౌండేషన్ సేవలను గుర్తించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంవీ రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ కార్యదర్శి ఎం విజయలక్ష్మి సీనియర్ న్యాయవాదులు పెల్లేటి గోపాల్ రెడ్డి రామచంద్రయ్య తో పాటు రమణ, సురేష్, సూరి ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

## సింగపూర్ సీనియర్ మినిస్టర్ కాశీ విశ్వనాథన్ షణ్ముఖంకి స్వాగతం పలికిన ఎంజీఎం గ్రూప్ కుటుంబం

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తికి విచ్చేసిన సింగపూర్ సీనియర్ మినిస్టర్ మరియు ఆపద్ధర్మ ప్రధానమంత్రిగా ఉన్న కాశి విశ్వనాథన్ షణ్ముఖం శుక్రవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనార్థం విచ్చేసిన సందర్భంగా శ్రీకాళహస్తి ఎంజీఎం హాస్పిటల్స్ హెలిపాడ్ నందు ఆయన ల్యాండ్ అయిన సందర్భంగా శ్రీకాళహస్తి ఎంజిఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు మరియు ఆయన కుమారుడు డాక్టర్ గుడ్లూరు మయూర్ మరియు కోడలు ఐశ్వర్య లక్ష్మి ఆయనకు ఘనస్వాగతం పలికారు ఈ సందర్భంగా గతంలో 2014 మరియు 2015 సంవత్సరంలో మినిస్టర్ శ్రీకాళహస్తి వచ్చిన సందర్భంగా కొన్ని పాత జ్ఞాపకాలను గుర్తు చేస్తూ గతంలో ఎంజీఎం స్కూల్ పిల్లలతో ముఖాముఖీ కార్యక్రమం గురించి ఫోటో రూపంలో గుడ్లూరు మల్లికార్జున నాయుడు ఆయనకు అందించారు. అలాగే శ్రీకాళహస్తి ఎంజీఎం హోటల్ నందు పండించిన రుద్రాక్షలను మాలగా తయారుచేసి ఆయనకు అందించారు. అలాగే గుడ్లూరు మయూర్ గుడ్లూరు ఐశ్వర్య లక్ష్మి బొకేలతో ఆయనకు సాదర స్వాగతం పలికారు. తదనంతరం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం మినిస్టర్ టెంపుల్ సందర్శించిన అనంతరం ఎంజీఎం హాస్పిటల్ ని సందర్శించి హాస్పిటల్ లో ఉన్న వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. తదుపరి ఎంజీఎం హాస్పిటల్ హెలిప్యాడ్ నందు ఆయనకు ఎంజీఎం గ్రూప్ తరపున వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో సింగపూర్ సీనియర్ మినిస్టర్ మరియు ప్రస్తుత ఆప ధర్మ ప్రధానమంత్రి విశ్వనాథన్ షణ్ముఖం ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున్ నాయుడు ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ గుడ్లూరు మయూర్ ఆయన సతీమణి ఐశ్వర్య లక్ష్మి పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యం

### –పార్టీ సర్వసభ్య సమావేశంలో పరిశీలకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు



ప్రజాభూమి, హిందూపురం టౌన్
మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థి ఎవరన్నది కాకుండా కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా పనిచేయాలని టీడీపీ ఎన్నికల పరిశీలకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయాలను ప్రతి ఒక్కరూ గౌరవించి, కూటమి విజయానికి కృషి చేయాలని సూచించారు. హిందూపురంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టణ టీడీపీ సర్వసభ్య సమావేశంలో మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై విస్తృతంగా సమీక్షించారు. సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఇప్పటి నుంచే వార్డుల వారీగా పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకోవాలన్నారు. టికెట్ దక్కని వారు నిరుత్సాహపడకుండా పార్టీ నిర్ణయాన్ని గౌరవించాలని, టికెట్ పొందిన అభ్యర్థి విజయానికి అందరూ కలిసి పనిచేయాలని కోరారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ, కూటమి ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కూటమిలో భాగంగా జనసేన, బీజేపీకి కొన్ని వార్డులు కేటాయించినా అక్కడ కూడా టీడీపీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. పరిశీలకులు నాగేశ్వర్ యాదవ్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో విజయానికి క్షేత్రస్థాయి కార్యకర్తలే కీలకమన్నారు. ప్రతి వార్డులో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ఓటర్లతో నిరంతరం మమేకం కావాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు దక్కేలా నాయకత్వం నిర్ణయాలు తీసుకుంటుందని, అయితే అభ్యర్థి ఎంపిక అనంతరం అందరూ ఒకే తాటిపైకి వచ్చి గెలుపు కోసం పనిచేయాల్సిన బాధ్యత ఉందన్నారు. కూటమి పార్టీల మధ్య సమన్వయం బలంగా ఉంటే ఎన్నికల్లో పార్టీకి మరింత ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి వార్డును సమన్వయంతో ముందుకు తీసుకెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు బాధ్యతలు తీసుకోవాలని అన్నారు. టికెట్ కోసం పోటీ సహజమేనని, అయితే అభ్యర్థి ఖరారైన తర్వాత అంతా కలిసి పనిచేయడమే పార్టీ శ్రేణుల కర్తవ్యమని స్పష్టం చేశారు. వార్డుల వారీగా స్థానిక పరిస్థితులను అంచనా వేసుకుని ప్రజలతో సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని సూచించారు. పార్టీ ఆదేశాలను పాటిస్తూ కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. పార్టీ కోసం దీర్ఘకాలంగా పనిచేసిన నాయకులు, కార్యకర్తల సేవలను పరిగణనలోకి తీసుకోవడంతో పాటు ఆయా వార్డుల్లో ప్రజల్లో ఆదరణ, గెలుపు అవకాశాలను దృష్టిలో ఉంచుకుని అభ్యర్థుల ఎంపికకు ప్రాధాన్యం ఉంటుందని సమావేశంలో నాయకులు పేర్కొన్నారు. టికెట్ ఆశించే ప్రతి ఒక్కరూ పార్టీ నిర్ణయాన్ని గౌరవించి కూటమి అభ్యర్థి విజయానికి కృషి చేయాలని సూచించారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికలకు టీడీపీ శ్రేణులను సమాయత్తం చేసే దిశగా సమావేశంలో కార్యాచరణపై చర్చించారు. వార్డుల వారీగా పార్టీ బలాబలాలు, నాయకులు, కార్యకర్తల సమన్వయం, కూటమి పార్టీలతో కలిసి పనిచేసే విధానంపై సమీక్షించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ జెండాను రెపరెపలాడించేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, సీనియర్ నాయకులు నాగరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్లు అనిల్‌కుమార్, రమేష్‌కుమార్, మాజీ కౌన్సిలర్లు, అనుబంధ విభాగాల నాయకులు, చంద్ర మోహన్ యాదవ్, రాఘవేంద్ర, అమర్‌నాథ్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలను చైతన్య పరిచేది పత్రికలే


ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,




స్వాతంత్ర ఉద్యమం నాటి నుండి ప్రజలను పత్రికలు చైతన్య పరుస్తూ పనిచేస్తున్నాయని సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల కీలక పాత్ర వహిస్తారని కాలానుగుణంగా మారుతున్న టెక్నాలజీ పై అవగాహన పెంచుకోవాలని ఆలిండియా రేడియో మాజీ డైరెక్టర్ వేణుగోపాల్ వెల్లడించారు గూడూరు పట్టణంలో జరిగిన నేషనల్ వర్క్ షాప్ లో ఆయన పాల్గొన్నారు. గూడూరు పట్టణంలోని ఎస్కెఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ ఆధ్వర్యంలో వన్డే నేషనల్ వర్క్ షాప్ అండ్ జర్నలిజం రిపోర్టింగ్ అండ్ ఎడిటింగ్ టెక్నాలజీ కార్యక్రమం నిర్వహించారు అతిథిగా ఆల్ ఇండియా రేడియో మాజీ డైరెక్టర్ నాగసూరి వేణుగోపాల్ పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు ముందుగా సరస్వతి విగ్రహం వద్ద పూజలు నిర్వహించారు అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు ముఖ్యఅతిథి వేణుగోపాల్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలలో జర్నలిజం లో అనేక మార్పులు వచ్చాయని పత్రికలు రేడియో టీవీలు సెల్ ఫోన్ ఇంటర్నెట్ సోషల్ మీడియా విస్తృతంగా ఉన్నాయని అన్నారు సమాజంలో ఎన్నో సమస్యలు ను జర్నలిస్టులు వెలుగులోకి తీసుకు వస్తారని మారుతున్న సాంకేతిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని నిబద్ధత నిజాయితీగా వార్తలు అందించాలని సూచించారు మరో అతిధి ఫార్మర్ సబ్ ఎడిటర్ విశాలాంధ్ర నేషనల్ డైలీ తిమ్మప్ప మాట్లాడుతూ ఒకప్పుడు వ్యవస్థగా పనిచేస్తున్న పత్రికా రంగం నేడు వ్యక్తుల పరంగా మారిపోయిందని సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు సమాజంలో సమస్యలపై విద్యార్థుల అవగాహన పెంచుకోవాలని పత్రిక మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వెన్నెల కంటి శ్రీధర్ ,ప్రిన్సిపాల్ రాంప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్మయి ,కన్వీనర్ సురేంద్ర, రమణారెడ్డి ,అధ్యాపకులు జర్నలిస్టులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నులిపురుగుల వ్యాప్తి నియంత్రణ చాలా ముఖ్యం

ప్రజా భూమి ప్రతినిధి
శ్రీకాళహస్తి టౌన్



మన పేగుల్లో ఉండే నులిపురుగుల వల్ల కడుపునొప్పి, ఆకలి తగ్గడం, బలహీనత వంటి సమస్యలు వస్తాయని.. ఈ సమస్యలను తగ్గించడానికి నులిపురుగుల నివారణ చాలా ముఖ్యమని డాక్టర్ ఆర్.బి. వాణిశ్రీ అన్నారు. సెప్టెంబర్ 25వ తేదీ, శుక్రవారం ఎస్. వి. ఏ. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, శ్రీకాళహస్తిలో జువాలజీ విభాగము, రెడ్ రిబ్బన్ క్లబ్ మరియు యూత్ రెడ్ క్రాస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ఘనంగా జరిగింది.. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.బి. వాణిశ్రీ మాట్లాడుతూ పిల్లల కడుపులోని నులిపురుగుల నియంత్రణ ద్వారా ఆహారం నుంచి శరీరానికి పోషకాలు అందుతాయని, తద్వారా పిల్లలు యువతీ యువకులు యువకుల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.. సబ్బుతో చేతులను శుభ్రంగా కడుక్కోవడం, గోళ్ళను శుభ్రంగా ఉంచుకోవడం, శుభ్రమైన నీటిని వినియోగించడం, చెప్పులు ధరించడం వంటి మంచి అలవాట్లను విద్యార్థులు అలవర్చుకోవాలని, అప్పుడే నులిపురుగుల వ్యాప్తిని అరికట్టవచ్చని ఇతర వక్తలు తెలియజేశారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.బి.వాణిశ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ఆల్ బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ మన్యం నరసింహులు, డాక్టర్ టి. గంగారం, డాక్టర్ తులసి తదితరులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

## రేణిగుంట ఒకప్రైవేట్ లాడ్జిలో మహారాష్ట్ర వ్యక్తి ఆత్మహత్య

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట,, సెప్టెంబర్ 25 :



తిరుపతి శ్రీవారి దర్శనానికి వచ్చిన మహారాష్ట్రకు చెందిన ఓ వ్యక్తి రేణిగుంట రైల్వే స్టేషన్ సమీపంలోని ప్రైవేట్ లాడ్జిలో ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై రేణిగుంట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని సోలాపూర్ నార్త్, బుధవార్ పేట్ ప్రాంతానికి చెందిన హీరాలాల్ లాంబ్తురే (40), తండ్రి దామోదర్, శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చారు. తిరుగు ప్రయాణానికి రైలు లేకపోవడంతో ఈ నెల 23న రాత్రి 7:30 గంటలకు రేణిగుంటలోని సిఎస్ఆర్ లాడ్జిలోని 102వ గదిని అద్దెకు తీసుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో శుక్రవారం మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో లాడ్జి సిబ్బంది గది తలుపు ఎంతసేపటికీ తెరవకపోవడంతో అనుమానం వచ్చి తలుపులు తెరిచి చూడగా హీరాలాల్ తువ్వాలుతో ఉరివేసుకుని మృతి చెందినట్లు గుర్తించారు. లాడ్జి నిర్వాహకుడు ఓ.సుధాకర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలు లేదా ఇతర కారణాలతో ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ఘనంగా వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలు

### శ్రీ సరస్వతి శిశు మందిర్

ప్రజా భూమి ప్రతినిధి
శ్రీ కాళహస్తి టౌన్



పట్టణంలోని ముత్యాలమ్మ గుడి వీధిలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ నందు వందేమాతరం 150 సంవత్సరాలు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా చాగనభక్తవత్సల అయ్య అధ్యక్షత వహించగా బి వెంకటేశ్వర్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీకాళహస్తి మరియువి దామోదర్ నాయుడు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీకాళహస్తి మీరు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

అదేవిధంగా ముఖ్య వక్తగా పాల్గొన్నటువంటి సూర్య ప్రకాష్ రెడ్డి అగ్రికల్చర్ ఆఫీసర్ మీరు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాట సమయంలో దేశ ప్రజలలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించి ఎందరికో ఉత్తేజాన్ని ఇచ్చి సౌందర్య స్వాతంత్ర్య పోరాటంలో ప్రజలు చురుగ్గా పాల్గొనడం కొరకు వందేమాతరం అనే నినాదాన్ని తీసుకోవడం జరిగిందని ఈ వందేమాతర గేయాన్ని బంఛన్ చంద్ర చటర్జీ దేశ ప్రజలలో ఉద్యమస్ఫూర్తిని రగిలించడం కోసం ఆశారని ఇదే ఉద్యమ స్ఫూర్తితో దేశ ప్రజలు ఉత్సాహంగా ఉద్యమంలో పాల్గొని దేశానికి స్వాతంత్రం తెచ్చడం కోసం ఎంతో కృషి చేశారని వాళ్ళ ప్రాణాల సైతం లెక్కచేయకుండా దేశ స్వాతంత్రం కోసం పోరాడి ఈరోజు మనం స్వతంత్రంగా జీవించడం కోసం వాళ్ళ ప్రాణ త్యాగాలు చేశారని వందేమాతరం ఆలపించి ఇప్పటికీ 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ రోజుటికి కూడా మనం ఆ గేయాన్ని ఆలపిస్తూనే ఉన్నాం దేశ పౌరులుగా మనం ఎంతో గర్వించదగినటువంటి వారుగా అదేవిధంగా దేశ దేశ సేవ కొరకు అలాగే దేశ రక్షణ బాధ్యతలో కూడా యువత ముందుండాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రబంధ కార్మిక సభ్యులు పూర్వ విద్యార్థులు వివిధ కళాశాల విద్యార్థులు శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు పాఠశాల పోషకులు విద్యార్థులు మాతాజీలు దుర్గా పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

శనివారం 26 సెప్టెంబరు 2026

# అక్రమ కేసులు బెదిరింపులకు భయపడం

### డీఎస్సీ అక్రమాలపై సిబిఐ విచారణ జరిగే వరకు పోరాడుతాం - ఎన్ వి నారాయణ దాసరి వెంకటరమణ

ప్రజా భూమి శింగనమల

ఎన్ని అక్రమ కేసులు నమోదు చేసిన, ఎన్ని రౌడీషీట్లు తెరిచిన డీఎస్సీ అక్రమాలపై చేస్తున్న పోరాటంలో వైఎస్ఆర్సిపి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఎన్ వి నారాయణ మరియు పబ్లిక్ వింగ్ ప్రెసిడెంట్ దాసరి వెంకటరమణ స్పష్టం చేశారు... శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిబిఐ విచారణ ద్వారా డీఎస్సీ 2025 అక్రమాలు వెలుగులోకి వచ్చేవరకు, నిందితులకు శిక్షలు పడి నిరుద్యోగులకు న్యాయం జరిగేదాకా తమ పోరాటం కొనసాగుతుందన్నారు, డీఎస్సీలో అక్రమాలు జరగలేదని ప్రభుత్వం భావిస్తే సిబిఐ విచారణకు ఆదేశించడానికి ఎందుకు భయపడుతుందని ప్రశ్నించారు.. వైఎస్ఆర్సిపి కార్యాలయం వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డీఎస్సీ అక్రమాల పైన ధర్నా నిర్వహిస్తే వారి పైన టిడిపి గుండాలు కర్రలతో దాడి చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోకుండా, బాధితులైన తమపై కేసులో నమోదు చేస్తున్నారన్నారు...దాసరి వెంకట రమణ మాట్లాడుతూ.. మండల పరిధిలో గత మూడు నాలుగు రోజుల క్రితం నాగులగుడ్డం గ్రామం



నుంచి ఈస్ట్ నరసాపురం గ్రామం వరకు రైతులు పండించిన బీర, చిని చెట్లు, వేరుశనగ పంటలు బోరు బావుల్లో నీరు లేక ఎండిపోయి రైతులు పడుతున్న కష్టాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి. రైతులతో నేరుగా నష్టాలను, బాధలను తెలుసుకుంటూ రైతుల పక్షాన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోరాడతానని రైతులకు హామీ ఇచ్చి నాయకుడు మా శైలజనాథ్... మీ కూటమి ప్రభుత్వం ఇంతవరకు రైతులను, ఎండిన పంటలను పరామర్శించిన పాపాన పోలేద న్నారు... మా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతులకు న్యాయం చేసే వరకు పోరాటం చేస్తుందని ఆయన కూటమి ప్రభుత్వాన్ని,హెచ్చరించారుఈ కార్యక్రమంలో నియోజవర్గ యూత్ కన్వీనర్ దిద్దుకుంట భాస్కర్ రెడ్డి, అలీ భాష, అబ్దుల్, బెస్ట్ గోపాల్, వీరాంజనేయులు, వెంకటప్ప, శేషు, శ్రీనివాసులు నాయక్ తదితరులు పాల్గొన్నారు...

# రైతుల అప్పులను మాఫీ చేసి నష్టపరిహారం అందించండి

### పండ్ల తోట రైతులను ఆదుకోండి. సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప

ప్రజాభూమి, పుట్లూరు.

జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతుల అప్పులను మాఫీ చేసి, నష్టపరిహారం అదేవిధంగా పండ్లతోటల రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కరువు, రైతుల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం, రైతు,వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జీపు జాత శుక్రవారం పుట్లూరుకు రావడం జరిగింది కడవకల్లు పుట్లూరు కోమటికుంట్ల గరువు చింతలపల్లి ద్వారా యల్లనూరుకు చేరుకోవడం జరిగింది. అనంతపురం జిల్లా పుట్లూరు మండలంలోని అన్ని గ్రామాల్లో, రైతులు ఉద్యానవన పంటలు బతికించుకోవడానికి కాపాడుకోవడానికి 1200 అడుగులకు పైగా బోర్లు వేసి పెట్టుబడులు పెరిగి అప్పులు మిగిలాయి చుక్కనీరు మాత్రం పడలేదు ఇట్లాంటి రైతులు ఆదుకోవడానికి ప్రభుత్వం కనీసం స్పందించిన పాపనపోలేదు అందువలన ఉద్యానవన పంటలు బతికించుకోవడానికి రైతులకు ట్యాంకర్ల ద్వారా ప్రతి ట్యాంకర్ కు వెయ్యి రూపాయలు ఖర్చవుతున్నదని దీనిని ప్రభుత్వం భరించాలని రైతులకు ఉన్నటువంటి అప్పులన్నీ మాఫీ చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం నారాయణరెడ్డి తనకున్న నాలుగు ఎకరాల 25 సెంట్ల పొలంలో 8 సంవత్సరాలు గల 400 చీనీ చెట్లను కాపాడుకొనుటకు 12 బోర్లు వేయగా కేవలం రెండు బోర్లలో రెండు ఇంచులు మాత్రం నీరొస్తుంది అదే విధంగా బత్తాయి చెట్లు ఆరు సంవత్సరములు పెంచడానికి దాదాపు 8 లక్షల రూపాయలు ఖర్చయినది. తీరా పంట దశకు వచ్చిన తర్వాత వర్షాభావం చేత బోర్లలో నీళ్లు ఎండిపోయి ఇప్పటికీ 150 చెట్లు ఎండి పోయాయి రైతు నారాయణ రెడ్డి మాట్లాడుతూ సక్రమంగా నీరు వుంటే ఒక చెట్టు కనీసం 3000 రూపాయలు ఆదాయం వచ్చేది.ఈ 150 చెట్ల వల్ల నాలుగున్నర లక్షల రూపాయలు నష్టం జరిగింది. అప్పులు





పెరిగాయి అదేవిధంగా బ్యాంకుల ద్వారా ప్రైవేట్ అప్పులు ఆరు లక్షల దాకా ఉన్నాయి. ట్యాంకర్ల ద్వారా చెట్లను బతికించుకోవడానికి తోటి రైతుల దగ్గర బ్రతిమిలాడి ట్యాంకర్ నీటికి రైతుకు రెండు వందల రూపాయలు ట్యాంకర్ బాడుగ 800 రూపాయలు ఒక ట్యాంకర్ కు 1000 రూపాయలు చొప్పున, వారానికి ఒకసారి తడులివ్వాల్సి వస్తుంది ఒక ట్యాంకర్ ద్వారా రెండు చెట్లకు మాత్రమే నీరు సరిపోతుంది నాకున్న ఈ చెట్లను బతికించుకోవాలంటే కనీసం రోజుకు 15 ట్యాంకర్ల ద్వారా నీరు పెట్టాల్సి వస్తుంది ఈ పెట్టుబడి కూడా మాకు భారమైంది ప్రభుత్వం ముందస్తు ఆలోచన ఉండి సుబ్బరాయ సాగర్ ద్వారా కానీ గండికోట నుంచి గాని సాగునీరిచ్చిఆదుకునే ఉంటే మాకు ఈ పరిస్థితి ఉండేది కాదు. కనీసం ఉన్న చెట్లను బతికించుకోవడానికైనా ట్యాంకర్ల ద్వారా నీరు సరాపరా చేసి,అప్పులను మాఫీ చేయాలని బృందం దృష్టికి తెలియజేశారు పెట్టిన పెట్టుబడులు అప్పులు చేసి పంట రాక అప్పులు తీర్చే మార్గం కను బడక దిక్కు తోచని పరిస్థితుల్లో ఉన్నారు మూడు నెలల నుండి వర్షాలు లేవు ప్రభుత్వం కనీసం స్పందించిన పాపాన పోలేదు. ఇదే మండలంలోని బాలాపురం గ్రామ రైతు పద్మనాభ రెడ్డి గ 8 ఎకరాలలో 12వేల అరటి చెట్లను నాటాడు ఇప్పుడు బోర్లు ఎండిపోయి నీరు లేక 6000 చెట్లను వదిలేశాడు అవి ఎండిపోయాయి. మిగిలిన 6000 అరటి చెట్లకు రోజు 15 ట్యాంకర్ల ద్వారా నీరు తోలి అరటి చెట్లను కాపాడుకుంటున్నాడు.ఒక ట్యాంకర్ బాడుగ రు.1000.లు. దయ తలచి వర్షం రాకపోతుందా వచ్చే సంవత్సరమైనా పండించుకుంటాను అప్పుల నుండి బయట పడతానని ఆశతో ఎదురుచూస్తున్నాడు ఈయన 12 బోర్లు దాదాపు 8 లక్షల రూపాయలు ఖర్చయినది ఈ వర్షభావం ఏర్పడిన తర్వాత కూడా ఒక బోరు 1200 అడుగులు ఇంకొక బోరు 800 అడుగుల వేశాడు ఒక అడుగు 120 రూపాయలు ప్రకారం బోరుకు చెల్లించాడు రెండు బోర్లలో కూడా ఒకటిన్నర ఇంచు మాత్రమే నీరు వస్తుంది అయినా ఆ నీటితోను,ట్యాంకర్ల ద్వారా ఉన్న అరటి చెట్లను కాపాడుకోవడానికి పెట్టినటువంటి పెట్టుబడులు తలకు మించిన భారమయ్యాయని తెలియజేశాడు అందువలన ప్రభుత్వం ఉద్యానవన పంట రైతులకు ఎకరాకు కనీసం లక్ష రూపాయలు ఇస్తే మేము బ్రతకగలము రాబోయే కాలానికైనా మరొక పంట పెట్టుకోగలమని ధైర్యం ఉంటుందని ఇప్పటికే దాదాపు 15 లక్షల రూపాయలు దాకా అప్పులు చేసి ఈ సంవత్సరం పంటకు పెట్టుబడి పెట్టాడు ఇవి కాకుండా బ్యాంకుల ద్వారా ప్రైవేట్ అప్పులు 20 లక్షల దాకా ఉన్నాయి అని తెలియజేశాడు సక్రమంగా పంట పండింటే రెండు లక్షల రూపాయలు ఆదాయం వచ్చుండేది ఈరోజు పెట్టిన రెండు లక్షల రూపాయలు పెట్టుబడి అప్పుగా మిగిలింది. అప్పుల భారం పెరిగి ఆత్మహత్యలు తప్ప మరో మార్గం లేదని తెలియజేశారు. అరటి, దానిమ్మ ,చీని రైతులు మండల వ్యాప్తంగా, జిల్లాలో కూడా తీవ్రంగా నష్టపోయారు అప్పుల పాలయ్యారు. అందువలన ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులందుకున్నటువంటి రుణాలన్నీ మాఫీ చేసి పంట నష్టపరిహారం మెట్ట పంటలకు ఎకరాకు 50 వేల రూపాయలు ఉద్యానవన పంటలకు లక్ష రూపాయలు ఇచ్చి ఆదుకోవాలి ఉపాధి పనులను విరివిగా కల్పించాలి కౌలు రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈనెల 28వ తేదీ సోమవారం కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాకు మండలంలోని రైతులందరూ రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి,బాల రంగయ్య,రామిరెడ్డి, రామాంజనేయులు,మండల కార్యదర్శి సూరి రైతు సంఘం నాయకులు ,పుల్లన్న భాస్కర్ రెడ్డి పెద్దయ్య రమేష్ జె.పెద్దయ్య,ఆదినారాయణ, దేవా,రామాంజులరెడ్డి,రఘువీరా రైతులు తదితరులుపాల్గొన్నారు.

# కళ్యాణి డ్యామ్ పోలీస్ శిక్షణ కళాశాలలో ఘనంగా 581 మంది నూతన కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్..!

- ఎన్నికల హామీలకు కార్యరూపమే నేటి పరేడ్: రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి..
- కూటమి ప్రభుత్వ కృషితో రాష్ట్రవ్యాప్తంగా 6 వేల మందికి పైగా కానిస్టేబుళ్ల నియామకం..
- రైతు బిడ్డలు ఖాకీ దుస్తులు ధరించి ప్రజాసేవకు సిద్ధం కావడం అభినందనీయం..
- శిక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కానిస్టేబుళ్లకు ఘనంగాపురస్కారాల ప్రదానం..

ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి:

చంద్రగిరి మండలం కళ్యాణి డ్యామ్ సమీపంలోని పోలీస్ శిక్షణ కళాశాల ప్రాంగణంలో 2025-26 బ్యాచ్‌కు చెందిన 581 మంది నూతన సివిల్ కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్ శుక్రవారం కన్నులపండువగా నిర్వహించబడింది. తొమ్మిది నెలల పాటు కఠినమైన శారీరక, మానసిక, చట్టపరమైన, సాంకేతిక శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న శిక్షణార్థులు క్రమశిక్షణతో నిర్వహించిన మార్చ్‌ఫాస్ట్ ఆహూతులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ వేడుకలకు రాష్ట్ర రవాణా, యువజన సర్వీసులు మరియు క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి వెంకట మునిప్రసాద్ (పులివర్తి నాని)తో కలిసి పరేడ్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నియామక ప్రక్రియను వేగవంతం చేసిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 6 వేల మంది యువతను కానిస్టేబుళ్లుగా ఎంపిక చేసి శిక్షణ పూర్తి చేయించామని, ఇది 6 వేల కుటుంబాల్లో వెలుగులు నింపిన మహత్తర సన్నివేశమని కొనియాడారు. ఎంపికైన వారిలో అత్యధికులు సామాన్య రైతు కుటుంబాల నేపథ్యం నుంచి వచ్చిన బిడ్డలు కావడం గర్వకారణమన్నారు. విధి నిర్వహణలో ఎలాంటి మానసిక ఒత్తిడికి, ఉద్రిక్తతలకు లోనుకాకుండా సంయమనంతో బాధ్యతలు నిర్వర్తించాలని సూచించారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ పోలీస్ వ్యవస్థకు విశిష్టమైన పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని, ఆ గౌరవాన్ని నిలబెట్టేలా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని పిలుపునిచ్చారు. చట్టాలపై సంపూర్ణ అవగాహన, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని, ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూనే నేరస్తుల పట్ల నిక్కచ్చిగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.అనంతరం శిక్షణ కాలంలో ఇండోర్, అవుట్‌డోర్, ఫైరింగ్, డ్రిల్ మరియు ఆల్‌రౌండ్ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన శిక్షణార్థులకు మంత్రి చేతుల మీదుగా ట్రోఫీలు, మెరిట్ ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం 581 మంది నూతన కానిస్టేబుళ్లు రాజ్యాంగానికి, చట్టానికి కట్టుబడి ప్రజా రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తామని ఉమ్మడిగా గంభీర స్వరంతో ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి వెంకట ముని ప్రసాద్ (నాని), తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎం. జయకృష్ణ, పోలీస్ శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. మహేష్ కుమార్, అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, ఇన్‌స్పెక్టర్లు, శిక్షకులు, పోలీస్ సిబ్బందితో పాటు నూతన కానిస్టేబుళ్ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

### -మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటనారాయణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత, రుచి విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని హిందూపురం మండల స్పెషల్ ఆఫీసర్, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ కే. వెంకటనారాయణ సూచించారు. శుక్రవారం ఆయన హిందూపురంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజన మెనూను పరిశీలించడంతో పాటు వంటశాలను, వంట విధానాన్ని, భోజనం నాణ్యతను, రుచిని స్వయంగా పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి భోజనంపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, ఆహార నాణ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

సేవల్లో జాప్యం లేకుండా చూడాలి. ప్రజలకు ఆధార్ సేవలు సులభంగా, పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని హిందూపురం మండల స్పెషల్ ఆఫీసర్, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ కే. వెంకటనారాయణ సూచించారు. శుక్రవారం ఆయన పట్టణంలోని సువర్ణ భారతి జూనియర్ కళాశాల, పాంచజన్య పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆధార్ నమోదు, మార్పులు, చేర్పులు తదితర సేవలు ఎలా అందుతున్నాయో పరిశీలించారు. కేంద్రాలకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సేవలను వేగవంతంగా అందించాలని సిబ్బందికి సూచించారు. ఆధార్‌కు సంబంధించిన సేవల కోసం వచ్చే వారికి అవసరమైన సమాచారం అందించి, వారి సమస్యలను సకాలంలో పరిష్కరించేలా చూడాలని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో కేంద్రాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**స్వచ్ఛతా హీ సేవాపై రైతులు, మహిళా సంఘాల సభ్యులకు అవగాహన**

గ్రామాల్లో పరిశుభ్రతను మెరుగుపర్చడంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని హిందూపురం మండల స్పెషల్ ఆఫీసర్, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ కే. వెంకటనారాయణ అన్నారు. శుక్రవారం రైతులు, స్వయం సహాయక సంఘాల సభ్యులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ఎస్ఐఎస్ఐ కార్యక్రమాలు, స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఇళ్లలో ఉత్పత్తయ్యే నాలుగు రకాల వ్యర్థాలను తప్పనిసరిగా వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలని, పొడి వ్యర్థాలను స్వచ్ఛ రథానికి అందించాలని తెలిపారు. గ్రామాల్లో పరిశుభ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. స్వచ్ఛతా కార్యక్రమాలపై ప్రజలకు అందుతున్న సేవలపై ఐవీఆర్ఎస్ ద్వారా సానుకూల అభిప్రాయాన్ని నమోదు చేయాలని సూచించారు. పరిశుభ్రమైన పరిసరాలు, ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రజలు ప్రభుత్వ కార్యక్రమాల్లో చురుగ్గా భాగస్వాములు కావాలని వెంకటనారాయణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దామోదరమ్మ, డిప్యూటీ ఎంపీడీవోలు శివకుమార్, నారాయణ, ఎంఈఓ గంగప్ప తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల భయం వీడాలి -ప్రణాళికతో చదవాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చదువుపై దృష్టి సారించాలని డీఓ కార్యాలయం నుంచి వచ్చిన లాజర్స్ సూచించారు. ఇందులో భాగంగా శుక్రవారం ఎంజీఎం పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పరీక్షల సన్నద్ధతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల విధానం, ప్రశ్నపత్రాన్ని అర్థం చేసుకుని సమయపాలనతో సమాధానాలు రాయడం, ప్రతిరోజూ పాఠ్యాంశాలను పునశ్చరణ చేసుకోవడం తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని తెలిపారు. సందేహాలను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఉపాధ్యాయులకు కూడా పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని గుర్తించి, వెనుకబడిన వారిపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన అదనపు బోధన అందించాలని తెలిపారు. పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పదో తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా నవీన్ నిశ్చల్

### -సామాజిక మాధ్యమాల వేదికగా వెల్లడించిన మాజీ ఏపీ ఆగ్రోస్ చైర్మన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి మాజీ ఏపీ ఆగ్రోస్ చైర్మన్ బి.నవీన్ నిశ్చల్ రాజీనామా చేశారు. పార్టీ అధ్యక్షుడికి పంపిన రాజీనామా పత్రాన్ని ఆయన శుక్రవారం సామాజిక మాధ్యమాల వేదికగా విడుదల చేశారు. పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు లేఖలో పేర్కొనడంతో హిందూపురం రాజకీయాల్లో ఈ పరిణామం చర్చనీయాంశంగా మారింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలంగా కొనసాగిన నవీన్ నిశ్చల్ గతంలో పార్టీ తరఫున హిందూపురం నియోజకవర్గంలో కీలకంగా వ్యవహరించారు. ఏపీ ఆగ్రోస్ చైర్మన్‌గా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. తాజాగా పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయడం ద్వారా వైసీపీతో తన రాజకీయ అనుబంధానికి ముగింపు పలికినట్లు స్పష్టమవుతోంది. రాజీనామా పత్రాన్ని సామాజిక మాధ్యమాల్లో బహిరంగంగా విడుదల చేయడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. రాజీనామా నిర్ణయానికి గల కారణాలను కూడా లేఖలో నవీన్ నిశ్చల్ ప్రస్తావించినట్లు తెలుస్తోంది. దీంతో ఆయన రాజీనామా వెనుక ఉన్న రాజకీయ పరిణామాలపై స్థానికంగా చర్చ సాగుతోంది. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో వైకాపా తరఫున నవీన్ బరిలో నిలిచి సినీ నటులు నందమూరి బాలకృష్ణకు గట్టి పోటీ ఇచ్చారు. అయితే నవీన్ నిశ్చల్ పై వైకాపా నాయకులే అధిష్టానానికి ఫిర్యాదులు చేయడంతో ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగింది. దీంతో ఆయన తన తండ్రి డాక్టర్ బివి సాయిప్రసాద్ పేరిట ఏర్పాటుచేసిన ట్రస్టు ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే హిందూపురంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ సమీకరణాలు వేడెక్కుతున్న సమయంలో నవీన్ నిశ్చల్ వైసీపీకి రాజీనామా చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆయన తదుపరి రాజకీయ కార్యాచరణ ఏమిటన్న దానిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఏదైనా రాజకీయ పార్టీలో చేరతారా.. లేక తన రాజకీయ ప్రయాణాన్ని మరో రూపంలో కొనసాగిస్తారా అన్నది వేచి చూడాల్సి ఉంది.

# ప్రజాభూమి



## వరద బాధితులకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ భోజన సాయం



ప్రజా భూమి ప్రతినిధి–కూనవరం..

చింతూరు వరదల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది.వరద ప్రభావిత ప్రాంతాల్లోని బాధితుల కోసం ట్రస్ట్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేసి అందించారు. వరదల కారణంగా సాధారణ జీవనం స్తంభించి, ఆహారం కోసం ఇబ్బందులు పడుతున్న బాధితులకు భోజనం అందించడం ద్వారా ట్రస్ట్ సేవా కార్యక్రమాన్ని చేపట్టింది.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్ మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు ఆహారం, అవసరమైన సహాయాన్ని అందిస్తూ అండగా నిలవడమే తమ లక్ష్యమన్నారు.వరద పరిస్థితులు పూర్తిగా సాధారణ స్థితికి వచ్చే వరకు.. ప్రతిరోజూ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో బాధితులకు భోజన సదుపాయం కల్పిస్తామని జమాల్ ఖాన్ తెలిపారు. వరదలు కొనసాగినన్ని రోజులు ఈ భోజన సేవలను నిరంతరాయంగా కొనసాగిస్తామని పేర్కొన్నారు.భోజన సాయం అందించిన జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్‌కు వరద బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉధృతంగా పొంగి ప్రవహిస్తున్న శబరి నది





ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం.

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావం నాలుగు రోజులు పాటు విస్తారంగా కుంభవృష్టి వర్షాలు కురిసాయి. మండలంలో కురిసిన వర్షాల ప్రభావం వల్ల పలుచోట్ల రహదారుల పైనుంచి వరద నీరు పొంగి ప్రవహించాయి. గురువారం వరకు పడిన వర్షాలు, మండలంలో శుక్రవారం మాత్రం తగ్గుముఖం పట్టినట్లు కనిపించింది, అయినప్పటికీ కొండల ప్రాంతాల్లో పడిన వర్షాలు ప్రభావంవల్ల ఇంకా అన్ని వాగులు ఉధృతంగా ప్రవహిస్తూనే ఉన్నాయి. మండలానికి శబరి నదికి ఎగువున విస్తారంగా వర్షాలు కురియడంతో మండలం వద్ద శబరి నది ఉధృతంగా పొంగి పెద్దగా శబ్దం చేస్తూ ప్రవహిస్తుంది. శబరి నది ఉగ్రరూపం దాల్చి ప్రవహిస్తున్న తీరును చూసిన చూపరులు భయాదోనకు గురవుతున్నారు. ఇదిలా ఉంటే వస్తున్న వరద ఉధృతిని చూసిన మండల లోతట్టు గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురియవుతున్నారు. ఈ వరద ఎంత వరకి వస్తుందో నని, మళ్ళీ వరదలు వచ్చి ఇల్లు ఖాళీ చేయాల్సి వస్తుందేమోనని భయం గుప్పిట్లో మగ్గుతున్నారు. ప్రస్తుతం శబరి నది పరవళ్ళు తొక్కుతుంది, ఈ వరద ఎంత వరకు వస్తుందో తెలియని పరిస్థితి, అదేవిధంగా ఇంకా గోదావరి నదీ ప్రవాహం మొదలు కాలేదు, గోదావరి వరద ఎప్పటికీ వస్తుందో ఎంత వస్తుందనేది ఇంకా తెలియని పరిస్థితి ఉంది. వస్తున్న వరదలను దృష్టిలో ఉంచుకుని అధికార యంత్రాంగం అంతా సిద్ధమయ్యారు, ముంపు ప్రాంతాల నుంచి ప్రజలను తరలించేందుకు, సహాయక చర్యలు చేపట్టేందుకు 6 లాంచీలు, 15 కంట్రీ బోట్లు సిద్ధంగా ఉంచారు, అలాగే వరదలు ఎక్కువ ఐతే పునరావాస కేంద్రాల్లో నిర్వాసిత ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూసేందుకు అధికారులు చర్యలను చేపడుతున్నారు.

### జడ్డంగి శివారులో రోడ్డు ప్రమాదం..

## CRPF కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలు

ప్రజాభూమి ప్రతినిధి–రాజవొమ్మంగి





జడ్డంగి శివారులోని వెంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలో శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రాజమండ్రి నుంచి వస్తున్న కారు, మోటార్‌సైకిల్‌పై రాజమండ్రి వైపు వెళ్తున్న CRPF కానిస్టేబుల్ బొట్టా మోహనకృష్ణను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మోహనకృష్ణ కాలు తీవ్రంగా నుజ్జు నుజ్జు కాగా, కుడిచేయి విరిగినట్లు సమాచారం.ప్రమాదం జరిగిన వెంటనే జడ్డం గికి చెందిన యువత వల్లూరి మణికంఠ రవితేజ, చిన్న, ధనిన అభి తదితరులు స్పందించి 108కు సమాచారం అందించారు. జడ్డంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ పావని వెంటనే ప్రమాదస్థలికి చేరుకుని క్షతగాత్రుడికి ప్రాథమిక చికిత్స అందించారు. సెలైన్ ఎక్కించి, తీవ్రంగా గాయపడిన కాలికి బ్యాండేజ్‌తో పాటు అవసరమైన రక్షణ చర్యలు చేపట్టారు. అనంతరం 108 అంబులెన్స్‌లో మోహనకృష్ణను మెరుగైన వైద్యం కోసం రాజమండ్రి ఆసుపత్రికి తరలించారు. ఈ సహాయక చర్యల్లో వైద్యురాలు డాక్టర్ పావనితో పాటు స్టాఫ్ నర్స్ శిరీష, వైద్య సిబ్బంది, వల్లూరి మణికంఠ రవితేజ, వార్తా విలేఖరి తెలగంశెట్టి దుర్గాప్రసాద్, గణజాల తాతా రావు, 108 సిబ్బంది అశోక్ తదితరులు పాల్గొన్నారు.ప్రమాద సమాచారం అందుకున్న జడ్డంగి ఎస్సై చినబాబు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు.

## శబరిలో 5.5 లక్షల క్యూసెక్కులకు చేరే అవకాశం

- కలెక్టర్ కె దినేష్ కుమార్
- సెలవులో ఉన్నా పరిస్థితిని పర్యవేక్షిస్తూ ముందస్తు చర్యలకు కలెక్టర్ కే. దినేష్ కుమార్ టి సి ద్వారా ఆదేశాలు







ప్రజాభూమి ప్రతినిధి–రంపచోడవరం

శబరి నదిలో వరద ప్రవాహం రానున్న 12 గంటల్లో గణనీయంగా పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో పోలవరం జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ప్రస్తుతం శబరిలో 2.8 నుంచి 3 లక్షల క్యూసెక్కుల మేర నీటి ప్రవాహం ఉండగా, రానున్న 12 గంటల్లో అది 5.2 నుంచి 5.5 లక్షల క్యూసెక్కులకు చేరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నా రన్నారు. రాత్రి వేళల్లో నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉన్నందున అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కే. దినేష్ కుమార్ ఆదేశించారు. సెలవులో ఉన్నప్పటికీ క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ సమయోచితంగా స్పందించిన కలెక్టర్, ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ ముందస్తు తరలింపు, పునరావాసం, అత్యవసర సేవల నిర్వహణకు సంబంధించి టెలి కాన్ఫరెన్స్ ద్వారా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.వరద తగ్గుముఖం పట్టే వరకు జిల్లా స్థాయి అధికారుల నుంచి గ్రామస్థాయి సిబ్బంది వరకు అందరూ క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని , ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని సూచించారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్ కే దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్, సబ్ కలెక్టర్ శుభం నొక్వల్, ఆర్డీవో కె. స్వాతి ఆధ్వర్యంలో జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో, ప్రత్యేక అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రెవెన్యూ, పోలీసు, పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమం, అగ్నిమాపక, మత్స్య, వైద్య ఆరోగ్య , వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొని వరద పరిస్థితి, ముందస్తు ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దిశా నిర్దేశం చేయడం జరిగింది.

### ముంపు ప్రాంతాల ప్రజలను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

2022లో నమోదైన వరద పరిస్థితులను ప్రామాణికంగా తీసుకుని ముంపునకు గురయ్యే ప్రాంతాలు, ఆవాసాలను గుర్తించి , వారందరి యుద్ధ ప్రాతిపదికన పునరావాస కేంద్రాలకు తరలింపు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ముంపు ప్రమాదం ఉన్న గ్రామాలు, హ్యాబిటేషన్లలోని ప్రజలందరినీ, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు తదితరులను ఎలాంటి ఆలస్యం లేకుండా సురక్షిత ప్రాంతాలు, పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు.తరలింపు సమయంలో స్థానిక పోలీసు అధికారులు, ఎస్సైలు, సీఐల సహకారం తీసుకోవాలని, ఎక్కడా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా రెవెన్యూ, పోలీసు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, దివ్యాంగులు, తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారిని ప్రత్యేకంగా గుర్తించి, అవసరమైతే ముందుగానే సమీప ఆసుపత్రులకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు.

### చింతూరు డివిజన్‌లో నాలుగు మండలాల్లో ప్రత్యేక అప్రమత్తత

చింతూరు డివిజన్ పరిధిలోని చింతూరు, కూనవరం, వీఆర్ పురం, ఎటపాక మండలాల అధికారులు ముంపు ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేసి, అవసరమైనప్పుడు తక్షణ తరలింపునకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.పునరావాస కేంద్రాల్లో తాగునీరు, వసతి, ఆహారం, వైద్య సేవలు తదితర అత్యవసర సదుపాయాలను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. రాకపోకలు నిలిచిపోయే పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని కనీసం రెండు రోజుల పాటు సరిపడే బియ్యం, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, తాగునీరు తదితర నిత్యావసర వస్తువులను ముందుగానే సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.

వరద కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పటికీ భద్రతా ప్రమాణాలను పాటిస్తూ పరిస్థితులు అనుకూలించిన వెంటనే సరఫరాను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అంగన్వాడీ సేవలకు వరద పరిస్థితులు ఆటంకంగా మారకుండా చూడాలని, అవసరమైన చోట అంగన్వాడీ కేంద్రాల ద్వారా సిద్ధం చేసే వండిన ఆహారాన్ని ప్రజల ఇళ్లకు నేరుగా అందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. నీటి ప్రవాహం చేసేందుకు ఎట్టి పరిస్థితుల్లో ఎవ్వరిని ఆయా ప్రాంతాల్లో అనుమతించరాదని స్పష్టం చేశారు.

### వీఆర్ పురంలో 6 లాంచీలు, 15 కంట్రీ బోట్లు సిద్ధం

### వైద్య బృందాలు, అత్యవసర సామగ్రి సిద్ధం

గర్భిణులు, తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారిని ముందుగానే గుర్తించి అవసరమైన సందర్భంలో సమీప ఆసుపత్రులకు తరలించేందుకు వైద్య బృందాలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.వరద సహాయక చర్యలకు అవసరమైన తార్పాలిన్లు, దోమతెరలు ఇప్పటికే ఆర్డర్ చేసినట్లు అధికారులు తెలిపారు. అవసరమైన సామగ్రిని క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచాలని సూచించారు.

## ముంపు ప్రాంత బాధితుల తరలింపుకు ప్రత్యేక కార్యాచరణ

ప్రజాభూమి ప్రతినిధి–రంపచోడవరం

వీఆర్ పురం మండలంలో శబరి నది ప్రభావంతో రెండు ప్రాంతాల్లో రహదారులు దెబ్బ తిన్నట్లు అధికారులు తెలిపారు. సహాయక చర్యలకు అంతరాయం లేకుండా ట్రాక్టర్లకు తార్పాలిన్లు ఏర్పాటు చేశారు. ముంపు ప్రాంతాల నుంచి ప్రజలను తరలించేందుకు, సహాయక చర్యలు చేపట్టేందుకు 6 లాంచీలు, 15 కంట్రీ బోట్లు సిద్ధంగా ఉంచారు. రామ్‌వరం, గొల్లవాయిగూడెం ప్రాంతాల్లో ముంపు ప్రమాదం ఎక్కువగా ఉన్నందున అక్కడ ప్రత్యేక అప్రమత్తత పాటిస్తున్నారు.

### కూనవరంలో 42 గ్రామాలకు ప్రత్యామ్నాయ పునరావాస కేంద్రాలు

కూనవరం–పోలవరం వంతెన మార్గంలోని 20 గ్రామాలతో పాటు మరో 22 గ్రామాలను ముంపు ప్రమాదం ఉన్న ప్రాంతాలుగా గుర్తించి ప్రత్యామ్నాయ పునరావాస కేంద్రాలను సిద్ధం చేశారు. బాధితుల కోసం తాగునీరు, వసతి, ఇతర అత్యవసర సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నారు.సహాయక చర్యలకు అవసరమైన తాత్కాలిక షెల్టర్లు, పడవలను అందుబాటులో ఉంచారు. పరిస్థితులను బట్టి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు.

### చింతూరులో 68 కుటుంబాలు ఇప్పటికే తరలింపు

చింతూరు మండలంలో ఏజే కోడూరు పరిధిలోని ఒక హ్యాబిటేషన్‌కు చెందిన 47 కుటుంబాలను, చింతూరు గ్రామంలో శబరి నది ఒడ్డున ఉన్న 21 కుటుంబాలను ఇప్పటికే సురక్షిత ప్రాంతాలకు తరలించారు.ప్రజల రవాణాకు స్థానికంగా ట్రాక్టర్లను సేకరించి సిద్ధంగా ఉంచారు. రాత్రి వేళల్లో నీటిమట్టం పెరిగే అవకాశం ఉన్నందున అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని, వరద సమాచారం ప్రజలకు త్వరితగతిన చేరేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

### కంట్రోల్ రూమ్‌లతో నిరంతర సమన్వయం

జిల్లా ప్రాజెక్టు అధికారులు, మండల రెవెన్యూ అధికారులు, ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారులు కంట్రోల్ రూమ్‌లతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ క్షేత్రస్థాయి పరిస్థితులపై సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాలని ఆదేశించారు.

### కంట్రోల్ రూమ్ నంబర్లు

చింతూరు డివిజన్ కంట్రోల్ రూమ్: 9490026397, 8121729228, ,చింతూరు మండలం:9490276351, కూనవరం మండలం:9652814712,వీఆర్ పురం మండలం: 8008100892,ఎటపాక మండలం:8332085268, రంపచోడవరం కంట్రోల్ రూమ్,6300772025,08864–243561, 1800 425 2531,ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో సమీప కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు. వరద పరిస్థితుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనల మేరకు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలి అని కోరారు.

## రాజవొమ్మంగిలో ఎమ్మెల్యే శిరీషాదేవి సుడిగాలి పర్యటన

- ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువల వద్ద అప్రమత్తంగా ఉండాలి
- అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దు
- వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



ప్రజాభూమి ప్రతినిధి–రాజవొమ్మంగి

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి సూచించారు. శుక్రవారం రాజవొమ్మంగి మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన నిర్వహించి వర్షాలు, వరద పరిస్థితులను పరిశీలించారు.నెలిమెట్ల గ్రామంలో ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువను పరిశీలించిన ఎమ్మెల్యే... వాగులు, కాలువలు, చెరువులు పొంగి పొర్లుతున్న నేపథ్యంలో ప్రజలు వాటి వద్దకు వెళ్లవద్దని సూచించారు. రహదారులపై నీరు ప్రవహిస్తున్న ప్రాంతాల్లో ప్రయాణికులు జాగ్రత్తగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రావద్దని కోరారు. చిన్నారులను నీటి ప్రవాహాల వద్దకు వెళ్లకుండా చూడాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే అధికారులకు సమాచారం అందించాలని, అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

### ఇల్లు కూలిన బాధిత కుటుంబానికి పరామర్శ

డి.మల్లవరం గ్రామంలో వర్షాలు, వరదల కారణంగా ఇల్లు కూలిపోయిన సెగ్గి అర్జిబాబు కుటుంబాన్ని ఎమ్మెల్యే శిరీషాదేవి పరామర్శించారు. బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు, బియ్యం అందించారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వ పరంగా సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వర్షాల సమయంలో తాటాకుల ఇళ్లలో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ వైర్లను తాకవద్దని సూచించారు.

### ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలు

రాజవొమ్మంగి, జడ్డంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రుల్లోని వార్డులు, రికార్డులు, మందుల నిల్వలను పరిశీలించి రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. రోగులకు సకాలంలో వైద్యం, అవసరమైన మందులు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు.వైద్య సిబ్బంది సేవాభావంతో పనిచేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. సాధ్యమైనంత వరకు స్థానికంగానే వైద్యం అందించాలని, అవసరమైన సందర్భాల్లో మాత్రమే మెరుగైన వైద్యం కోసం రిఫర్ చేయాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.

### అమీనాబాద్ ఆశ్రమ పాఠశాలలో తనిఖీ

అమీనాబాద్ ఆశ్రమ పాఠశాలను ఎమ్మెల్యే శిరీషాదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, ఆహార మెనూ, నిత్యావసర సరుకుల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, నాసిరకం లేదా కాలం చెల్లిన సరుకులను వినియోగించవద్దని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు.

### సచివాలయంలో తనిఖీ

అనంతరం సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే... రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని, సిబ్బంది సకాలంలో విధులకు హాజరై ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. తుఫాను కారణంగా ఇంటి గోడ కూలిపోయిన కురుసల చంటికి రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు.

ప్రభుత్వ పరంగా సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో టీడీపీ నాయకులు గణజాల తాతారావు, బారంగి అనుదీప్, కొంగర సావిత్రి, ఊట చిన్నబాబు, గంగిరెడ్ల బుజ్జయ్య, తహసీల్దార్ స్వామి, ఎస్ఐలు చినబాబు, వెంకటరావు, వీఆర్వోలు ఎస్. నాగేశ్వరరావు, భారతి, వైద్యులు సుష్మ, పావని తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎంసీ ఎన్నికల్లో తల్లిదండ్రులు భాగస్వాములు కావాలి

- 29న కమిటీ సభ్యుల ఎన్నిక, ప్రమాణ స్వీకారం
- ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రావు పిలుపు




ప్రజా భూమి ప్రతినిధి–అడ్డతీగల

పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ప్రగతిలో తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని అడ్డతీగల పీఎం శ్రీ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రావు కోరారు. 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించి పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికల్లో భాగంగా శుక్రవారం తుది ఓటర్ల జాబితాను విడుదల చేశారు. ఈ నెల 18న 472 మంది తల్లిదండ్రులతో ప్రాథమిక ఓటర్ల జాబితాను ప్రకటించగా, అభ్యంతరాలను స్వీకరించి సవరణల అనంతరం తుది జాబితాను ప్రదర్శించినట్లు తెలిపారు.ఈ నెల 29న కమిటీ సభ్యుల ఎన్నిక, ప్రమాణ స్వీకారం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. విద్యార్థి తల్లిదండ్రులు లేదా సంరక్షకుల్లో ఒకరికి మాత్రమే ఓటు హక్కు ఉంటుందని, ఎన్నికల నిర్వహణకు కనీసం 50 శాతం మంది తల్లిదండ్రులు హాజరు కావాలని స్పష్టం చేశారు. ఓటింగ్‌కు వచ్చేవారు ఆధార్ లేదా రేషన్ కార్డు వెంట తీసుకురావాలని సూచించారు. తల్లిదండ్రులందరూ ఎన్నికల్లో పాల్గొని పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి

### గురుకుల పాఠశాలలో '25 కోట్ల భారతీయుల కలలు' చిత్రలేఖన పోటీలు

ప్రజా భూమి ప్రతినిధి–అడ్డతీగల

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి, వారి నైపుణ్యాలను ప్రోత్సహించాలని భాజపా రాష్ట్ర కార్యదర్శి స్వప్నకుమారి అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకల్లో భాగంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా అడ్డతీగల గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో '25 కోట్ల భారతీయుల కలలు' అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు.ముఖ్యఅతిథిగా హాజరైన స్వప్నకుమారి విద్యార్థులు గీసిన చిత్రాలను పరిశీలించారు. వికసిత్ భారత్ సాధనలో యువత, విద్యార్థుల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. మారుమూల గిరిజన ప్రాంతాల విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడమే కార్యక్రమ ఉద్దేశమన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని తమ ఆలోచనలకు చిత్రరూపమిచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రభాకర్, కూటమి నాయకురాలు బీర వెంకటలక్ష్మి, పుడిగి ఆదిలక్ష్మి, పీరు వాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కోడూరు మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్‌గా భార్గవ బాధ్యతల స్వీకరణ

ప్రజాభూమి ప్రతినిధి కోడూరు, అవనిగడ్డ

కృష్ణాజిల్లా కోడూరు మండల పరిషత్ కార్యాలయానికి స్పెషల్ ఆఫీసర్‌గా భార్గవ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆయన కోడూరు మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటివరకు మచిలీపట్నంలో అసిస్టెంట్ ఎక్సైజ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించిన భార్గవను కోడూరు మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్‌గా నియమించారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కోడూరు మండల ఈఓఆర్డీ నాగరేవతి, కార్యాలయ సిబ్బందితో కలిసి భార్గవను మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. మండల పరిషత్ పరిధిలో ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని భార్గవ తెలిపారు.

## పిఐబి ఆధ్వర్యంలో 'వార్తాలాప్'.. మీడియా అవగాహన సదస్సు




ప్రజాభూమి ప్రతినిధి, శ్రీకాకుళం:

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య మీడియా వారధిలా కీలక పాత్ర పోషిస్తుంది: కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిభారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన పత్రికా సమాచార కార్యాలయం (పిఐబి) విజయవాడ ప్రాంతీయ కార్యాలయం డైరెక్టర్ జి. సురేష్ కుమార్ (ఐఐఎస్) నేడు శ్రీకా కుళంలో జిల్లా మరియు గ్రామీణ విలేకరుల కోసం ఒక రోజు 'పిఐబి వర్తాలాప్' మీడియా అవగాహన సదస్సును ప్రారంభించారు.కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లడంతో పాటు, అభివృద్ధి సంబంధిత జర్నలిజం, విజయగాథల కవరేజ్, సోషల్ మీడియా మెళకువలు, నకిలీ సమాచారాన్ని నిరోధించడం మరియు పత్రికా సమాచార కార్యాలయ పనితీరుపై అవగాహన కల్పించేందుకు విజయవాడ పిఐబి ప్రాంతీయ కార్యాలయం ఈ కార్యశాలను నిర్వహించింది.జర్నలిస్టులను ఉద్దేశించి సురేష్ కుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలు మరియు వివిధ కార్యక్రమాలపై నిజమైన, సమయానుకూల సమాచారాన్ని అందిస్తూ ప్రభుత్వం, మీడియా మధ్య పిఐబి కీలక వారధిగా వ్యవహరిస్తుందన్నారు. ఇటువంటి కార్యక్రమాలు వివిధ ప్రతిష్టాత్మక పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై మీడియాకు విస్తృత అవగాహన కల్పించడంలో సహాయపడతాయని పేర్కొన్నారు.కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ప్రత్యేక సందేశం పంపించారు. ఇందులో.. పిఎం ముద్రా యోజన, స్టార్టప్ ఇండియా, పిఎం విశ్వకర్మ, స్కిల్ ఇండియా, పిఎమ్ఇజిపి మరియు పిఎంకెవివై వంటి యువత కోసం ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను గుర్తించి ప్రస్తావించారు. యువత ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదిగేలా అవకాశాలు కల్పించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ప్రజల సంక్షేమానికే భారత ప్రభుత్వం తొలి ప్రాధాన్యం ఇస్తుందని పునరుద్ఘాటించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్ర మాలు, పథకాల ఫలాలను ప్రజలకు చేరవేసేలా మీడియా విస్తృత అవగాహన కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో మౌలిక సదుపాయాలు, జీవన ప్రమాణాల మెరుగుదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను కూడా కేంద్ర మంత్రి వివరించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ రెడ్డి తిరుపతి రావు మాట్లాడుతూ, గ్రామీణ సమస్యలు, గ్రామీణ ప్రజల ఆందోళనలపై ఎక్కువ దృష్టి సారిస్తూ 'డెవలప్‌మెం టల్ జర్నలిజం' (అభివృద్ధి జర్నలిజం) చేయాల్సిన ప్రాధాన్యతను నొక్కి చెప్పారు. విలేకరులు గొంతు లేని వారి గొంతుకని, గ్రామీణ సమస్యలను వెలుగులోకి తెచ్చి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో తోడ్పడగలరని అన్నారు. ప్రభుత్వ పథకాల ఫలాలు నిజమైన లబ్ధిదారులకు అందేలా చూడటానికి వాటిపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. పథకాల ప్రయో జనాల్ని, లబ్ధిదారుల జీవితాలు ఎలా మారుతున్నాయో తెలిపే కథనాలు రాయాలని, అదే సమ యం లో పథకాల సమర్థవంతమైన అమలు కోసం నిర్మాణాత్మక విమర్శలకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్డిఎమ్) శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఉద్యోగాలు కల్పించే వారిగా మారేందుకు బ్యాంకింగ్ వ్యవస్థ ఎలా తోడ్పడుతుందో వివరించారు. కేంద్ర సాయంతో నడిచే పథకాలు మరియు బ్యాంకింగ్ వ్యవస్థపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని మీడి యాను కోరారు. సమాచార, పౌరసంబంధాల శాఖ డిఐపిఆర్ఓ చెన్నకేశవరావు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి కె.వి. రమణ మరియు వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల సీనియర్ అధికారులు కూడా ఈ కార్యశాలలో ప్రసంగించారు.కేంద్ర ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై విలేకరులు తమ అభిప్రాయాలను పంచుకున్న ఇంటరాక్టివ్ సెషన్‌తో అవగాహన సదస్సు ముగిసింది.

## పులివెందులలో ఎంపీ అవినాష్ రెడ్డి ప్రజా దర్బార్

### కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు హామీల అమలు ఎప్పుడు? మహిళలకు రూ.1500, నిరుద్యోగులకు రూ.3000 ఎక్కడ? అంటూ ప్రభుత్వాన్ని నిలదీసిన ఎంపీ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

కూటమి ప్రభుత్వం ఎన్ని కుట్రలు పన్నినా వైఎస్సార్‌సీపీ తాము చేసిన అభివృద్ధిని చూపిస్తూ పులివెందుల మున్సిపాలిటీలో గెలుపు సాధిస్తా మని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.తన నివాసానికి వచ్చిన నాయకులు, కార్యకర్తలతో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ లో ఆయన మాట్లాడుతూ, పులివెందులలో జరిగిన అభివృద్ధిని ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు.మేము పులివెందులకు ఏం చేశామో పులివెందుల ప్రజలకు తెలుసు అని ఆయన అన్నారు. అనంతరం కూటమి ప్రభుత్వ పనితీరును తప్పుబడుతూ మహిళలకు రూ.1500, నిరుద్యోగులకు రూ.3000 వంటి పథకాలను ఇంకెప్పుడు ప్రారంభిస్తారని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎన్నికల హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

# బందరులోని ప్రతి ప్రాంతంలో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

### ❖కృష్ణా జిల్లా మొత్తాన్ని మోడల్ జిల్లాగా మార్చి చూపించేలా కృషి చేస్తున్నాం ❖జిల్లా కోర్టు సెంటర్ వద్ద డ్రైనేజీ నిర్మాణ పనుల్ని అధికారులతో కలిసి పరిశీలించిన మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం మున్సిపాలిటీ పరిధిలో డ్రైనేజీ పనులకు అధిక ప్రాధాన్యమిచ్చామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ సెంటర్ వద్ద జరుగుతున్న డ్రైనేజీ పనుల్ని అధికారులతో కలిసి పరిశీలించారు. పనుల్ని వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. మచిలీపట్నం మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.15 కోట్లు కేటాయించింది. గతంలో నిలిచిపోయిన పనులన్నింటినీ పూర్తి చేస్తున్నాం. రోడ్డు నిర్మాణాలను కూడా వేగంగా పూర్తి చేయనున్నాం. భవిష్యత్తులోనూ ఇబ్బందులు లేకుండా అమృత్ పథకంతో పూర్తి చేస్తాం. ఎస్టీపీలను కూడా త్వరితగతిన పూర్తి చేస్తున్నాం. మెడికల్ కాలేజీకి వెళ్లే పైపులైన్ల పనులు రైల్వే శాఖ అనుమతుల జాప్యంతో ఆగాయి. వాటిని పూర్తి చేసేలా రైల్వే అధికారులతో మాట్లాడుతున్నాం. ఇటీవలే హా మ్ పథకం ద్వారా కూడా అభివృద్ధి పనులు ప్రారంభించాం. పనులన్నీ పూర్తయితే ఎంత వర్షం వచ్చినా.. నీరు నిలిచే అవకాశమే ఉండదు. ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రజలు కూడా సహకరించాలని విన్నవించారు. రోడ్ల పక్కన, ఫుట్ పాత్‌ల వద్ద ఆక్రమణల కారణంగా అభివృద్ధి పనుల్లో జాప్యం జరుగుతోంది.డ్రైనేజీల్లో మురుగు తీసే అవకాశం లేకుండా పోతోంది. అందుకే నీరు రోడ్లపైకి చేరుతోంది. గత ఐదు సంవత్సరాల్లో కాలువల్లో సిల్టు కూడా తొలగించకపోవడంతోనే ఇప్పుడు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇప్పటికే డంపింగ్ యార్డును పూర్తిగా తొలగించాం. కొత్తగా కృష్ణా యూనివర్సిటీ వద్ద కొత్త యార్డు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలా అని నిరంతరం కృషి చేస్తున్నాం. కనెక్టివిటీ డ్రెయిన్లు అన్నీ పూర్తి చేస్తే మురుగు సమస్య అనేదే ఉండదు. కోనేరు సెంటర్ వద్ద ఉన్న ఇబ్బందులన్నీ పూర్తి చేస్తాం. కోనేరు సెంట ర్ వద్ద నీరు నిలిచే అవకాశం లేకుండా చర్య లు తీసుకోవడంతో పాటుగా.. ఐకానిక్ నిర్మాణంగా కోనేరు సెంటర్ ను మార్చబోతున్నాం. ధర్నాల చెరువు వద్ద కూడా అభివృద్ధి పనులు చేపట్టాం. బందరు పోర్టు పరిశీ లన సమయంలో గిలకలదిండి నుండి బందరు కాలువను కలపడం ద్వారా, అక్కడి నుండి అమరావతి వరకు వాటర్ వేస్ నిర్మాణం చేయొచ్చని ముఖ్యమంత్రికి ప్రతిపాదించాం. ఈ జలరవాణా మార్గం అందుబాటులోకి వస్తే రవాణా అత్యంత సులభతరం అవుతుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. ఇప్పటికే గోవా షిప్ యార్డు సంస్థ వచ్చింది. మరో రూ.1500 కోట్లతో రిఫైనరీ కూడా బందరుకు రాబోతోంది. కోస్టల్ హైవేకు సంబంధించిన ప్రతిపాదనలు కూడా ముఖ్యమంత్రిగారికి అందించాం. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తయితే బందరు అభివృద్ధి ఊహలకు అందని స్థాయిలో ఉంటుందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# ఆలోచనలకు రెక్కలు.. ప్రతిభకు అవకాశాలు

### ❖సృజనాత్మక ఆర్థిక రంగంలో విస్తృత అవకాశాలు ❖డిజిటల్ సాంకేతికత, ఏఐతో ప్రతిభకు పట్టం ❖అమరావతిలో క్రియేటివ్ ఇండస్ట్రీకి కొత్త ఊపు ❖ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఏపీ క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్ చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి



ప్రజాభూమి ప్రతినిధి, మంగళగిరి:

సృజనాత్మకత, ప్రతిభ, సాంకేతికత కలయికతో యువతకు కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. సృజనాత్మక ఆర్థిక రంగం (క్రియేటివ్ ఎకానమీ) వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో కళలు, డిజైన్, చలనచిత్రం, సంగీతం, యానిమేషన్, గేమింగ్, డిజిటల్ కంటెంట్, ప్రకటనలు, ఫ్యాషన్ తదితర రంగాల్లో ప్రతిభావంతులకు అపార అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.శుక్రవారం మంగళగిరి లోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్టీఐ హెచ్)లో ఏపీ క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్, ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం, జాడెక్స్ ఇన్నోవిజన్ ప్రైవేట్ లిమిటెడ్,ఫిల్మ్ ఆర్క్ సంయుక్త ఆధ్వర్యంలో అమరావతి క్రియేటివ్ ఎకానమీపై వర్క్ షాప్ జరిగింది. ఈ వర్క్ షాప్ ను ఏపీ క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్ చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి ఉదయం ప్రారంభించగా.. సాయంత్రం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి దాదాపు 300 మంది యువతీయువకులు హాజరయ్యారు. మంత్రివర్యులు కందుల దుర్గేష్ సహాయ సహకారాలతో జరిగిన కార్యక్రమంలో కథా రచన, దర్శకత్వం, నిర్మాణం, ఎడిటింగ్, దృశ్య వీఎఫ్ఎక్స్, యానిమేషన్ వంటి విభాగాలపై అవగాహన కల్పించారు. స్థానికంగానే సృజనాత్మక యువతకు మంచి అవకాశాలు లభించేలా జాడెక్స్ ఇన్నోవిజన్ ప్రైవేట్ లిమిటెడ్, ఫిల్మ్ ఆర్క్ బృంద సభ్యులు శిక్షణ అందించారు.ఈ సందర్భంగా తేజస్వి పొడపాటి మాట్లాడుతూ ప్రతిభావంతులైన సినీ దర్శకులు, కంటెంట్ సృష్టికర్తలు, యానిమేటర్లు, వీఎఫ్ఎక్స్ కళాకారులు, కథకులు, సృజనాత్మక ఆవిష్కర్తలను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన ఈ కార్యక్రమాన్ని చూడటం ఎంతో స్ఫూర్తినిచ్చిందన్నారు. అమరావతిలో సృజనాత్మకత, ఆవిష్కరణలను ప్రోత్సహించడంతో పాటు, సృజనాత్మక రంగంలోని ప్రతిభావంతులకు కొత్త అవకాశాలను కల్పించే ఈ ముఖ్యమైన కార్యక్రమంలో భాగస్వామిగా ఉండటం నాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ డిజిటల్ సాంకేతికతతో పాటు కృత్రిమ మేధస్సు (ఏఐ) అందుబాటులోకి రావడంతో సృజనాత్మక రంగంలో పనిచేసే వారికి కొత్త మార్గాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. యువత తమలోని సృజనాత్మకతను సాంకేతిక నైపుణ్యాలతో అనుసంధానం చేసుకుని ప్రపంచ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఆలోచనలను ఉత్పత్తులు, సేవలు, వ్యాపార అవకాశాలుగా మలుచుకునేలా అవసరమైన నైపుణ్యాభివృద్ధి, శిక్షణ, మార్గదర్శకత్వం అందించడం ద్వారా యువతకు మరింత చేయూతనివ్వాల్సిన అవసరం ఉందన్నారు. అమరావతి రాజధాని ప్రాంతం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో సృజనాత్మక పరిశ్రమలకు కూడా అనుకూల వాతావరణం ఏర్పడుతోందని పేర్కొన్నారు. సాంకేతికత, మౌలిక వసతులు, యువ ప్రతిభ, పెట్టుబడులు ఒకే వేదికపైకి వస్తే క్రియేటివ్ ఇండస్ట్రీ మరింత వేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. స్థానిక ప్రతిభకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడంతో పాటు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను పెంచేందుకు సృజనాత్మక రంగం కీలకంగా నిలుస్తుందని.. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున ప్రోత్సహిస్తోందని కలెక్టర్ తెలిపారు. ఆరెంజ్ ఎకానమీ విస్తరణతో సరికొత్త అవకాశాలు అందిపుచ్చుకునేలా చూస్తోందన్నారు.కార్యక్రమంలో జాడెక్స్ ఇన్నోవిజన్ బృంద సభ్యులు దివ్య కొనకళ్ల, రాఘవ చైతన్య, పి.శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యం




### పార్టీ సర్వసభ్య సమావేశంలో పరిశీలకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు

ప్రజాభూమి, హిందూపురం టౌన్


మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థి ఎవరన్నది కాకుండా కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా పనిచేయాలని టీడీపీ ఎన్నికల పరిశీలకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయాలను ప్రతి ఒక్కరూ గౌరవించి, కూటమి విజయానికి కృషి చేయాలని సూచిం చారు. హిందూ పురంలోని ఎమ్మెల్యే కార్యాల యంలో శుక్రవారం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టణ టీడీపీ సర్వసభ్య సమావేశంలో మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై విస్తృతంగా సమీక్షించారు. సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఇప్పటి నుంచే వార్డుల వారీగా పార్టీ శ్రేణులను సమన్వ యం చేసుకోవాలన్నారు. టికెట్ దక్కని వారు నిరుత్సాహపడకుండా పార్టీ నిర్ణయాన్ని గౌరవించాలని, టికెట్ పొందిన అభ్యర్థి విజయానికి అందరూ కలిసి పనిచేయాలని కోరారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ, కూటమి ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కూటమిలో భాగం గా జనసేన, బీజేపీకి కొన్ని వార్డులు కేటా యించినా అక్కడ కూడా టీడీపీ శ్రేణులు సమ న్వయంతో పనిచేసి కూటమి అభ్యర్థులను గెలిపిం చుకోవాలని అన్నారు. పరిశీలకులు నాగే శ్వర్ యాదవ్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నిక ల్లో విజయానికి క్షేత్రస్థాయి కార్యకర్తలే కీలకమన్నారు. ప్రతి వార్డులో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ఓటర్లతో నిరంతరం మమేకం కావాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు దక్కేలా నాయకత్వం నిర్ణయాలు తీసుకుంటుందని, అయితే అభ్యర్థి ఎంపిక అనంతరం అందరూ ఒకే తాటిపైకి వచ్చి గెలుపు కోసం పనిచేయాల్సిన బాధ్యత ఉందన్నారు. కూటమి పార్టీల మధ్య సమన్వయం బలంగా ఉంటే ఎన్నికల్లో పార్టీకి మరింత ప్రయోజనం చేకూరుతుందని పేర్కొ న్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాస రావు మాట్లాడుతూ, మున్సి పల్ ఎన్నికల్లో ప్రతి వార్డును సమన్వ యంతో ముందు కు తీసుకెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు బాధ్యతలు తీసుకోవాలని అన్నారు. టికెట్ కోసం పోటీ సహజమేనని, అయితే అభ్యర్థి ఖరారైన తర్వాత అంతా కలిసి పనిచేయడమే పార్టీ శ్రేణుల కర్తవ్యమని స్పష్టం చేశారు. వార్డుల వారీగా స్థానిక పరిస్థితులను అంచనా వేసుకుని ప్రజలతో సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని సూచించారు. పార్టీ ఆదేశాలను పాటిస్తూ కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. పార్టీ కోసం దీర్ఘకాలంగా పనిచేసిన నాయకులు, కార్యకర్తల సేవలను పరిగణనలోకి తీసుకోవడంతో పాటు ఆయా వార్డుల్లో ప్రజల్లో ఆదరణ, గెలుపు అవకాశాలను దృష్టిలో ఉంచుకుని అభ్యర్థుల ఎంపికకు ప్రాధాన్యం ఉంటుందని సమావేశంలో నాయకులు పేర్కొన్నారు. టికెట్ ఆశించే ప్రతి ఒక్కరూ పార్టీ నిర్ణయాన్ని గౌరవించి కూటమి అభ్యర్థి విజ యానికి కృషి చేయాలని సూచించారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికలకు టీడీపీ శ్రేణులను సమాయత్తం చేసే దిశగా సమావేశంలో కార్యాచరణపై చర్చిం చారు. వార్డుల వారీగా పార్టీ బలాబలాలు, నాయ కులు, కార్యకర్తల సమన్వయం, కూటమి పార్టీలతో కలిసి పనిచేసే విధానంపై సమీక్షిం చారు. రానున్న ఎన్నికల్లో పార్టీ జెండాను రెపరెపలాడించేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, సీనియర్ నాయకులు నాగరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్లు అనిల్‌కుమార్, రమేష్‌కుమార్, మాజీ కౌన్సిలర్లు, అనుబంధ విభాగాల నాయకులు, చంద్ర మోహన్ యాదవ్, రాఘవేంద్ర, అమర్‌నాథ్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూడు మద్యం దుకాణాలకు దరఖాస్తుల ఆహ్వానం

### అక్టోబర్ 1 అర్ధరాత్రి వరకు దరఖాస్తుల స్వీకరణ 5న లక్కీ డ్రా

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణం, చిలమత్తూరు, పరిగి మండలాల పరిధిలో రెన్యువల్ కాని మూడు మద్యం దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. అనంతపురం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఎస్.కె.డి.వి. ప్రసాద్, శ్రీ సత్యసాయి జిల్లా ఎక్సైజ్ అధికారి బి.నరసింహులు ఆదేశాల మేరకు శుక్రవారం హిందూపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో టెండర్ బాక్సును ఏర్పాటు చేశారు. జిల్లా గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని గెజిట్ నంబర్ 50, చిలమత్తూరు మండలంలోని గెజిట్ నంబర్ 56, పరిగి మండలంలోని గెజిట్ నంబర్ 58 పరిధిలో ఒక్కొక్కటి చొప్పున మొత్తం మూడు మద్యం దుకాణాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఆసక్తి ఉన్న వారు హిందూపురం ఎక్సైజ్ స్టేషన్‌లో నేరుగా దరఖాస్తులు సమర్పించవచ్చని, ఆన్‌లైన్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. దరఖాస్తుల స్వీకరణ గడువు అక్టోబర్ 1 అర్ధరాత్రి వరకు ఉంటుందని తెలిపారు. దరఖాస్తుదారుల సమక్షంలో అక్టోబర్ 5న జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా నిర్వహించి దుకాణాలను కేటాయించనున్నట్లు ఎక్సైజ్ సీఐ ఎస్. లక్ష్మి దుర్గయ్య వెల్లడించారు.





Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

# ప్రజాభూమి

**జనరల్** 13

శనివారం 26 సెప్టెంబరు 2026


# చెరువులుకాదు- రహదారులే...!

- వర్షం వస్తే జలమయం కోట గ్రామం ప్రజలు విలవిల.
- ఆక్రమణల చెరలో చెరువులు - స్తంభించిన ప్రజాజీవనం.
- కోట గ్రామంలో అరకొర చర్యలతో చేతులెత్తేస్తున్న అధికారులు.




**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**

చినుకు పడితే చాలు ఆ గ్రామం జలదిగ్బంధంలో చిక్కుకుపోతుంది.దీంతో ఆగ్రామంలో పురవీధుల్లో రహదారులు చెరువులను తలపిస్తాయి. ఇది కే.గంగవరం మండలం 'కోట' గ్రామంలో పలు సందర్భాల్లో కురుస్తున్న వర్షాలకు నెలకొన్న దయనీయ పరిస్థితి. గత ఐదారు ఏళ్లుగా ఈ సమస్య తీవ్రంగా వేధిస్తున్నా, ప్రజాప్రతినిధులు, అధికారులు మాత్రం తాత్కాలిక ఊరట చర్యలతో చేతులు దులుపుకుంటున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదని గ్రామస్తులు ఆవేదన తోపాటు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఆక్రమణల కోరల్లో జీవనాడులు (చెరువులు)**

ఒకప్పుడు గ్రామానికి జీవనాడులుగా, నీటి వనరులుగా వెలిగిన చెరువులు, గొయ్యిలు నేడు భూ ఆక్రమణదారుల చేతుల్లో చిక్కుకున్నాయి. చెరువు జాగాలను ఇష్టానుసారంగా ఆక్రమించి పాకలు వేయడం, గడ్డి మేటులు (పశువులకు గ్రాశాలు) నిలవు పెట్టడంతో పాటు తూముల వద్ద ఆటంకాలు సృష్టించడమే ఈ ముంపునకు ప్రధాన కారణమని స్పష్టంగా కనిపిస్తుంది. వర్షపు నీరు సజావుగా ముందుకు సాగే మార్గాలు ప్రదానంగా మూసుకుపోవడంతో, నీరంతా ప్రధాన రహదారులపైకి చేరి చినుకు పడితే చెరువులను తలపిస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందుల్లో పెట్టేస్తుంది. దీంతో వాహనచోదకులు, పాదచారులు రాకపోకలు సాగించలేక ఈ పరిస్థితుల్లో తీవ్ర అవస్థలు పడుతున్నారు.

**సమస్య వస్తే హడావుడి ఆ తర్వాత చర్యలు శూన్యం.**

ప్రతిసారి వర్షాలు పడి ఊరు మునిగినప్పుడు స్థానిక నాయకులు, అధికారులు గ్రామాన్ని సందర్శించి హడావుడి చేయడం పరిపాటిగా మారింది. తూముల వద్ద నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న చెత్తను తొలగించి తాత్కాలికంగా నీటిని పంపించి "పని పూర్తయింది" అని చేతులు దులుపుకుని మమ అనిపించుకుంటున్నారు. వర్షాలు తగ్గు ముఖం పట్టగానే ఈ సమస్యను పూర్తిగా మరిచిపోతున్నారు . మళ్లీ వర్షం పడితే పాత కథే పునరావృతమవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పి.జి.ఆర్.ఎస్ లో ఫిర్యాదులు చేసినా ఫలితం శూన్యం**

పంచాయతీ అధికారులు ఆక్రమణలపై స్పందించక పోవడంతో స్థానిక యువత పలు మార్లు స్పందన పి.జి.ఆర్.ఎస్ ద్వారా ఉన్నతాధికారులకు వినతిపత్రాలు అందజేశారు. గ్రామ ఆస్తులను కాపాడాల్సిన పంచాయతీ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని వారు ఆరోపిస్తున్నారు.

**'చేపల చెరువులుగా మార్చడమే శాశ్వత పరిష్కారం**

ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించాలంటే వెంటనే ఆక్రమణలను తొలగించి చెరువులను పునరుద్ధరించాలని కోట గ్రామస్తులు ఈసందర్భంగా డిమాండ్ చేస్తున్నారు. గతంలో ఉన్నట్లుగానే ఈ చెరువులను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చేపల పెంపకానికి లీజుకు ఇవ్వడం ద్వారా చెరువులు ఆక్రమణకు గురికాకుండా ఉంటాయని వర్షపు నీరు సజావుగా చెరువుల్లోకి చేరి ఊరు ముంపునకు గురికాకుండా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు..లీజు ద్వారా వచ్చే ఆదాయంతో గ్రామ పంచాయతీకి ఆర్థిక వనరులు సమకూరుతాయని దీంతో ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం, పంచాయతీ అధికారులు స్పందించి కోట గ్రామాన్ని ముంపు బారిన పడకుండా కాపాడాలని, ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# గోదావరి డెల్టా పునర్నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు
- పలివెల రేవడిలో ముంపునకు గురైన వరి పొలాల పరిశీలన.



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.**

అర్నాబ్ తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన వరి పొలాలను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శుక్రవారం కొత్తపేట మండలం పలివెల రేవడిలో పరిశీలించారు. వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పంట నష్టాన్ని అంచనా వేస్తూ రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పంట పొట్ట దశలో ఉండగానే నీటమునగడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి డెల్టాలో సాగునీటి, ముంపు సమస్యలు తీవ్రరూపం దాల్చడానికి గత ఐదేళ్లలో కాలువల నిర్వహణ నిర్లక్ష్యానికి గురికావడమే ప్రధాన కారణమని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సాగునీటి సంఘాల ఏర్పాటుతో పాటు కాలువలు, మురుగు కాలువల పూడిక తీత పనులను చేపట్టి రైతులకు ఉపశమనం కల్పించారని తెలిపారు. గోదావరి డెల్టా సమగ్ర పునర్నిర్మాణంపై పిచ్చుకలంకలో నిర్వహించిన సభలో తాను ముఖ్యమంత్రికి వినతిపత్రం అందించగా, డెల్టా పునరుద్ధరణ కు రూ.3 వేల కోట్లు కేటాయించినట్లు అసెంబ్లీలో ప్రకటించారని పేర్కొన్నారు. డెల్టా ఆధునికీకరణలో భాగంగా లైడార్ సర్వే చేపట్టినట్లు, అది పూర్తయిన అనంతరం డీపీఆర్‌ల ఆధారంగా పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. శిథిలావస్థకు చేరిన లాకులు, స్లూయిసులు, అండర్‌టన్నెల్లు, వీర్లు, వంతెనలు, సాగు, మురుగు నీటి పారుదల వ్యవస్థలను పూర్తిస్థాయిలో పునర్నిర్మించి, గ్రావిటీ విధానంలో రైతులకు సాగునీరు అందించేలా చర్యలు చేపడతామని చెప్పారు. ఈ పనులు 2027లో ప్రారంభమయ్యేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. సెంట్రల్ డెల్టాలో 2 లక్షల ఎకరాలు, ఈస్టర్న్ డెల్టాలో 2.5 లక్షల ఎకరాలు, పశ్చిమ డెల్టాలో 5.6 లక్షల ఎకరాలు కలిపి మొత్తం 10 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించి అభివృద్ధి చేసే దిశగా కార్యాచరణ సాగుతోందని వివరించారు. నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్వయంగా కాలువలను పరిశీలిస్తూ సమస్యలు ఉన్న చోట వెంటనే పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నారని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన కాంట్రాక్టర్లు, అధికారులపై కూడా చర్యలు తీసుకున్నారని తెలిపారు. డెల్టా పునర్నిర్మాణ పనులు పూర్త య్యే వరకు కొంత అసౌకర్యం తప్పదని, అయితే ప్రస్తుతం ముంపు నీరు తొలగించేం దుకు ప్రభుత్వం అత్యవసర చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# రూ.1.44 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

**బీటీ రహదారి, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సారథి**



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి మండలంలో రూ.1.44 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఆగిరిపల్లి--విజయవాడ ప్రధాన రహదారి నుంచి నూగొండపల్లి వరకు 2 కిలోమీటర్ల మేర రూ.94 లక్షలతో నిర్మించనున్న ఆర్‌అండ్‌బీ బీటీ రహదారి, ఆగిరిపల్లి యాదవుల మండపం నుంచి మెట్ల కోనేరు వరకు రూ.50 లక్షల ఎంపీ లాడ్స్ నిధులతో చేపట్టనున్న డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. నియోజకవర్గంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి పార్థసారథి తెలిపారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# ఎడతెరిపిలేని వర్షాలతో అల్లాడుతున్న వేలేరుపాడు.



**ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు.**

గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో వేలేరుపాడు మండల ప్రజలు అల్లాడిపోతున్నారు. ఈ వర్షాల కారణంగా ఉధృతంగా వాగులు పొంగిపొర్లటం, గోదావరి వరద, శబరి వరద ఉధృతం కావడంతో పలు గ్రామాలకు రహదారులు అయ్యాయి. దీనితో అధికారులు అప్రమత్తమై వాగులు వంకల్లో ప్రజల ఎవరిని దాటనివ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎద్దువాగుపై వరద చేరటంతో , ఖమ్మరి గూడెం వద్ద పెద్దవాగు ఉద్రుతికి కాజవే తెగిపోవటం తో ఆపై గ్రామాలకు రహదారి సౌకర్యంకోల్పోయారు. ఇది ఇలా ఉంటే రైతులు వేసిన మిర్చి,అపరాలు వంటి పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయి.

# రావులపాలెం మండల పరిషత్‌కు ప్రత్యేకాధికారి బాధ్యతల స్వీకరణ

**తుఫాన్ సహాయక చర్యలపై అధికారులతో తొలి సమీక్ష.**




**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.**

మండల పరిషత్ అధ్యక్షుల పదవీకాలం సెప్టెంబర్ 23తో ముగియడంతో ప్రభుత్వం అన్ని మండల పరిషత్‌లకు ప్రత్యేక అధికారులను నియమించింది. ఇందులో భాగంగా రావులపాలెం మండల పరిషత్ ప్రత్యేకాధికారిగా నియమితులైన సీహెచ్. కాశీ విశ్వనాథ్ చౌదరి, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ (ఆలమూరు), శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ అభివృద్ధి అధికారులు, మండల స్థాయి అధికారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రత్యేకాధికారి మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తుఫాన్ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని సహాయక చర్యలను సమర్థవంతంగా చేపట్టాలని, అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తూ సహాయ చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు.

# కొత్తపేటలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

**హాజరైన బడేటి చంటి, రెడ్డి అప్పలనాయుడు**



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

వినాయక చవితి మహోత్సవాల సందర్భంగా ఏలూరు నియోజకవర్గం కొత్తపేటలో కె.ఎం. కింగ్స్ కమిటీ,చోడిదిబ్బ శ్రీ లక్ష్మీ గణపతి శ్రీకృష్ణ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ (చంటి), ఏపీఎస్‌ఆర్టీసీ విజయవాడ జోన్-2 చైర్మన్, జనసేన ఏలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి రెడ్డి అప్పలనాయుడు హాజరై విఘ్నేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదానం మహాదానమని,భక్తి కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. వినాయకుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పలువురు నాయకులు,ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా గణపతి నిమజ్జనోత్సవాలు.




**ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు.**

మండల కేంద్రమైన వేలేరుపాడు సంత బజారులోను,జగన్నాధపురం గణపతి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన గణనాధుల ఊరేగింపులు నిమజ్జోత్సవాలు జన సందోహం మధ్య శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మందిరాల్లో గణపతులకు నిత్య పూజలు కొనసాగాయి. ఈ మందిరల్లో ప్రముఖులు ఎంతో మంది భక్తిశ్రద్ధలతో ఉదయం సాయంత్రం పూజలు నిర్వహించారు అదేవిధంగా గణపతికి ఎంతో ప్రీతిపాత్రమైన నైవేద్యాలను సమర్పించడం జరిగింది. ఇదేవిధంగా ఆఖరి రోజు ఊరేగింపు కోలాటాలు డప్పు డాన్సులు డీజే మాతలతో మూడు రకాలుగా వేలేరుపాడు మొదలు ఎర్రబోరు, నాగులగూడెం, శివకాశిపురం,బుర్రతోగు,పూచి రాల కాలనీ మీదుగా భూదేవి పేట వరకు కొనసాగింది. ఈ గ్రామాల ప్రజలంతా అంగరంగ వైభవంగా జరిగిన ఊరేగింపుల్లో పాల్గొని గణపతికి నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏ విధమైన అపసృతులు చోటుచేసుకుండా ఎస్సై నవీన్ కుమార్, సిబ్బంది. ఆలయ కమిటీ ప్రముఖులు కొల్లూరు సత్తిపండు, ఎర్ర మల్లేశ్వరరావు, మధు, కర్పూరపు నాని, వసుమతి దుర్గాప్రసాద్,పుట్టా శీను, గిరీష్, శివ, రాజశేఖర్, పాలడుగుల సురేంద్ర, అల్లాడి సత్తిపండు లు తదితరులంతా తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

# కొవ్వాడ కాలువ ఉధృతితో నీట మునిగిన పంటలు

**భారీ వర్షాలతో 2,676 ఎకరాల వరి, 108 ఎకరాల మినుము పంటకు నష్టం**



**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు కొవ్వాడ కాలువ ఉధృతంగా పొంగి పొర్లడంతో తాళ్లపూడి మండలంలోని పంట పొలాలు జలమయమయ్యాయి. ఏపుగా పెరుగుతున్న దశలో ఉన్న వరి పంట నీట మునగడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెట్టుబడులు నీటిపాలై, చేతికందే దశలో ఉన్న పంట కళ్ల ముందే మునిగిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.మండలంలో 1,083 హెక్టార్ల (సుమారు 2,676 ఎకరాల) వరి, 43.78 హెక్టార్ల (సుమారు 108 ఎకరాల) మినుము పంటలు నీట మునిగినట్లు మండల వ్యవసాయ అధికారి రుచిత తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో పంట నష్టాలను పరిశీలించి, వెంటనే నష్టం అంచనా వేసి తగిన పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

# జాబ్ కార్డుదారులందరికీ పని కల్పిస్తాం




**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

జాబ్ కార్డులు ఉన్న వారందరికీ పని కల్పించేలా చర్యలు తీసుకుంటామని డ్వామా పీడీ ఎ. నాగమహేశ్వరరావు తెలిపారు. తాళ్లపూడి మండల ఎన్‌ఆర్‌జీఎస్ పనులపై సామాజిక తనిఖీ, ప్రజావేదిక కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. తనిఖీల్లో గుర్తించిన పొరపాట్లను సరిదిద్దుకునే అవకాశం కల్పిస్తామని, స్పందించని, తప్పులకు కారణమైన సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. 2025-26 సంవత్సరంలో రూ.10.60 కోట్లకు పైగా పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌వో విజయరాజు, డీ. నరేష్, డిప్యూటీ ఎంపీడీవో బి. అమ్మిరాజు, ఎస్‌ఆర్‌పీ బి. సూర్యచక్రం, ఏపీవో సీహెచ్. రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రపురం పట్టణంలో అభివృద్ధి పనులకు మంత్రి సుభాష్ శంకుస్థాపనలు.



**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.**

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శుక్రవారం రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలోని 3వ, 4వ వార్డుల్లో పలు అభివృద్ధి పనులకు జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్.ఆర్. రాజు, డి. శ్రీకాంత్, పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఉండవల్లి శివ ఆధ్వర్యంలో శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. పట్టణాల్లో డ్రైనేజీ, రహదారులు, తాగునీరు వంటి ప్రాథమిక అవసరాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. అభివృద్ధి ఒక నిరంతర ప్రక్రియ అని, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి వార్డులో పనులు చేపడుతున్నామని తెలిపారు. రామచంద్రపురం పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల సూచనలను పరిగణనలోకి తీసుకుంటూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ ప్రభాకర్, కూటమి పార్టీ నాయకులు కట్టా నాగేశ్వరరావు, అల్లం శ్రీనివాస్, అంకం శ్రీనివాస్, కంచుమర్తి బాబురావు, కొండ్రెడ్డి శ్రీనివాస్, పదం మూర్తి, బళ్ళ శివ, మనోజ్, వాసంశెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జలదిగ్గంధంలో మండలంలో వివిధ గ్రామాలు

**అప్రమత్తంగా రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది: తహసీల్దార్ లక్ష్మి లావణ్య**



**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

తుఫాన్ కారణంగా మండలంలో ఏర్పడిన ఇబ్బందులను తొలగించేందుకు అత్యవసర చర్యలు చేపడుతున్నామని తాళ్లపూడి తహసీల్దార్ లక్ష్మి లావణ్య తెలిపారు. సిబ్బందిని అప్రమత్తం చేసి అవసరమైన పనులు వెంటనే చేపట్టాలని ఆదేశించినట్లు చెప్పారు. మండలంలో అన్ని గ్రామాలలో ప్రధానంగా డ్రైన్లు పూడికతో వాటర్ ఎక్కడికక్కడే నిలిచిపోయాయి అన్నారు. తిరుగుడు మెట్ట నలువైపులా కొవ్వాడ కాలవతో జలదిగ్బంధమైంది. మలకపల్లి డ్యాం వద్ద రైతుల సహకారంతో గుర్రపుడెక్క, పూడిక తొలగింపు పనులు చేపట్టారు. వేగేశ్వరపురంలో డ్రైనేజీ పూడిక తీయించి వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. ప్రక్కిలంక ఎస్సీ ఏరియాలో అంగన్వాడీ కేంద్రం సమీపంలో నిలిచిన నీటిని మోటార్ ద్వారా బయటకు పంపే ఏర్పాట్లు చేశారు. మాంటిస్సోరి స్కూల్ వద్ద వర్షపు నీరు నిలిచిపోవడంతో బ్లాక్ అయిన డ్రైన్లను శుభ్రం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. కొన్నిచోట్ల ప్రజలే స్వచ్ఛందంగా తమ ఇంటి ముందున్న వర్షపు నీటిని బయటకు పంపేందుకు మోటర్ల ఏర్పాటు చేసుకున్నారు. రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది అప్రమత్తంగా ఉండి మండలాన్ని సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు చర్యలు కొనసాగిస్తున్నారని తహసీల్దార్ వెల్లడించారు.

# మూలాలను మరవని సంస్కృతి

## పితృపక్షాల విశిష్టత -- కృతజ్ఞతే అసలైన అంతరార్థం

ప్రజాభూమి పోరుమామిళ్ల :
"ఒక తరం వెళ్లిపోతుంది... మరో తరం వస్తుంది. కానీ తరాల మధ్య స్మృతి అనే అదృశ్య బంధం నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది."
మనిషి తన పుట్టినరోజును ఆనందంగా జరుపుకుంటాడు. పండుగలను వైభవంగా నిర్వహిస్తాడు. కానీ తన ఉనికికి పునాది వేసిన పూర్వీకులను స్మరించుకోవడానికి ప్రత్యేక సమయాన్ని కేటాయించిన సంస్కృతి భారతీయ సంస్కృతి. అదే పితృపక్షం లేదా మహాలయ పక్షం. "మొక్కై వంగనిది మానై వంగునా?" అన్నట్లుగా చిన్నతనం నుంచే పెద్దలను గౌరవించడం, మూలాలను గుర్తుంచుకోవడం నేర్పించే ఈ పర్వం కేవలం ఆచారం కాదు.. తరతరాల కృతజ్ఞతకు ప్రతీక.

పూర్వీకుల స్మరణకు పవిత్ర కాలం –
భాద్రపద బహుళ పాడ్యమి నుంచి అమావాస్య వరకు ఉండే పక్షాన్ని సాధారణంగా పితృపక్షంగా ఆచరిస్తారు. పూర్వీకులు మరణించిన తిథిని అనుసరించి శ్రాద్ధకర్మలు నిర్వహించడం సంప్రదాయం. తిథి తెలియని వారు మహాలయ అమావాస్య రోజున పితృదేవతలను సామూహికంగా స్మరించుకుంటారు.
శ్రాద్ధం, తర్పణం, పిండప్రదానం, అన్నదానం వంటి ఆచారాల ద్వారా పూర్వీకుల పట్ల కృతజ్ఞతను వ్యక్తం చేస్తారు.
"విత్తు లేనిదే చెట్టు లేదు.. పూర్వీకులు లేనిదే మన ఉనికి లేదు."
ఈ సత్యాన్ని గుర్తుచేసే సందర్భమే పితృపక్షం.

కర్ణుడి కథ చెప్పే సందేశం –
పితృపక్ష ప్రాధాన్యాన్ని వివరించే సందర్భంలో కర్ణుడి కథను పురాణాలు ప్రస్తావిస్తాయి. మహాభారత యుద్ధానంతరం స్వర్గానికి చేరిన కర్ణుడికి ఆహారానికి బదులుగా బంగారం, రత్నాలు లభించాయని కథనం. తాను జీవితకాలంలో అనేక దానాలు చేసినప్పటికీ పూర్వీకులకు అన్నపానాదులు సమర్పించలేదని తెలుసుకున్న కర్ణుడు తన లోపాన్ని గ్రహిస్తాడు. అనంతరం భూమికి వచ్చి పితృకార్యాలు



నిర్వహించాడని పురాణగాథ చెబుతుంది.
ఈ కథలోని అంతరార్థం ఒక్కటే---దానం ఎంత చేసినా, మన మూలాలను మరచిపోవద్దు.

శ్రద్ధతో చేసేదే శ్రాద్ధం :
'శ్రాద్ధం' అనే పదానికే శ్రద్ధతో చేయడం అనే భావం ఉంది. పూర్వీకుల తిథిని అనుసరించి శ్రాద్ధకర్మ నిర్వహించడం, తర్పణం చేయడం, పిండప్రదానం చేయడం, అన్నదానం చేయడం వంటి ఆచారాలు ఇందులో భాగం.
ఇవి కేవలం కర్మకాండలుగా కాకుండా కృతజ్ఞత, కుటుంబ బంధం, బాధ్యత, సేవ వంటి విలువలను తరతరాలకు అందించే సామాజిక సంప్రదాయాలుగా కూడా చూడవచ్చు. "తల్లిదండ్రుల మీద దయ లేని పుత్రుండు పుట్టనేమి? గిట్టనేమి?" అన్న భావం మన పెద్దల పట్ల బాధ్యతను గుర్తుచేస్తుంది.

ఆచారం వెనుక మానసిక అంతరార్థం
పూర్వీకుల జ్ఞాపకాలను నెమరువేసుకోవడం కుటుంబ చరిత్రను తెలుసుకునే అవకాశాన్ని కల్పిస్తుంది. పెద్దల జీవిత అనుభవాలు, వారి కష్టాలు, విలువలు, త్యాగాలను తరువాతి తరాలు తెలుసుకుంటాయి. తమ కుటుంబ మూలాలను అర్థం చేసుకోవడం ద్వారా వ్యక్తిలో కృతజ్ఞత, అనుబంధం, కుటుంబ గుర్తింపు వంటి భావాలు బలపడవచ్చు. ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబాలకు వారి జ్ఞాపకాలను గౌరవంగా స్మరించుకునే సందర్భాలు భావోద్వేగాలను అర్థం చేసుకోవడంలో, కుటుంబ సభ్యులు పరస్పరం ధైర్యం చెప్పుకోవడంలో తోడ్పడతాయి.

ప్రకృతితోనూ అనుబంధమే –



పితృపక్ష ఆచారాల్లో పక్షులకు, ముఖ్యంగా కాకులకు ఆహారం పెట్టడం కొన్ని ప్రాంతాల్లో సంప్రదాయంగా కొనసాగుతోంది. దీన్ని పర్యావరణ పరిరక్షణకు నేరుగా శాస్త్రీయ నియమంగా చెప్పడం కంటే, జీవుల పట్ల దయ, ఆహారాన్ని పంచుకోవడం, ప్రకృతితో సహజీవనం అనే విలువలను గుర్తుచేసే ఆచారంగా చూడటం సముచితం.
"అన్నం పరబ్రహ్మ స్వరూపం" అన్న భారతీయ భావనలో ఆకలితో ఉన్న జీవికి ఆహారం అందించడం గొప్ప ధర్మంగా భావించబడింది. అందుకే పితృపక్షంలో అన్నదానం, పక్షులకు ఆహారం అందించడం వంటి సంప్రదాయాలకు ప్రత్యేక స్థానం ఏర్పడింది.

డీఎన్ఏ నుంచి కుటుంబ జ్ఞాపకాల వరకు
మన శరీరంలోని అనేక జీవసంబంధ లక్షణాలు జన్యువుల ద్వారా తరతరాలకు సంక్రమిస్తాయి. అయితే పితృపక్షాన్ని నేరుగా "జన్యుపరమైన కృతజ్ఞత"గా శాస్త్రీయంగా నిర్వచించడం కంటే, మన జీవితం, కుటుంబ చరిత్ర, విలువలు పూర్వతరాలతో ఎలా అనుసంధానమై ఉన్నాయో గుర్తుచేసే సాంస్కృతిక సందర్భంగా అర్థం చేసుకోవడం సరైనది.
పూర్వీకుల నుంచి వచ్చినది కేవలం జన్యు వారసత్వమే కాదు.. వారి ఆలోచనలు, సంప్రదాయాలు, జీవన విలువలు, అనుభవాలూ మనలోకి వస్తాయి.

నిజమైన నివాళి ఏది?
పితృపక్షం అంటే కేవలం పిండాలు పెట్టడం, తర్పణాలు చేయడం మాత్రమే కాదు. పూర్వీకులు కోరుకున్న మంచి విలువలను మన జీవితంలో ఆచరించడం కూడా వారికి ఇచ్చే గొప్ప నివాళే. వారు నాటిన మొక్కను కాపాడటం.. వారు నిర్మించిన కుటుంబ బంధాలను నిలబెట్టడం.. వారు నేర్పిన నిజాయితీ, సేవ, మానవత్వాన్ని కొనసాగించడం.. ఇవే వారి జ్ఞాపకాలను సజీవంగా ఉంచే మార్గాలు.
"చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు" కాకుండా, జీవించి ఉన్న తల్లిదండ్రులను గౌరవించడం, వృద్ధులను ఆదుకోవడం, కుటుంబ పెద్దల అనుభవాలను వినడం కూడా మన బాధ్యత.మూలాలను మరచిపోని మనిషే భవిష్యత్తును నిర్మించగలడు
కాలం మారుతోంది. జీవన విధానాలు మారుతున్నాయి. కుటుంబ వ్యవస్థలు మారుతున్నాయి. అయినా మన మూలాలను గుర్తుచేసే విలువలు మాత్రం తరతరాలకు కొనసాగాలి.
పితృపక్షం మనకు చెప్పే గొప్ప సందేశం ఇదే---
"గతాన్ని గౌరవించు.. వర్తమానాన్ని సద్వినియోగం చేసుకో.. భవిష్యత్తుకు మంచి వారసత్వాన్ని అందించు."
పూర్వీకులను స్మరించడం అంటే గతంలోనే జీవించడం కాదు; వారు అందించిన విలువలను వర్తమానంలో ఆచరించి, భావితరాలకు అందించడం. అందుకే పితృపక్షం ఒక కర్మకాండ మాత్రమే కాదు.. కృతజ్ఞతకు ప్రతీక, కుటుంబ మూలాలకు అద్దం, మానవ విలువలకు జ్ఞాపకం.
మూలాలను మరవని వృక్షమే బలంగా నిలుస్తుంది.
పూర్వీకులను మరవని సమాజమే విలువలను నిలబెట్టుకుంటుంది.

వ్యాసరచన : బొల్లు రామమోహన్
రచయిత, పోరుమామిళ్ల

# వంటలపై చిన్నతనం నుండే అవగాహన అవసరం

## -లిటిల్ చెఫ్స్ యమ్మీ కిచెన్'లో చిన్నారుల సందడి -ఫాస్ట్‌ఫుడ్ మోజుతో ఆరోగ్యంపై ప్రభావం-పాంచజన్య శ్రీనివాసులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్
మారుతున్న జీవనశైలిలో చిన్నారులు ఇంటి వంటకాలకు దూరమై ఫాస్ట్‌ఫుడ్, జంక్‌ఫుడ్‌కు ఆకర్షితులవుతున్నారని, ఈ అలవాటును చిన్నతనం నుంచే మార్చి ఆరోగ్యకరమైన ఆహారపు విలువను వారికి తెలియజేయాల్సిన అవసరం ఉందని పాఠశాల అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు పేర్కొన్నారు. ఇంటి వంటకాలపై పిల్లల్లో ఆసక్తి పెంచడంతో పాటు, వంటింటి పనుల్లో తల్లులకు సహాయపడే అలవాటును పెంపొందించాలనే ఉద్దేశంతో 'లిటిల్ చెఫ్స్ యమ్మీ కిచెన్' కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఒకటో తరగతి చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తమ తమ ఇళ్ల నుంచి వివిధ రకాల ఆహార పదార్థాలను తీసుకొచ్చిన చిన్నారులు వాటిని అందంగా అమర్చి, ఉపాధ్యాయుల పర్యవేక్షణలో వివిధ వంటకాలను సిద్ధం చేశారు. చిన్నారులు స్వయంగా ఆహార పదార్థాలను తయారు చేయడం, వాటి గురించి తెలుసుకోవడం, ఇతరులతో పంచుకోవడం ద్వారా కార్యక్రమం సందడిగా సాగింది. ఈ సందర్భంగా పాంచజన్య శ్రీనివాసులు



మాట్లాడుతూ, ఫాస్ట్‌ఫుడ్, జంక్‌ఫుడ్‌లో సాధారణంగా అధికంగా ఉండే ఉప్పు, చక్కెర, కొవ్వు వంటి పదార్థాలను తరచూ తీసుకోవడం చిన్నారుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. ఇటువంటి ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల అధిక బరువు, దంత సమస్యలు, పోషకాహార లోపాలు వంటి సమస్యలకు దారితీసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. చిన్నతనం నుంచే ప్యాకెట్ ఆహారాలపై ఆధారపడే అలవాటును తగ్గించి, ఇంట్లో తయారయ్యే పోషక విలువలున్న ఆహారానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఇంటి వంటకాలలో పిల్లల అవసరాలకు అనుగుణంగా కూరగాయలు, ఆకుకూరలు, పప్పులు, ధాన్యాలు, పండ్లు తదితర పోషక పదార్థాలను సమతుల్యంగా అందించవచ్చన్నారు. అంతేకాకుండా ఇంటి వంట తయారీలో పిల్లలను వయసుకు తగిన విధంగా భాగస్వాములను చేయడం వల్ల ఆహార పదార్థాల విలువ, పరిశుభ్రత, పోషకాహారం, సమయపాలన వంటి అంశాలపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. వంట చేయడం కేవలం ఆహారం తయారు చేయడమే కాకుండా చిన్నారుల్లో స్వతంత్ర ఆలోచన, సృజనాత్మకత, బాధ్యత, సహకార భావనను పెంపొందించేందుకు దోహదపడుతుందని అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలను వంటింటికి దూరంగా ఉంచకుండా, వారి భద్రతను దృష్టిలో ఉంచుకుని చిన్న చిన్న పనుల్లో భాగస్వాములను చేయాలని సూచించారు. దీంతో తల్లిదండ్రులు పడుతున్న శ్రమను పిల్లలు అర్థం చేసుకోవడంతో పాటు, ఇంటి పట్ల బాధ్యతాభావం కూడా పెరుగుతుందని పేర్కొన్నారు.
లిటిల్ చెఫ్స్ యమ్మీ కిచెన్ ద్వారా పుస్తకాల్లో నేర్చుకునే అంశాలతో పాటు నిత్యజీవితంలో అవసరమైన జీవన నైపుణ్యాలను చిన్నారులకు పరిచయం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని పాఠశాల యాజమాన్యం తెలిపింది. చిన్నతనం నుంచే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పెంపొందిస్తే భవిష్యత్తులో ఆరోగ్యవంతమైన తరాన్ని తీర్చిదిద్దేందుకు దోహదపడుతుందని పేర్కొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నందకుమార్, హెచ్ఎం గాయత్రి, ఏఓ భాస్కర్, ఏహెచ్ఎం శశికళ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆమె చేతుల్లో కుటుంబ భవిష్యత్తు

- ఇంటిని నడిపించే స్థాయి నుంచి.. ఉపాధి చూపించే స్థాయికి....
- వన్ ఫ్యామిలీ--వన్ ఎంటర్‌ప్రెన్యూర్ లో సత్యసాయి జిల్లా 96.27 శాతం ప్రగతి

ప్రజాభూమి, హిందూపురం టౌన్
ఉదయం లేవగానే ఇంటి పనులు, పిల్లల బాగోగులు, కుటుంబ అవసరాలు, భర్తకు చేదోడువాదోడుగా నిలవడం ఇవే ఒకప్పుడు మహిళ జీవితంలో ప్రధాన బాధ్యతలు. చేతిలో నైపుణ్యం ఉన్నా.. ఆ నైపుణ్యాన్ని ఆదాయంగా మార్చుకునే అవకాశం లేక ఇంటి గడప దాటని పరిస్థితి. అయితే కాలం మారుతోంది. ఆమెలోని ప్రతిభకు ఆర్థిక విలువను జోడించే ప్రయత్నం జరుగుతోంది. నిన్నటి వరకు కుటుంబాన్ని చూసుకున్న చేతులే నేడు కుటుంబానికి ఆదాయం సమకూరుస్తున్నారు. మరో అడుగు ముందుకేసి మరొకరికి ఉపాధి చూపించే స్థాయికి ఎదుగుతున్నారు. ఇదే మార్పును లక్ష్యంగా చేసుకున్న వన్ ఫ్యామిలీ--వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కార్యక్రమం. శ్రీ సత్యసాయి జిల్లాలో మహిళల జీవితాల్లో కొత్త ఆశలను నింపుతోంది. 2026--27 సంవత్సరానికి సంబంధించిన ఎఎల్‌ఏపీ/ఈఏపీ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్రగతి సమీక్షలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ యూనిట్ల ఆమోదిత సాధనలో జిల్లా 96.27 శాతం ప్రగతి నమోదు చేసింది. ఒక గణాంకంగా చూస్తే ఇది ఒక శాతం మాత్రమే. అయితే ఆ సంఖ్య వెనుక చూస్తే కుటుంబ ఆర్థిక భారం పంచుకుంటున్న వందలాది మహిళల ఆశలు, ఆకాంక్షలు కనిపిస్తాయి.

పొదుపు సంఘం నుంచి వ్యాపార బాటకు మహిళా సంఘంలో చేరినప్పుడు ఆమె లక్ష్యం చిన్నదే కావచ్చు. నెలకు కొంత పొదుపు చేయాలి, అవసరమైతే రుణం తీసుకోవాలి, కుటుంబ అవసరాలను తీర్చుకోవాలి. అయితే అదే సంఘం ఆమెకు ఒక కొత్త ప్రపంచాన్ని పరిచయం చేస్తోంది. నేను కూడా సంపాదించగలను, నేను కూడా వ్యాపారం చేయగలను అనే ఆలోచనను కలిగిస్తోంది. తనకు తెలిసిన పని ఏమిటి, తన ప్రాంతంలో ఏ వస్తువుకు డిమాండ్ ఉంది. చిన్న పెట్టుబడితో ఏ వ్యాపారం ప్రారంభించవచ్చు దాన్ని ఎలా విస్తరించాలి. మార్కెట్‌ను ఎలా చేరుకోవాలి, రుణాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలిల ఇలా ఆలోచించేలా మహిళలను ప్రోత్సహిస్తున్నారు. అలా ఒక చిన్న ఆలోచన.. ఒక చిన్న పెట్టుబడి.. ఒక చిన్న వ్యాపారం.. క్రమంగా కుటుంబానికి ఆదాయ వనరుగా మారే అవకాశం ఏర్పడుతోంది.



ఆమె సంపాదనలో.. కుటుంబం చిరునవ్వు
మహిళ సంపాదించే ఆదాయం విలువను కేవలం రూపాయల్లో కొలవలేం. ఆ ఆదాయంతో పిల్లల చదువుకు ఖర్చు చేయగలిగితే.. ఇంటి అవసరాల్లో భర్తకు అండగా నిలవగలిగితే.. అనుకోని సమయంలో కుటుంబానికి చేయూతనివ్వగలిగితే.. ఆమెలో కలిగే ఆత్మవిశ్వాసం మరింత గొప్పది. నా కుటుంబానికి నేను కూడా ఆదాయాన్ని అందించగలను అనే భావన మహిళను ఆర్థికంగా మాత్రమే కాదు.. సామాజికంగా కూడా బలోపేతం చేస్తుంది.

**ఇదే మహిళా సాధికారతకు అసలైన అర్థం.**

**ఇంటి గడప దాటిన ఆత్మవిశ్వాసం**
చాలా కుటుంబాల్లో మహిళల ప్రతిభ ఇంటి నాలుగు గోడలకే పరిమితమవుతుంది. చేతివృత్తి కావచ్చు.. ఆహార పదార్థాల తయారీ కావచ్చు.. చిన్న వ్యాపారం కావచ్చు.. సేవా రంగం కావచ్చు.. ఏదైనా సరే తమ నైపుణ్యాన్ని ఆదాయ వనరుగా మార్చుకునే అవకాశమే వారికి కావాలి. ఆ అవకాశం లభిస్తే మహిళ తన కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజానికి కూడా ఆర్థికంగా ఉపయోగపడగలదనే సందేశాన్ని మెప్మా కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్తున్నాయి. స్వయం ఉపాధి, సూక్ష్మ పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి, రుణ అనుసంధానం, మార్కెట్ అవకాశాలపై మహిళలకు సహకారం అందిస్తూ.. వారినిచిన్న వ్యాపారాల నుంచి స్థిరమైన వ్యాపారాల వైపు నడిపించే ప్రయత్నం చేస్తున్నారు.

**ఒక్క ఆమె ఎదిగితే.. మరో ఇంటికీ వెలుగు**
ఒక మహిళ తన కోసం మాత్రమే వ్యాపారం చేస్తే ఒక కుటుంబానికి ఆదాయం వస్తుంది. అదే మహిళ తన వ్యాపారాన్ని విస్తరించి మరో మహిళకు పని కల్పిస్తే.. ఆ వెలుగు మరో ఇంటికీ చేరుతుంది. అందుకే 'వన్ ఫ్యామిలీ--వన్ ఎంటర్‌ప్రెన్యూర్' లక్ష్యం కేవలం ప్రతి కుటుంబంలో ఒక ఆదాయ వనరు సృష్టించడం మాత్రమే కాదు.. కుటుంబాలను ఆర్థికంగా స్వావలంబన వైపు నడిపించడం. మహిళల చేతుల్లో వ్యాపార నిర్ణయాలు పెట్టడం. వారి నైపుణ్యానికి మార్కెట్ కల్పించడం. ఒక చిన్న వ్యాపారాన్ని మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి తీసుకెళ్లడం. 96.27 శాతం వెనుక.. సమష్టి శ్రమ శ్రీ సత్యసాయి జిల్లా 96.27 శాతం ప్రగతి సాధించడం వెనుక జిల్లా స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు సాగిన సమష్టి కృషి ఉంది. ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్. నాగరాజు నాయకత్వం, పర్యవేక్షణతో పాటు ఎల్‌హెచ్ వాసుదేవరెడ్డి క్షేత్రస్థాయి సమన్వయం, హిందూపురం డీఎంసీ ఎల్. గంగులయ్య సమన్వయ కృషి తోడైంది. ఆర్‌పీలు, సీవోలు, డీఈఓలు, క్షేత్రస్థాయి మెప్మా సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు యూనిట్ల స్థాపన, వ్యాపార అవకాశాల గుర్తింపు, సభ్యులకు అవగాహన కల్పించడం, ప్రగతిని పర్యవేక్షించడం వంటి కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్నారు. మెప్మా ఎండీ కరుణ మార్గదర్శకత్వంలోనూ జీవనోపాధి, స్వయం ఉపాధి, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. పట్టణ పేద కుటుంబాలకు ఆదాయ అవకాశాలను పెంచే దిశగా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారు.

## సమయపాలనే ప్రజా సేవకు మూలం - మున్సిపల్ సిబ్బందికి కమిషనర్ తనూజ దిశానిర్దేశం

**మున్సిపల్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన కమిషనర్ తనూజ**

ప్రజాభూమి, పులివెందుల
మున్సిపల్ ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మున్సిపల్ కమిషనర్ తనూజ సూచించారు. శుక్రవారం కమిషనర్ ఛాంబర్ లో మున్సిపల్ సిబ్బందితో శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో



జరుగుతున్న అభివృద్ధి, పారిశుధ్య పనులు, ప్రజలకు అందుతున్న సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.సిబ్బంది తమకు కేటాయిం చిన విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, విధులకు నిర్ణీత సమయానికి హాజరు కావాలని కమిషనర్ ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కారానికి చొరవ చూపాలని తెలిపారు.మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యం, వీధిలైట్లు, తాగునీరు వంటి ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సు - మారెడ్డి లతారెడ్డి

**వైఎస్సార్ విస్టాలో పులివెందుల, లింగాల మండలాల రెవెన్యూ సదస్సు**
**– స్పాట్ లోనే భూ సమస్యల పరిష్కారం**

ప్రజాభూమి, పులివెందుల
పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని న్యాక్ బిల్డింగ్ ఎదురుగా ఉన్న వైఎస్సార్ విస్టాలో పులివెందుల, లింగాల మండలాలకు సంబంధించి రెవెన్యూ సదస్సు నిర్వహించారు.కడప జిల్లా జాయింట్ కలెక్టర్ నిధి మీనా, జిల్లా ఉన్నతస్థాయి అధికారుల ఆధ్వర్యంలో, పులివెం



దుల ఆర్డీఓ చిన్నయ్య, రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో ఈ సదస్సు జరిగింది. ప్రజల నుంచి రెవెన్యూ, భూ సంబంధిత సమస్యలపై వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో పులివెందుల జెడ్పీటీసీ మారెడ్డిలతారెడ్డి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, మద్దూరు వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర ఉర్దూ, హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా రైతుల సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులో గ్రీవెన్స్: రెవెన్యూ సదస్సు అనంతరం గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతులు స్వీకరించారు. భూ సమస్యలు, రెవెన్యూ రికార్డులు, పట్టాలకు సంబంధించిన సమస్యలను ప్రజలు అధికారులకు వివరించారు. కొన్ని భూ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించగా, మరింత పరిశీలన అవసరమైన వాటిని సంబంధిత శాఖలకు అప్పగించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గత వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి ఎక్కడ జరగలేదు

**కూటమి ప్రభుత్వము అధికారం లోకి వచ్చాకే అభివృద్ధి జరిగిందని**
**వైసీపీ నేతలపై ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఘాటు వ్యాఖ్యలు**

ప్రజా భూమి శింగనమల
గత వైసీపీ హయాంలో మాజీ ఎమ్మెల్యే ఏం చేశారంటూ ప్రశ్నించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ.గత ఐదేళ్ల పాలనలో టెంకాయలు కొట్టడానికే పరిమితమైన వైసీపీ ప్రభుత్వం.. ఇప్పుడు రైతుల పట్ల ద్వంద్వ వైఖరి అవలంబించడం విడ్డూరంగా ఉ ందని వ్యాఖ్య."మా చెల్లెమ్మ పద్మావతి కి పెనకచర్ల డ్యామ్ గేట్ల మరమ్మతుల కోసం రూ.3 కోట్లు మంజూరు చేస్తున్నాం"



అని జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించినా.. ఆ పనులు మాత్రం జరగలేదని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ విమర్శించారు.నిధులు మంజూరు చేసినా.. నాటి సీఎం లేరు, మాజీ ఎమ్మెల్యే లేరు, డ్యామ్ గేట్ల మరమ్మతులు మాత్రం జరగలేదని విమర్శ. గత ప్రభుత్వంలో డ్యామ్ గేట్లకు కనీసం గ్రీజు కూడా పెట్టలేని ప్రభుత్వం.. ఇప్పుడు రైతుల పక్షాన మాట్లాడటం విడ్డూరంగా ఉ ందని విమర్శ.అయిపోయిన పంటల దగ్గరికి వెళ్లి ఎండిపోయిన పంటలంటూ మాట్లాడడం విడ్డూరంగా ఉందంటూ మాజీ మంత్రి డా. సాకె శైలజానాథ్ పై ఘాటు వ్యాఖ్యలు.గత ప్రభుత్వంలో ఎప్పుడెప్పుడు ఎన్ని నీటిని రైతులకు వదిలారు డేటా బయటకు తీయాలంటూ వైసీపీ నాయకులపై ఘాటు వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే శ్రావణి.ఇదే గత వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి అంటూ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఘాటు వ్యాఖ్యలు.కూటమి ప్రభుత్వంలో రైతులకు,నియోజకవర్గంలోని ప్రజలకు అన్ని విధాలుగా రెండు సంవత్సరాల్లో మంచి చేశాము. రానున్న రోజుల్లో కూడా మంచి చేస్తామంటూ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ వ్యాఖ్యానించారు.

## గ్రీన్ షాప్.. స్వచ్ఛ రథంపై విద్యార్థినులకు అవగాహన దసరా ధమాకా ఆఫర్లను వినియోగించుకోవాలని సూచన

ప్రజాభూమి నార్పల
స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా నార్పల గ్రామపంచా యతీ పరిధిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం గ్రీన్ షాప్, స్వచ్ఛ రథంపై విద్యార్థిను



లకు అవగా హన కార్యక్రమం నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రీన్ షాప్ ద్వారా పొడి వ్యర్థాలను అందించి, వాటి విలువకు అనుగుణంగా అవసరమైన నిత్యావసర సరుకులు తీసుకునే విధానాన్ని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మమతా దేవి, డిప్యూటీ ఎంపీడీవో శ్యామల, పంచాయతీ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ.. దసరా పండుగ సందర్భంగా ఇళ్లను శుభ్రం చేసుకునే సమయంలో లభించే ఇనుము, రేకు, పాత పుస్తకాలు, పేపర్లు, కవర్లు, ప్లాస్టిక్ బాటిళ్లు, అట్టపెట్టెలు తదితర పొడి వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా స్వచ్ఛ రథానికి అందించాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన గ్రీన్ షాప్‌కు కూడా ఈ వ్యర్థాలను తీసుకువచ్చి, వాటి విలువకు సరిపడే పండుగ అవసరాల సరుకులను పొందవచ్చని తెలిపారు.

### 10 కేజీల వ్యర్థాలకు లక్కీ డ్రా కూపన్

దసరా పండుగ సందర్భంగా 10 కిలోల పొడి వ్యర్థాలను తీసుకువచ్చిన వారికి ఒక లక్కీ డ్రా కూపన్ అందజేస్తామని అధికారులు తెలిపారు. దసరా రోజున నిర్వహించే లక్కీ డ్రాలో మొదటి బహుమతిగా డిన్నర్ సెట్,రెండో బహుమతిగా కుక్కర్, మూడో బహుమతిగా చీర అందజేయనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు మంచి విషయాలను తల్లిదండ్రులకు చేరవేసే వారధులుగా నిలవాలని, తమ ఇళ్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పనికిరాని పొడి వ్యర్థాలను స్వచ్ఛ రథానికి లేదా గ్రీన్ షాప్‌కు అందించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అధికారులు కోరారు. పనికిరాని వ్యర్థాలను అందించి, అవసరమైన వస్తువులు పొందే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు పంచాయతీ సిబ్బంది మదన్, తరుణ్, పరశురాం తదితరులు పాల్గొన్నారు